


www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★



ఇండియా కూటమితోనే రాజ్యాంగ పరిరక్షణ : పశ్య పద్మ 8లో

ఆదివారం | 12-05-2024 | ఖమ్మం | సంపుటి 07, సంచిక: 161 | Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar | పేజీలు: 8+8 | వెల రూ. 5.00



## పోలింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు

ప్రత్యేక కంట్రోల్ రూమ్

రాష్ట్ర వ్యాప్తంగా 162 చెక్‌పోస్టుల ఏర్పాటు

ఇప్పటి వరకు 8868 కేసులు

రూ.186 కోట్ల నగదు, మద్యం, బంగారం స్వాధీనం

డిజిపి రవిగుప్తా

ప్రజాపక్షం/హైదరాబాద్

పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర డిజిపి రవిగుప్తా తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడం పోలీసుల ప్రాథమిక విధి అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలలో ఈ నెల 13న జరగనున్న ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన విస్తృతమైన పోలీసు బందోబస్తును శనివారం ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించారు. బందోబస్తులో 73,414 మంది సివిల్ పోలీసులు, 500 సెక్షన్ల తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు, 164 కంపెనీల కేంద్ర పారామిలటరీ బలగాలు, తమిళనాడు నుంచి మూడు కంపెనీల బలగాలు, వివిధ శాఖల నుంచి తరువాయి 2లో

# మైకులు బంద్



తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం పరిసమాప్తం

13న తెలంగాణలో 17, ఆంధ్రప్రదేశ్‌లో 25 లోక్‌సభ, 175 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్

ప్రచారంతో హోరెత్తించిన రాజకీయ పార్టీలు, అగ్రనేతలు

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలుగు రాష్ట్రాలలో ఎన్నికల ప్రచారానికి తెర పడింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ప్రచారాన్ని శనివారం సాయంత్రం 6 గంటలతో ముగించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం అత్యంత సమస్యాత్మక ప్రాంతాలలో సాయంత్రం 4 గంటలకు, కొంత సునితమైన ప్రాంతాల్లో సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేశారు. నాలుగో దశలో భాగంగా తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు, ఆంధ్రప్రదేశ్ లోని 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగనుంది. అదేవిధంగా తెలంగాణలోని కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉప ఎన్నిక జరగనుంది. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్ అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నాయి. ఏప్రిల్ 16న ఎన్నికల షెడ్యూల్ వెలువడినప్పటి నుంచి ప్రచారం ముగిసే చివరి నిమిషం వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఓటర్లను ఆకట్టుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులు తమ తరువాయి 2లో

# స్థానికేతరులు ఉండొద్దు

రాష్ట్రంలో 144 సెక్షన్ అమలు

పోలింగ్ కోసం 87 వేలకు పైగా ఇవిఎం యూనిట్లు సిద్ధం

అందుబాటులో అదనంగా మరో 20 వేల బ్యాలెట్ యూనిట్లు

తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడి



ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. ఈ నెల 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులోనికి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, పోలింగ్ విధులకు 90 వేల మంది ఉద్యోగులు హాజరుకానున్నారు. 87 వేలకు పైగా బ్యాలెట్ యూనిట్లను సిద్ధం చేయగా, అదనంగా తరువాయి 2లో

# సొంతూళ్లకు ఓటర్లు

కిక్కిరిసిన బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు

టోల్‌ప్లాజాల వద్ద బారులు తీరిన వాహనాలు



ప్రజాపక్షం/హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం పోలింగ్ జరగనుంది. దీంతో శని, ఆదివారం వరుస సెలవులు రావడంతో సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు రెండు రోజుల ముందుగానే హైదరాబాద్ వాసులు పెద్దసంఖ్యలో సొంతూళ్లకు ప్రయాణమయ్యారు. ఉద్యోగ, ఉపాధి కోసం హైదరాబాద్‌లో స్థిరపడినప్పటికీ తమ ఓటు హక్కు మాత్రం స్వగ్రామాల్లోనే ఉండడంతో ఇటు తెలంగాణలోని వివిధ ప్రాంతాల వాసులతో పాటు ఆంధ్రప్రదేశ్ వాసులు తమ సొంతూళ్ల బాట పట్టారు. దీంతో బస్టాండ్లు మొదలు, రైల్వే స్టేషన్లు, చివరికి విమానాశ్రయాలు సైతం ప్రయాణికులతో కిటకిటలాడాయి. మరోవైపు సొంత వాహనాలతో సైతం పెద్దఎత్తున సొంత ఊళ్లకు బయలుదేరి వెళ్లడంతో జాతీయ రహదారులన్నీ వాహనాలతో కిక్కిరిసి పోయాయి. ముఖ్యంగా శనివారం విజయవాడ రహదారిపై వాహనాలు బారులు తీరడంతో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌ప్లాజాల వద్ద కిలో మీటర్ల మేర వాహనాలు క్యూ కట్టాయి.

**బస్సులు సరిపోక ఇబ్బందులు**

సోమవారం తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంత ఊళ్లకు ప్రయాణం కావడంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు శుక్రవారం రాత్రి నుంచే కిక్కిరిసిపోయ్యారు. శనివారం ఉదయం నుంచి ఓటర్లు మరింత పెద్ద సంఖ్యలో స్వగ్రామాలకు తరలివెళ్లడంతో ప్రయాణికుల సంఖ్యకు సరిపోను బస్సులు లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్‌టిసిలు ప్రత్యేక బస్సులను నడుపుతున్నాయి. అయితే ఎపికి కేటాయించిన ప్రత్యేక బస్సుల్లో ఇప్పటికే టికెట్లన్నీ రిజర్వు అయిపోయాయి. దీంతో అప్పటికప్పుడు బయలుదేరి వెళ్లుతున్న ప్రయాణికులు అష్టకష్టాలు పడాల్సివస్తోంది. దీనిని ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్రావెల్స్ ప్రయాణికుల నుంచి అందినకాడికి దండుకుంటున్నాయి. మరోవైపు రైల్వే స్టేషన్లు సైతం ప్రయాణికులతో కిటకిటలాడుతుండడంతో దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్) గత నాలుగు రోజుల నుంచి కొన్ని రైళ్లకు అదనపు బోగీలను ఏర్పాటు తరువాయి 2లో



## పదేళ్ళ బిజెపి పాలనలో ధనవంతులకే మేలు

పేద రైతుల ఆత్మహత్యలు పట్టని మోదీ ప్రభుత్వం

అధికారం కోసం ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతుంది

తాండూరు జనజాతర సభలో ప్రియాంక గాంధీ

ప్రజాపక్షం/తాండూరు

పదేళ్ళ బిజెపి పాలనలో ధనవంతులు, బడా వ్యాపారులకే మేలు చేకూర్చిందని, నిరుపేదలకు చేసింది ఏమి లేదని మోదీ ప్రభుత్వంపై ఎఐసిసి జనరల్ సెక్రెటరి ప్రియాంక గాంధీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్రం చేవెళ్ళ పార్లమెంట్ అభ్యర్థి రంజీత్‌రెడ్డి మద్దతుగా శనివారం వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వహించిన జనజాతర సభకు ప్రియాంక గాంధీ, రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జీ దీపాదాస్ మున్సితో కలసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం బడా వ్యాపారుల కోసమే పనిచేసిందని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేసి ఏమి లేదన్నారు. ప్రధాని మోదీ మిత్రుల కోసం రూ.16లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని, నిరుపేద రైతులు రూ.50వేలకు రుణాలను మాఫీ చేయక పోవడంతో అట్టి రుణాలను రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేదల కట్టిన తరువాయి 2లో

## అధికారంలోకి వచ్చిన వెంటనే ఎపికి పదేళ్లు ప్రత్యేక హోదా

స్టీల్ ప్లాంట్, పోలవరం నిర్మిస్తాం

సిబిఐ ఛార్జ్ షీట్‌లో వైఎస్‌ఆర్ పేరును కాంగ్రెస్ పార్టీ చేర్చలేదు

ఎపిని బిజెపి బిటీమ్ నడిపిస్తోంది

కాంగ్రెస్ జాతీయనేత రాహుల్‌గాంధీ



**కడప:** కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మిస్తామని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మిస్తామని కాంగ్రెస్ జాతీయనేత రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. సిబిఐ చార్జ్‌షీట్‌లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి పేరను కాంగ్రెస్ పార్టీ చేర్చలేదని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎపిపిసిసి అధ్యక్షురాలు, ఎంపి అభ్యర్థి వై.ఎస్ షర్మిల, అసెంబ్లీ అభ్యర్థులకు మద్దతుగా శనివారం పుత్తా ఎస్టేట్‌లో నిర్వహించిన భారీ బహిరంగసభకు రాహూల్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్, వైఎస్‌ఆర్ ఒక్కటే అన్నారు. సిబిఐ ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పేరును చేర్చలేదన్నారు. ఇది స్వార్థం కోసం చేసిన పనేనన్నారు. ఎపి హక్కులు డిల్లీలో వినపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. రాష్ట్ర విభజన అయ్యాక బిజెపి ఎన్నో హామీలు ఇచ్చిందన్నారు. ఒక్కటిని కూడా అమలు చేయలేదన్నారు. ప్రత్యేక హోదా ఇచ్చిందా, పోలవరం కట్టిందా, కడప స్టీల్ ప్లాంట్ కట్టారా అని ప్రశ్నించారు. బిజెపి ముందు ఎపి ఆత్మగౌరవం తలదించుకుందన్నారు. వైఎస్‌ఆర్ దేశానికి మార్గదర్శకుడన్నారు. ఆయన పాదయాత్ర తనకు ఆదర్శమన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని జోడో యాత్ర చేశానన్నారు. వైఎస్‌ఆర్ సామాజిక న్యాయం కోసం రాజకీయం చేశాడన్నారు. ఇప్పుడు ఎపిలో అది లేదన్నారు. ఈరోజు ఎపిని బిజెపి బి టీమ్ నడిపిస్తోందన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని, వీళ్ల రిమోట్ కంట్రోల్ నరేంద్రమోదీ చేతుల్లో వుందన్నారు. రాజ్యాంగం పరిరక్షిస్తే హోదా వస్తుందన్నారు. ఈ రాజ్యాంగం ద్వారానే పోలవరం ప్రాజెక్టు వస్తుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తరువాయి 2లో

## ప్రధాని రేసులో ఉంటా

ప్రాంతీయ పార్టీల కూటమే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది

దక్షిణాదిలో బిజెపికి పది సీట్లు కూడా రావు

రాష్ట్రంలో బిఆర్‌ఎస్‌తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు 26 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సిద్ధం

మీడియా సమావేశంలో బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్

ప్రజాపక్షం/హైదరాబాద్



దక్షిణాది రాష్ట్రాల్లో బిజెపికి పది స్థానాలు కూడా రావడం లేదని బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఉత్తర భారతదేశంలో కూడా ఆ పార్టీ దెబ్బతినబోతుందని, ప్రాంతీయ పార్టీల కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కూటమికి కాంగ్రెస్, లేదా బిజెపి జాతీయ పార్టీలే మద్దతిచ్చే అవకాశాలు ఉంటాయన్నారు. అవకాశం వస్తే వంద శాతం తాను ప్రధాని రేసులో ఉంటానని స్పష్టం చేశారు. నాలుగు వందల సీట్ల పార్ అని చెబుతున్న బిజెపికి, లోక్‌సభ ఎన్నికల్లో 220 సీట్లే రాబోతున్నాయన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి జిరో లేదా నన్ వస్తాయని, అలాగే కర్నాటక, కేరళ రాష్ట్రాలలో జిరో సీట్లు వస్తాయని, అందుకే ప్రధాని మోదీ చొక్కాలాగు చింపుకుంటూ గాండ్రిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్‌ఎస్‌కు 14 ఎంపి స్థానాలు గెలిపిస్తే జాతీయ రాజకీయాల్లో తెలంగాణ తడాఖ చూపిస్తానన్నారు. బిఆర్‌ఎస్‌తో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు 26 మంది కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు సిద్ధంగా ఉన్నారని కెసిఆర్ అన్నారు. కాంగ్రెస్, తమ పార్టీలో ఉన్న ముఖ్యులు మాట్లాడుకున్నప్పుడు 26 నుండి 33 మంది ఎంఎల్‌ఎలు సిద్ధంగా ఉన్నామని, ఇద్దరం కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని, తమ నేతలతో కాంగ్రెస్ ఎంఎల్‌ఎలు చెప్పినట్టు కెసిఆర్ వివరించారు. అయితే వారెవ్వరూ తనతో నేరుగా మాట్లాడలేదని స్పష్టం చేశారు. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి తప్పించుకోలేరని, దీని నుండి తప్పించుకునేందుకు బిజెపిలోకి వెళ్తారని కాంగ్రెస్‌లోనే అనుకుంటున్నారన్నారు. రైతు, కార్మిక, గ్రామీణ ప్రజలు, మాదిగ తరువాయి 2లో



## మతం పేరుతో మారణహోమం

కుల రాజకీయాలు చేసేందుకు బిజెపి యత్నం

రాజ్యాంగాన్ని మారిస్తే చూస్తూ ఊరుకోం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి

రాజ్యాంగాన్ని మారిస్తే చూస్తూ ఊరుకోమని, ప్రస్తుత ఎన్నికలు రెండు సమూహాల మధ్య జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని ,రిజర్వేషన్లు రద్దు చేయాలని, బీజేపి కుట్ర చేసేందుకు సన్నాహాలు చేస్తుందని ,మతం పేరుతో, మారుణ హోమం తరువాయి 8లో

## వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే బిజెపి రామజపం చేస్తోంది



రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలను జీరోకు పరిమితం చేస్తాం

కాంగ్రెస్ అధికారంలోకి రావడం దేశానికి అవసరం

కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి

రాష్ట్రంలో బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలను సున్నా స్థానాలకు పరిమితం చేస్తామని, ఈ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా కొత్తగూడెం తాటిపల్లి రెసిడెన్సీ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చీకటి మిత్రులైన బిజెపి, బిఆర్‌ఎస్ పార్టీలు పదేళ్ళపాలనలో దేశానికి, రాష్ట్రానికి చేసిందేమి లేదని, రాష్ట్రంలో బిఆర్‌ఎస్ పార్టీని సాగనంపిన ప్రజలు బిజెపిని కూడా గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడం మినహా దేశ ప్రజలకు బిజెపి చేసింది శూన్యమని తరువాయి 8లో

## సిఎం వ్యాఖ్యలు అర్థరహితం

రేవంత్‌రెడ్డి తీరుతో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రావడంలేదు

హైదరాబాద్‌లో మీడియాతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

ప్రజాపక్షం/హైదరాబాద్/వనపర్తి/వికారాబాద్



తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కేంద్రం కుట్ర చేస్తోందన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితమని, సిఎం రేవంత్‌రెడ్డి పరిపాలన తీరును చూసే పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ రాష్ట్రానికి రావడం లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ చర్యలు, పెట్టుబడులకు సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి కలిసి అడిగితే కాదంటారా అని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న 18వ లోక్‌సభ ఎన్నికలు ఇండియా కూటమి బిజెపి మధ్య జరుగుతున్న యుద్ధమని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌కు వచ్చిన అమిత్ షా మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో బిఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎవరు అధికారంలో ఉన్నా నడిపేది మజ్లిస్ పార్టీయే అన్నారు. తెలంగాణలో 4శాతం ముస్లిం రిజర్వేషన్లు ఇవ్వడం, ఎస్‌సి, ఎస్‌టి, బిసిల హక్కులను కాలరాయడమేనని, బిజెపి తెలంగాణాలో అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను తొలగిస్తామని అమిత్ షా తరువాయి 8లో

## పొంచివున్న సౌర ముప్పు..



గత రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా, అత్యంత శక్తివంతమైన సౌర తుపాను శుక్రవారం భూమిని తాకింది. ప్రస్తుతానికి పెను ప్రమాదం ఏదీ సంభవించప్పటికీ, ముప్పు ఇంకా తప్పలేదని అంటున్నారు. కాగా, ఈ సౌర తుపానుకు సంబంధించిన ఖగోళ కాంతి టస్మానియా నుంచి బ్రిటన్ వరకు ఆకాశంలో కనిపించింది. ఆయా ప్రాంతాల ప్రజలు ఆ కాంతిని వీక్షించారు. ఒకవేళ వారాంతం వరకు ఈ సౌర తుపాను కొనసాగితే ఉపగ్రహాలు, పవర్ గ్రిడ్లలో అంతరాయాలు ఏర్పడే ముప్పు ఉందని అమెరికా వాతావరణ అంచనా సంస్థ నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్‌ఒఎఎ) ప్రకటించిది. కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సిఎంఇ)లుగా పిలిచే సూర్యుడి ఉద్గారాలైన అయస్కాంత క్షేత్రాలు, ప్లాస్మాలు భూమిని తాకాయని తెలిపింది. ఈ సౌర తుపానుకు సంబంధించి ఉత్తరయూరప్, ఆస్ట్రేలియాలలో ఏర్పడిన 'అరోరా'లకు సంబంధించిన ఫొటోలను కొంత మంది సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎలాంటి పరికరాలు లేకుండా దీనిని చూడగలిగామని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి సౌర తుపానులు భూమిని తాకడం కొత్తకాకపోయినా, ఈసారి దాని తీవ్రత ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అంతేగాక, రాబోయే రోజుల్లో మరిన్ని సిఎంఇలు భూమిని తాకే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. ఈ కారణంగా భూమి అయస్కాంత క్షేత్రంలో సంభవించే సంభావ్య అంతరాయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఉపగ్రహ ఆపరేటర్లు, విమానయాన సంస్థలు, పవర్ గ్రిడ్లకు సూచించారు. కాగా అక్టోబర్ 2003లో సంభవించిన శక్తిమంతమైన సౌర తుపాను కారణంగా స్వీడన్లో బ్లాక్‌అవుట్లు ఏర్పడ్డాయి. దక్షిణాఫ్రికాలో విద్యుత్ మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నాయి.

## కరువు కోరల్లో ప్రపంచం?



సుమారుగా రెండున్నర దశాబ్దాలుగా వాతావరణ మార్పులు శరవేగంగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో, ప్రపంచం యావత్తు క్రమంగా కరువు కోరల్లోకి వెళుతున్నది. ఐక్యరాజ్య సమితి ఇటీవల విడుదల చేసిన నివేదిక ప్రకారం, వాతావరణ మార్పులతోపాటు, మానవ తప్పిదాలు కూడా సమస్యలను పెంచుతున్నాయి. ఫలితంగా, 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకూ కరువు పరిస్థితులు 29 శాతం పెరిగాయి. దీనితో మొత్తం ప్రపంచ జనాభాలో మూడింట ఒక వంతు, అంటటే సుమారు 2.3 బిలియన్ల మంది ప్రజలు ఇప్పుడు, తాగునీరు, ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. కరువుల వ్యవధి, ప్రభావాల తీవ్రత అనేవి మానవ సమాజాలపైన మాత్రమేగాక, అన్ని జీవుల మనుగడను ప్రశ్నార్థంగా మారుస్తున్నాయని ఈ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికాలోని కాలిఫోర్నియా, ఆరిజోనా వంటి రాష్ట్రాల్లో నీటి పరిమితులు విధించి అమెరికా, నైరుతీ ప్రంతాలను పట్టిపీడిస్తున్న కరువు, రిజర్వాయర్లలో తగ్గుతున్న నీటి మట్టాలను కాపాడుకోవడానికి కూడా చర్యలు తీసుకుంటున్నది. అలాంటి పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో కనిపిస్తున్నాయి. ఇక కరువుకు మారుపేరుగా మారిన సొమాలియాలో ప్రజల దుస్థితిని చెప్పడానికి మాటలు చాలవు. లక్షలాది మంది ప్రజలు తిండికి అల్లాడుతున్నారు. వరుస కరువులు సొమాలియాను మరుభూమిగా మారుస్తున్నది. సరైనవైద్యసౌకర్యాలు లేకపోవడంతో, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది. పర్యావరణ పరిరక్షణ కు ప్రపంచదేశాలు చిత్తశుద్ధితో కృషిచేస్తే తప్ప, కరువుకోరల నుంచి ప్రపంచం బయటపడే అవకాశాలు లేవన్నది ఈనివేదిక సారాంశం. నిజం కూడా అదే.

# దాడులు ముమ్మరం చేస్తామని ఇజ్రాయెల్ హెచ్చరిక

### రఫా నుంచి తరలి వెళ్లండి..





యావత్ ప్రపంచం వద్దని వారిస్తున్నప్పటికీ, గాజాపై దాడులను ఇజ్రాయెల్ కొనసాగిస్తునే ఉంది. గాజా దక్షిణ నగరమైన రఫా నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిందిగా ప్రజలను మరోసారి హెచ్చరించింది. హమాస్‌పై యుద్ధం కొనసాగుతుందని ప్రకటించిన ఇజ్రాయెల్ పరోక్షంగా పాలస్తీనా ప్రజలను లక్ష్యంగా చేసుకొని దాడులకు ఉపక్రమిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే, రఫాపై విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ ఇప్పటికే పలు ప్రాంతాలను తన ఆధీనంలోకి తీసుకుంది. రఫా తూర్పున కొంత భాగాన్ని ఖాళీ చేయించింది. భారీ జనాభా గల ఈ ప్రాంతంలో తన యుద్ధ కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. ఇజ్రాయెల్ అనుసరిస్తున్న విధానాన్ని చూస్తుంటే, పూర్తిస్థాయి దండయాత్రకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తున్నది. ఇలావుంటే, రఫాపై దాడులు చేసే అవకాశం ఉన్నందున, ఇజ్రాయెల్‌కు ప్రమాదకరమైన ఆయుధాలను అందించబోమని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి ప్రకటించారు. అంతర్జాతీయ యుద్ధ నియమాలను, ఆయుధ ఒప్పంద సూత్రాలను ఇజ్రాయెల్ అతిక్రమిస్తున్నదని విమర్శించారు. పౌరులను రక్షించాల్సిన కనీస బాధ్యతను కూడా ఇజ్రాయెల్ పట్టించుకోవడం లేదని అంటున్నప్పటికీ, ఇదంతా ప్రపంచ దృష్టి నుంచి తప్పించుకోవడానికి, పాలస్తీనియన్లపై జరుగుతున్న దాడుల్లో తమ ప్రమేయం లేదని నిరూపించుకోవడానికి బైడెన్ చేస్తున్న ప్రయత్నంలా కనిపిస్తున్నది. ఇలావుంటే, ఇజ్రాయెల్ మానవతా వాదాన్ని కూడా పక్కకుపెట్టిందని ఐక్యరాజ్య సమితి, ఇతర అంతర్జాతీయ ఏజెన్సీలు విమర్శిస్తున్నాయి. 14 లక్షలకుపైగా పాలస్తీనియన్లు ఉన్న గాజాలో సగం మంది ఇప్పటికే వివిధ ప్రాంతాలకు తరలివెళ్లారు. వేలాది మందిని ఇజ్రాయెల్ దళాలు బలవంతంగా అక్కడి నుంచి పంపిస్తున్నది. కాగా, అక్కడే ఉన్న లక్షలాది మంది ప్రజలకు కనీస అవసరాలు కూడా తీరడం లేదు. అంతర్జాతీయ ఏజెన్సీలు మానవతా సహాయం కింద ఆహారం, మందులు వంటి కనీస అవసరాలను అందించేందుకు చేస్తున్న ప్రయత్నాలను కూడా ఇజ్రాయెల్ అడ్డుకుంటున్నది. శనివారం తాజాగా తరలింపు ఆదేశాలు జారీ చేసిన ఇజ్రాయెల్ ఇప్పటికే కనీసం 1,10,000 మందిని గాజా స్ట్రిప్ నుంచి బలవంతంగా ఉత్తర దిశగా పంపించివేసినట్లు ఏజెన్సీలు స్పష్టం చేస్తున్నాయి. గాజా ఉత్తర ప్రాంతంలో హమాస్ బలం ఎక్కువగా ఉందని, పాలస్తీనా పౌరులను కవచంలా ఉపయోగించుకొని, వారిపై దాడులు చేయవచ్చన్నది ఇజ్రాయెల్ ఆలోచనగా కనిపిస్తున్నది. రఫా నగరంలో పలు ఇళ్లు, పాఠశాలలు ధ్వంసంకాగా, ఖాన్ యూనిస్ నగరంలోనూ అదే పరిస్థితి కనిపిస్తున్నది. నిరాశ్రయులు డేరాల్లోనే ఉంటున్నారు. దుర్భర కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయి. ఒకవైపు ఇజ్రాయెల్ సైనిక దాడులు, మరోవైపు ఆకలి, సవతుల లేమి వారికి ప్రత్యక్ష నరకాన్ని చూపుతున్నాయి. అనారోగ్యానికి గురైన వారికి సరైన వైద్యం కూడా లభించడం లేదు. పౌరుల తరలింపు కోసం తాజా ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో, రఫా తదితర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ దాడులను మరింత ముమ్మరం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రపంచ దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో కూడా జోక్యం చేసుకుంటూ 'పెద్దన్న' పాత్ర పోషిస్తున్న అమెరికా గాజా పరిస్థితులపై నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం దారుణం. ఇజ్రాయెల్‌ను విమర్శించినంత మాత్రాన పాలస్తీనియన్లకు ఒరిగే లాభం ఏమీ లేదు. గాజాలో జరుగుతున్న మారణ హోమాన్ని ఆపడానికి క్రియాశీలకంగా వ్యవహరిస్తేనే అమెరికా ప్రతిష్ఠ నిలబడుతుంది.

## కొలంబియా వర్సిటీలో కొత్త ఆందోళన



ఇజ్రాయెల్ దాడులకు గురవుతూ, అన్ని రకాలుగా నష్టపోతున్న పాలస్తీనాకు సంఘీభావంగా ప్రదర్శనలు చేపట్టడంతో అట్టుడికిన కొలంబియా విశ్వవిద్యాలయంలో ఇప్పుడు మరో కొత్త ఆందోళనలు ప్రారంభమయ్యాయి. అమెరికా వ్యాపితంగా అనేక యూనివర్శిటీలు పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు, నినాదాలతో మారుమోగాయి. వేలాది మంది విద్యార్థులు అరెస్టయ్యారు. కొన్ని వర్శిటీలు ఈ ప్రదర్శనలను నిషేధించి, అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశాయి. ఇలావుంటే, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా ఉద్యమించిన వర్శిటీల జాబితాలో కొలంబియా అగ్రస్థానంలో నిలుస్తుంది. వందలాది మంది విద్యార్థులు ఆందోళనల్లో పాల్గొన్నారు. పలువురు అరెస్టయ్యారు. ఈ గందరగోళం మధ్యే, ఈ వారం మొదట్లో ఫైనల్ పరీక్షలు జరిగాయి. దీనితో విద్యార్థులు మళ్లీ ఆందోళన బాట పట్టారు. పరీక్షలను రద్దు చేసి, ఉత్తీర్ణత గ్రేడ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పాలస్తీనా అనుకూల శిబిరాలను కూల్చివేసిన తర్వాత తాము మానసికంగా కుంగిపోయామని, వందలాది మంది అరెస్టును జీర్ణించుకోలేకపోతున్నామని విద్యార్థులు అంటున్నారు. అణచివేతల వల్ల భావోద్వేగానికి గురై, చదువుపై దృష్టిని కేంద్రీకరించలేకపోయామని వాపోతున్నారు. కాబట్టి, ఇప్పటికే పూర్తయిన ఫైనల్ పరీక్షలను రద్దు చేసి, అందరూ ఉత్తీర్ణులైనట్టు ప్రకటించి, గ్రేడ్లు కేటాయించాలని అంటున్నారు. అమెరికాలో విద్యార్థులు పాస్ లేదా ఫెయిల్ ప్రాతిపదికన ఏదైనా లేదా అన్ని పరీక్షలను గ్రేడ్ చేయడాన్ని ఎంచుకోవచ్చు. పరీక్షలు రద్దయితే, అందరూ పాసైనట్టుగానే పరిగణించాల్సి ఉంటుంది కాబట్టి, విద్యార్థులు ఈ డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. యూనివర్శిటీ అధికారులు స్పందిస్తారా అన్నది అనుమానం.

# అఫ్గాన్‌లో ఆకస్మిక వరదలు



ఇటీవలి కాలంలో ఉగ్రదాడులతో విలవిల్లాడుతున్న అఫ్గానిస్థాన్‌ను ఇప్పుడు ఆకస్మిక వరదలు ముంచెత్తుతున్నాయి. వందలాది మంది మృతి చెందారని, అంతకు మించిన సంఖ్యలో గాయపడ్డారు. తాలిబన్ అధికారిని ఉటంకిస్తూ పిటిఐ ఇచ్చిన వివరాల ప్రకారం, ఎడతెరపి లేని వర్షాలతో అఫ్గాన్‌లో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. దేశంలోని ఉత్తర ప్రాంతాన్ని వరదలు ముంచెత్తుతున్నాయి. బగ్లాన్ ప్రావీన్స్‌లో వరద ప్రభావం తీవ్రంగా ఉంది. పలు జిల్లాల్లో ఆస్తులు ధ్వంసమయ్యాయి. పొరుగున ఉన్న తఖర్ ప్రావీన్స్‌లోనూ వరద కారణంగా పలువురు మృతి చెందారు. వందలాది ఇళ్లు పాక్షికంగా లేదా పూర్తిగా ధ్వంసమయ్యాయి. ' ఈ విపత్తులో వందలాది మంది మృతి చెందారు. చాలా మంది గల్లంతయ్యారు. గణనీయమైన సంఖ్యలో గాయపడ్డారు' అని తాలిబన్ ప్రభుత్వ ప్రతినిధిఉ జబీహుల్లా ముజాహిద్ శనివారం సోషల్ మీడియా ప్లాట్ఫామ్ Xలో పోస్ట్‌లో పేర్కొన్నారు. ముజాహిద్ బదక్షన్, బగ్లాన్, ఘోర్ మరియు హెరాత్ ప్రావిన్స్‌లు త్యంత దారుణంగా దెబ్బతిన్నాయని తెలిపారు. 'విస్తృతమైన విధ్వంసం' ఫలితంగా 'గణనీయమైన భారీ నష్టాలు తప్పలేదని పేర్కొన్నారు.



## ఎపికి పదేళ్లు ప్రత్యేక హోదా

(మొదటి పేజీ తరువాయి)



రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. మోదీ తన సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. షర్మిల మాట్లాడుతూ ఈ పది సంవత్సరాలు ఒక్క విభజన హామీ నెరవేరలేదన్నారు. 10 ఏళ్లుగా బిజెపి రాష్ట్రాన్ని వెన్నుపోటు పడిచిందన్నారు. అలాంటి పార్టీతో బాబు పొత్తు, జగన్ తొత్తూ పెట్టుకున్నారన్నారు. విభజన హామీలు నెరవేర్చని బిజెపితో ఎందుకు పొత్తులు, తొత్తులుగా మారాని ఆమె ప్రశ్నించారు. అందరికి రాజధానులు వున్నాయని, మనకు చేతిలోచిప్పు, నెత్తి మీద కుచ్చు టోపీ వుందన్నారు. చంద్రబాబు సింగపూర్ అన్నాడు, జగన్ మూడు రాజధానులు అన్నారన్నారు. వాషింగ్ టన్ డిసి తలపించే రాజధాని అన్నారన్నారు. 10 సంవత్సరాల తర్వాత గుండు సున్నా అన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ మాట్లాడుతూ దేశయావత్తు జరుగుతున్న ఎన్నికల్లో కమ్యునిస్టులు, కాంగ్రెస్ కలిసి దేశం దద్దరిల్లేలా ఏనుగు కుంభస్థలాన్ని బద్దలు కొట్టాలన్నారు. బహిరంగసభలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు కె.సి వేణుగోపాల్, మాణిక్యం, ఠాకూర్, సిపిఐ ఎపి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె శివకుమార్, మేయప్పన్, కమలాపురం కూటమి అభ్యర్థి గాలిచంద్ర, జిల్లాలో పోటీ చేసే నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సొంతూళ్లకు ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)



చేసింది. అవి కూడా సరిపోకపోతుండడంతో ఆదివారం, సోమవారం ఈ రెండు రోజుల పాటు సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య రెండు ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు ఎస్‌సిఆర్ ప్రకటించింది. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ వరకు హైదరాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు 50 ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. మరోవైపు బస్సులు, రైళ్లలో ప్రయాణం కష్టతరం కావడంతో కొంత మంది విమానాలను ఆశ్రయిస్తుండడంతో వాటికి కూడా ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. సాధారణ సమయాల్లో డిసౌంట్ రేట్లతో ప్రయాణ సౌకర్యం కల్పించే పలు విమానయాన సంస్థలు ప్రయాణికుల రద్దీ ఒక్కసారిగా పెరగడంతో సాధారణ చార్జీలను 20 నుంచి 30 శాతం అధికంగా పెంచాయి. అయినా ప్రయాణికులు మాత్రం ఎగబడుతూనే ఉండడంతో శంషాబాద్ విమానాశ్రయం కూడా ప్రయాణికులతో రద్దీగా మారింది.

**టిఎస్‌ఆర్‌టిసి 2 వేల ప్రత్యేక బస్సులు**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు తమ సొంతూళ్లకు వెళ్లేందుకు రెండు వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టిఎస్‌ఆర్‌టిసి అధికారులు ప్రకటించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు ఈ ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు. ఎంజిబిఎస్ నుంచి 500, జెబిఎస్ నుంచి 200, ఉప్పల్ కూడలి నుంచి మరో 300, ఎల్‌బినగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా శనివారంతో పాటు ఆదివారం, సోమవారం ప్రయాణికుల రద్దీని బట్టి అప్పటికప్పుడు ప్రత్యేక బస్సులను నడుపుతామని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి తిరిగి హైదరాబాద్‌కు ఈ ప్రత్యేక బస్సులు తిరుగు ప్రయాణం అవుతాయని ఆర్‌టిసి అధికారులు తెలిపారు.

## ధనవంతులకే మేలు(మొదటి పేజీ తరువాయి)

ట్యాక్సిలతోనే ధవంతులకు ఈ ప్రభుత్వం మేలు చేకూరుస్తుందన్నారు. పదేళ్ళ పాలనలో ఎక్కడ నిరుపేదలకు మేలు చేసే విధంగా ఈ ప్రభుత్వం పనిచేయలేదన్నారు. ఎన్నికల వేల దేశ ప్రజల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టి బిజేపి ప్రభుత్వం లబ్ది పొందాలని చూస్తుందన్నారు. వాస్తవాలను కప్పి పెట్టడానికి మీడియాను మ్యానేజ్ చేసుకుంటున్నారని విమర్శించారు. మన పూర్వికులు ఎంతో కృషి చేసి రాజ్యాంగాన్ని భావి తరాల కోసం రాసని, అట్టి రాజ్యంగాన్ని రుద్ద చేయడానికి మోది రాయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీపై బిజేపి ఎన్నోఅబద్దాలు చెప్పుతున్నారని ప్రియాంక గాందీ మండిపడ్డారు. ఈ ఎన్నికలలో బిజెపి పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలని అన్నారు. పదేళ్ళ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఐఐఎం, మెడికల్ కళాశాలనన్న ఈ ప్రభుత్వం ఇచ్చిందా ప్రశ్నించారు. ఎండిఏ కూటమి అధికారంలోకి రాగానే 30లక్షల ఉద్యోగాలను భర్తి చేసిన నిరుద్యోగులకు భరోసా కల్పిస్తామనారు. ఈ ప్రభుత్వం కోటీశ్వరులకే మాత్రం ట్యాక్సిలను తగ్గించిందని, నిరుపేద వారి పన్నులు మాత్రం రోజురోజుకు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. రూ.16 లక్ష కోట్లు ధనవంతులైన అంబాని, అదాని పన్నులను మాఫి చేశారన్నారు.ర రైతులను చిన్న సన్నకారు రైతులను, చిరు వ్యాపారులను పట్టించుకోలేదని అన్నారు.

**రూ.2లక్షల రుణమాఫి బాధ్యత నాదే...సీఎం రేవంత్‌రెడ్డి**
ఈ సందర్బంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ అనంత పద్మనాభ స్వామి మీది ఓట్టు వేసి చెబుతున్న అగుస్టు 15లోపు రైతులకు రూ.2లక్షల రుణాలను మాఫి చేసి తీరుతామన్నారు. రైతు భరోసా పూర్తి చేయలేదని, దీనిని పూర్తి చేస్త అమరవీరు స్థూపం వద్ద ముక్కు భూమికి రాస్తానని మాజీ సీఎం కేసిఆర్ విసిరిన సవాల్‌కు సీఎం రేవంత్‌రెడ్డి మే 8లోపు రైతులకు రైతు భరోసాను రైతుల ఖాతలో వేసి పూర్తి చేయడం జరిగందని అన్నారు. ఇప్పుడు కేసిఆర్ మీరు ముక్కు భూమికి రాయాలని సవాల్ విసిరారు. చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికలలో ఎంపి రంజీత్‌రెడ్డికి లక్ష మేజార్టీని సాదించి తీరుతామని, లక్ష మేజార్టీ పక్కా....అంటూ సభకు హజరైన ప్రజల చేత పలికించి జోష్‌నింపారు. ప్రజలు తమపై ఎంతోనమ్మకం ఉంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, మరో మారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, తాండూరు ఎంఎల్ఎ బుయ్యాని మనోహర్‌రెడ్డిలు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు, నాయకులు పాల్గోన్నారు.

## పోలీసు బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)

2088 మంది సిబ్బంది, పొరుగు రాష్ట్రల నుంచి 7000 మంది హోంగార్డులను వినియోగిస్తున్నట్లు డిజిపి తెలిపారు. వీటితో పాటు 482 ఫిక్స్‌డ్ స్టాటిక్ టీమ్‌లు, 462 స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్‌లను సిద్దం చేశామన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 89 చెక్ పోస్టులు, జిల్లాల సరిహద్దుల్లో మరో 173 పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ముందు జాగ్రత్త చర్యగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 34,526 మంది రౌడీషీటర్లను బొడోవర్ చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి అంతరాయం కలిగినా సహించేది లేదని డిజిపి హెచ్చరించారు. డిజిపి కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా కేంద్రీకృత కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి పోలింగ్ ముగిసిన తరువాత ఇవిఎం ఓటింగ్ మెషిన్‌లు స్ట్రాంగ్ రూమ్‌కు చేరేంతవరకు కార్యకలాపాలు నడుస్తాయన్నారు.ఎన్నికల నిబంధనలు అమల్లోకి వచ్చిన మార్చి 16 నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్త తనిఖీల్లో రూ.184.14 కోట్ల నగదు, మద్యం, బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇక పోలీసు ఎక్సైజ్ చట్టం, మాదకద్రవ్యాల చట్టం, ఐపిసి, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్‌పి) కింద మొత్తం 8868 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు.పౌరులందరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రధాని రేసులో ఉంటా

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక వర్గం కాంగ్రెస్ పట్ల ఆగ్రహంగా ఉన్నారని , వారంతా బిఆర్ఎస్ వైపు ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అంత బాగున్న వ్యవస్థను ఇంత అనతి కాలంలో, కేవలం ఐదారు నెలల్లో ఇంత ఘోరమైన స్థితికి తీసుకొచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బేషజాలకు పోయి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను నిలిపేశారన్నారు. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పారని, కానీ ఏ సంవత్సరమో చెప్పలేదని ఎద్దేవా చేశారు. కరెంట్ లేక పంటలు ఎండిపోయాయని, రాష్ట్రం నుంచి కంపెనీలు భయపడి పారిపోతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చెప్పిన బోనస్ సాయం బోగస్ అయిందని, కాంగ్రెస్ దుష్పరిపాలన ఆ పార్టీకి శాపంగా మారిందన్నారు. బిజెపి ఎజెండాలో పేదలు, దళితుల గురించే ఉండదన్నారు.తెలంగాణ రాష్ట్ర వాటా తేల్చకుండా నదుల అనుసంధానానికి ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. పులిని బోనులో వేస్తామని,చర్లపల్లి జైల్లో వేస్తామని,చర్లపల్లి జైల్లో డబుల్ బెడ్‌రూమ్ కట్టిస్తామని దురుసుగా మాట్లాడి ఒక దర్మార్గమైన పద్ధతిలో దుర్భషలాడారని కెసిఆర్ మండిపడ్డారు. కాళేశ్వరంప్రాజెక్ట్ అంశంలో ఎన్‌డిఎస్ఎ,కమిషన్ రాష్ట్రప్రభుత్వాన్నేతిడుతున్నారన్నారు.

**సిఎంకు ఫోన్ ట్యాపింగ్‌తో ఏం సంబంధం?...**ఫోన్ ట్యాపింగ్ అంతా ఒక భ్రమ మాత్రమేనని కెసిఆర్ అన్నారు. రాష్ట్రంలో జరిగే పరిణామాలపైన సిఎంకు పోలీసులు నివేదిక ఇస్తారని, ఆ నివేదిక సేకరణ, ఫోన్ ట్యాపింగ్‌కు సిఎంకు ఏం సంబంధమని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌ను హోంశాఖ కార్యదర్శి అనుమతితోనే చేస్తారని, ఇదీ కూడా తెలియక కొందను తవ్వినట్టుగా ఉన్నదని ఎద్దేవా చేశారు. రాధాకిషన్‌రావు ఎవరో తనకు తెలియదని, వం దమంది డిసిపిలు ఉంటారని తెలిపారు.

**రాజకీయ కక్షతోనే కవిత అరెస్ట్...**బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నించిన కేసులో ప్రధాని రైట్ హ్యాండ్‌గా ఉండే బి.ఎల్. సంతోష్‌పై కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసే ప్రయత్నం చేశామని, అందుకే రాజకీయ కక్షతోనే తన కుమార్తె కవితను అరెస్ట్ చేశారని కెసిఆర్ ఆరోపించారు. ప్రధాని మోదీ సృష్టించిన రాజకీయ కుంభకోణమే ఢిల్లీ లిక్కర్ కేసు అని అన్నారు. తాను, కేజ్రీవాల్ మోదీకి కంట్లో నలుసుగా మారామని, అందుకే రాజకీయ కక్ష పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కేసులో కేజ్రీవవాల్, కవిత కడిగిన ముత్యంలాగ బయటికి వస్తారని తెలిపారు.

**బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేతగా సురేష్ రెడ్డి...**బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకునిగా కె.ఆర్. సురేశ్‌రెడ్డిని నియమించబోతున్నామని కెసిఆర్ వెల్లడించారు. ఆయన మెయిన్ ప్లేయర్ ఇన్ ఢిల్లీ అని అన్నారు.

## మెకులు బంద్

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారంతో హోరెత్తించారు. విమర్శలు, ప్రతి విమర్శలతో రాజకీయంగా పూర్తిగా వేడెక్కిన వాతావరణం నేపథ్యంలో మైకులు మూగబోయాయి. పోలింగ్ 48 గంటల ముందే ప్రచారం ముగియడంతో శనివారం సాయంత్రం 6 గంటల తర్వాత ఒక్కసారిగా ప్రశాంత వాతావరణం కనబడింది. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాకముందే మూడు పార్టీలు ప్రచారాన్ని ప్రారంభించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ తరుపున పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ముఖ్య నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా బిజెపి తరుపున ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్రంలో ప్రచారం చేశారు. బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీ ముఖ్య మంత్రి, బిఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరావు, మాజీ మంత్రి ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావులు అన్ని తామై ముందుండి నడిపించారు. ఓట్లర్లను ఆకట్టుకునేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు ఇంటింటి ప్రచారం, బైక్ ర్యాలీలు, రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు, బహిరంగ సభలతో విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఎండల ప్రభావంతో ఉదయం, సాయంత్రం వేళల్లోనే నేతలు కనిపించారు. చివరి రెండు రోజులు వాతావరణం కొంత చల్లబడింది. ప్రచారంలో మాత్రం వాడి వేడి పెరిగింది ప్చారం హోరెత్తింది. రాష్ట్రంలోని 16 స్థానాల్లో మూడు ప్రధాన పార్టీలు తీవ్రంగా పోటీపడుతుండగా, హైదరాబాద్లో మాత్రం ఎంఐఎం కీలకంగా కనబడుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నాలుగవ దశ పోలింగ్ రెండు తెలుగు రాష్ట్రాల్లో సోమవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, సామస్యాత్మాక ప్రాంతాల్లో 4 గంటల వరకు జరగనుండగా, జూన్ 4వ తేదీన తుది ఫలితాలు వెలువడనున్నాయి.

ఇదిలా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత సమస్యత్మాక ప్రాంతాలైన అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకు, సమస్యాత్మక నియోజకవర్గాలైన పాలకొండ, కురుపాం, సాలూరులో 5 గంటలకు ప్రచారం నిలిపివేశారు. రాష్ట్రంలోని మిగతా 169 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు దాదాపు 90 ప్రజాగళం సభల్లో పాల్గొన్నారు. ఎన్‌డిఎ కూటమి తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జనసేన అధినేత పవన్ కల్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## స్థానికేతరులు ఉండొద్దు

(మొదటి పేజీ తరువాయి)

మరో 20వేల బ్యాలెట్లను అందుబాటులో పెట్టామని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వెల్లడించారు.ఎన్నికల ప్రచారం ముగియడంతో లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో స్థానికేతరులు వెళ్లిపోవాలని, ఎవ్వరూ ఉండకూడదనిఆదేశించారు. హైదరాబాద్, బిఆర్‌కె భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లను వికాస్ రాజ్ వెల్లడించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 13న అన్నిప్రైవేటు కంపెనీలు వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని, నిబంధనలు పాటించని సంస్థలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూన్1న సాయంత్రం 6.30 గంటల వరకు ఎగ్జిట్ పోల్స్‌పై నిషేధం ఉంటుందన్నారు. ఈనెల 12, 13వ తేదీల్లో దినపత్రికల్లో ప్రకటనలు (యాడ్స్ ) ఇవ్వాలంటే ముందుగా ఎన్నికల కమిషన్ అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎలక్ట్రానిక్ మీడియా, వెబ్‌సైట్లలోనూ రాజకీయ ప్రకటనలు ఇవ్వకూడదని, నిబంధనలు పాటించక పోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

**12 వేల పోలింగ్ కేంద్రాలు...విధుల్లో 90 వేల మంది ఉద్యోగులు**
ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్రంలో 12 వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, పోలింగ్ విధుల్లో 90 వేల మంది ఉద్యోగులు హాజరు అవుతారని వికాస్ రాజ్ తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. సున్నిత, సమస్యాత్మకంగా ఉన్న 9,900 పోలింగ్ కేంద్రాల్లో మాత్రం పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4.00 గంటలకే ముగుస్తుందని, దీనిని గమనంలోకి తీసుకుని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈవిఎం, వివిప్యాడ్‌ల సమస్యలను తక్షణమే సెట్ చేసేందుకు ఈసిఐఎల్ కు చెందిన ఇంజనీర్లను కూడా పలు చోట్ల అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలింగ్ రోజు గంట గంటకు పోలింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు సమాచారం ఇస్తామని, తుది పోలింగ్ శాతం తెలిసేందుకు సుమారు అర్ధరాత్రి వరకు సమయం పడుతుందన్నారు. ఏదైన పరిస్థితుల్లో బ్యాలెట్ బాక్స్‌లు పని చేయడం లేదన్న ఫిర్యాదులు వస్తే తక్షణమే అదనపు బ్యాలెట్ బ్యాక్స్‌లను వినియోంచుకోవాలని అధికారులను ఆదేశించినట్టు వికాస్ రాజ్ తెలిపారు. సి విజిల్, టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులపైన వెంటనే చర్యలు తీసుకుంటున్నామని, ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులకు ఆదేశించామన్నారు. తమ పార్టీకే ఓటు వేయాలని, లేదా ఫలానా అభ్యర్థికే ఓటు వేయాలని ఎవరైనా బల్క్ ఎస్ఎంఎస్‌లను ఓటర్లకు పంపిస్తే 1950కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘలన పలు అంశాలను పరిశీలించేందుకు ఫ్లైయింగ్ స్క్వాడ్స్ కూడా రంగంలో ఉంటారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వైద్య సదుపాయాలు కల్పించాలని ఓటర్ల నుంచి వచ్చిన విజ్ఞాపనల మేరకు పారామెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతున్నామన్నారు.

**పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకున్న 1.88 లక్ష ఉద్యోగులు**
రాష్ట్రంలో 1.88 లక్ష మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారు. 21,690 మంది హోమ్ ఓటు వినియోగించుకున్నారు. హోమ్ ఓటింగ్ దరఖాస్తు చేసుకున్న వారిలో 93 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. రాష్ట వ్యాప్తంగా ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తయిందని,ఈసిఐ స్పేస్ ఇచ్చి ఓటరు నంబరుతో 1952 నంబర్‌కు మెసేజ్ పెడితే ఓటరు వివరాలు వస్తాయని వికాస్ రాజ్ అన్నారు.

# 18వ లోక్‌సభ ఎన్నికల సమరం 2024

| పోలింగ్ | ఏప్రిల్ 19 | ఏప్రిల్ 26 | మే 7 | మే 13 | మే 20 | మే 25 | జూన్ 1 | ఓట్ల లెక్కింపు |
|---|---|---|---|---|---|---|---|---|
| సీట్లు | 102 | 89 | 94 | 96 | 49 | 57 | 57 | జూన్ 4 |

## బెర్హాంపూర్‌లో ప్రచారానికి క్యూకట్టిన ప్రధాని, కేంద్ర మంత్రులు



ఒకే ఒక్క నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలని బిజెపి పడరాని పాట్లు పడుతుంది. మూడు నెలలుగా అక్కడ ప్రచారం చేయని బిజెపి నేతల లేరంటే అతిశయో క్తి కాదు. స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, బిజెపి అధ్యక్షుడు జె.పి. నడ్డా ఇలా ప్రతి రోజు ఎవరో ఒకరు అక్కడ ప్రచారం చేస్తున్నారు. ఇంతకు ఆ నియోజకవర్గం ఏదంటే ఒడిషా రాష్ట్రంలోని సిఎం నవీన్ పట్నాయక్ స్వంత జిల్లాలోని బెర్హాంపూర్ లోక్‌సభ నియోజకవర్గం. ఈ సారి ముఖ్య మంత్రి కోటను బద్దలు కొట్టాలని కాషాయం పార్టీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఒడిషాలో లోక్‌సభ ఎన్నికలతో పాటు, రాష్ట్ర శాసన సభకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. అందుకే సిఎం నవీన్ పట్నాయక్‌ను బెర్హాంపూర్‌లోనే కట్టడి చేసే వ్యూహంతో బిజెపి వ్యవహరిస్తోంది. ఈ స్థానంలో సిఎం మాజీ విశ్వాస పాత్రుడైన బృగబక్షిపాత్ర ప్రస్తుతం బిజెపి నుండి పోటీ చేస్తున్నారు. బిజెడి నుండి ప్రదీన్ మాఝీ, కాంగ్రెస్ నుంచి భుజ బల మాఝీని బరిలోకి దింపారు. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండే అవకావం ఉంది.

## ‘కన్నౌజ్’లో అఖిలేశ్ ప్రతీకారం తీర్చుకునేనా?



ఉత్తర్‌ప్రదేశ్‌లోని సమాజ్‌వాది పార్టీకి పుట్టినిల్లు వంటి కన్నౌజ్ లోక్‌సభ నియోజకవర్గంలో గట్టి పోటీకి రంగం సిద్ధమైంది. అతి పెద్ద రాష్ట్రంలో ‘ఇండియా’ కూటమికి మరింత జోష్‌ను నింపేందుకు కూటమి భాగస్వామి, ఎస్‌పి అధినేత అఖిలేశ్ యాదవ్ చివరి నిమిషంలో రంగంలోకి దిగారు. ఈ నియోజకవర్గం నుండి నాటకీయ పరిణామాల నడుమ టిపు (అఖిలేశ్ ముద్దుపేరు) నామినేషన్ వేశారు. అంతకు ముందు ఈ స్థానం నుండి అఖిలేశ్ యాదవ్ సోదరుడు తేజ్ ప్రతాప్ యాదవ్ పేరును ఎస్‌పి ప్రకటించింది. సమాజ్‌వాది పార్టీ మరో కుటుంబ వారసుడిని తెర పైకి తీసుకువచ్చిందని బిజెపి వెంటనే విమర్శ ల వర్షం కురిపించింది. చివరకు అఖిలేశ్ యాదవ్ రంగంలో ఉండడంతో కన్నౌజ్ పోరాట స్వరూపమే మారిపోయింది. బిజెపి సిట్టింగ్ ఎంపి సుబ్రద్ పాఠక్ మాట్లాడుతూ తేజ్ ప్రతాప్ పరత్యర్థిగా ఉన్నప్పుడు ఇండియా నేపాల్ మధ్య మ్యాచ్‌లాగ ఉండేదని, అఖిలేశ్ రాకతో ఇండియా పాకిస్తాన్ మ్యాచ్‌గా మారిందని, ఆట ఎవరివైపైనా పోవచ్చని వ్యాఖ్యానించారు. కన్నౌజ్ ను ‘భారత్ సుగంధద్రవ్యాల రాజధాని’గా పిలుస్తారు. బిజెపి అభ్యర్థి సుబ్రత్ కుటుంబం కూడా తరతరాలుగా సుగంధ ద్రవ్యాల వ్యాపారంలో కొనసాగుతోంది. ఈ స్థానానికి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. గత ఎన్నికల్లో అఖిలేశ్ యాదవ్ సతీమణి డింపుల్ యాదవ్ ఇబ్బందికరమైన పరాజయం పొందింది. దీని కి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు, ములాయం సింగ్ వారసత్వాన్ని నిలబెట్టేందుకే అఖిలేశ్ బరిలోకి దిగారు. 1967లో ఏర్పడిన కన్నౌజ్ నియోజకవర్గం నుండి తొలిసారిగా సోషలిస్టు నేత రామ్ మనోహర్ లోహియా గెలిచి, రెండసారి కూడా విజయం సాధించారు. ఆ తరువాత లోహియా శిష్యుడిగా చెప్పుకునే ములాయం సింగ్ ముస్లిం యాదవ్ కలయికతో కన్నౌజ్‌ను ఎస్‌పి కంచుకోటగా మార్చేశారు. ఈ స్థానం నుండి 16 సార్లు ఎన్నికలు జరగగా, ఎస్‌పి 6సార్లు, బిజెపి రెండు సార్లు గెలుపొందింది.

## బీహార్‌లో కులమే బలం




నాలుగవ దశ పోలింగ్‌లో భాగంగా వచ్చే సోమవారం బిహార్‌లో ఎన్నికలు జరగనున్న ఐదు లోక్‌సభ స్థానాలలో కుల సమీకరణలే ప్రధానం కానున్నాయి. ముంగేర్, బేగుసరాయ్, సమస్తిపూర్, ఉజియార్‌పూర్, దర్భంగా పార్లమెంటు స్థానాలకు జరిగే ఎన్నికల్లో 56 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిక్షించుకోనున్నారు. బిహార్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే కుల ప్రభావం ఆధారంగానే రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులను ఎంపిక చేశాయి. ముంగేర్ స్థానంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సన్నిహితుడు, జనతాదళ్ (యు) అధ్యక్షులు, సిట్టింగ్ ఎంపి రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లలన్ సింగ్ మరోసారి పోటీ చేస్తున్నారు. ఇక్కడ మహాఘట్ బందన్ (హహా కూటమి) నుండి ఆర్‌జెడికి చెందిన అనితా కుమారి మహతో పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో లలన్ సింగ్ ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థి నీలం దేవిపై విజయం సాధించారు. వారిరువురు అగ్రవర్ణ భూమిహార్లే. ఈ సారి ఆర్‌జెడి నుండి ఒబిసి అభ్యర్థిని బరిలో నిలిపింది. తద్వారా ఇబిసి, ముస్లిం ఓట్లను కూడా సొంతం చేసుకొని గెలుపు ఖాయం చేసుకోవచ్చేని వ్యూహాత్మకంగా ఈ ఎంపిక జరిగింది. బేగుసరాయ్‌లో భూమిహార్ల ఓట్లు అధికంగా ఉన్నప్పటికీ, ముస్లిం, యాదవ్, ఒబిసి, ఇబిసి ఓట్లు గెలుపును శాసించే స్థాయిలో ఉన్నాయి. గతం ఎన్నికల్లో గెలిచిన సిట్టింగ్ ఎంపి , కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ భూమిహారే. సిపిఐ తరుపున మాజీ ఎంఎల్‌ఎ అవదేశ్ కుమార్ సింగ్ మూడుసార్లు ఎన్నికైన ప్రజా నాయకుడు. అక్కడ కమ్యూనిస్టు పార్టీ పునాధులు ఉన్నాయి. అభ్యర్థి ఒబిసి వర్గం అవడంతో ఇతర కూటమి పార్టీలు సంబంధించి ఓబిసి కులసమీకరణలు కూడా ప్రయోజనకరంగా మారుతున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అవదేశ్ కుమార్ సింగ్‌కు పెరుగుతున్న ఆదరణతో భూమిహార్ల ఓట్లను చెదరకుండా ఉండేందుకు ‘గిరిరాజ్ మజ్బూరీ హై, మోదీ జరూరీ హై’ (గిరిరాజ్ తప్పడం లేదు.. కాన్ని మోదీ మన అవసరం) అనే నినాదం ముందుకు తీసుకొచ్చారు. దీనిని బటి బిజెపి, భూమిహార్‌లలోనే ఆయనపై ఎంతటి అసంతృప్తి ఉందో అర్థమవుతుంది. సమస్తిపూర్ (ఎస్‌సి) లోక్‌సభ నియోజకవర్గంలో ఆసక్తికర సమరం జరుగుతుంది. ఇక్కడ ప్రధాన పార్టీల నుండి ఇద్దరు యువ దళితులు పోటీ పడుతున్నారు. ఎన్‌డిఎ కూటమి తరుపున చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని ఎల్‌జెపి(రుఆమ్ విలాస్) పార్టీ అభ్యర్థి శాంభవి చైధరి (25 ఏళ్ళు) బరిలో ఉండగా, మహాకూటమి నుండి కాంగ్రెస్ నుంచి సన్నీ హజారీ(33 ఏళ్ళు) పోటీ చేస్తున్నారు. వీరిద్దరు ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో పాటు, వారి తండ్రులు ఇద్దరూ సిఎం నితీశ్ కుమార్ క్యాబినెట్‌లో మంత్రులు. వీరిద్దరు హోరాహోరిగా తలపడుతున్నారు. సన్నీ హజారీ తండ్రి మహేశ్వర్ హజారీ కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న తన కుమారునికి ప్రచారం చేయబోనని, ముఖ్యమంత్రితోనే ఉంటానని చెప్పారు. శాంభవి తండ్రి మంత్రి అశోక్ చౌధరి మాత్రం జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ నియోజకవర్గం నుండి గత ఎన్నికల్లో రామ్ విలాస్ పాశ్వాన్ తమ్ముని కుమారుడు ప్రిన్స్ రాజ్ గెలిచినప్పటికీ, ఈ సారి ఆయనకు మొండి చేయి చూపారు. దర్భంగా నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపి గోపాల్‌జీ ఠాకూర్‌పైనే బిజెపి తిరిగి నమ్మకం ఉంచింది. ఈ సారి మహాకూటమి పోటీని సీరియస్‌గా తీసుకొని ఆర్‌జెడి సిట్టింగ్ ఎంఎల్‌ఎ లలిత్ యాదవ్‌ను పోటీకి పెట్టింద. ఇక్కడ బ్రాహ్మణులు, వారితో పాటు యాదవ్, ముస్లిం ఓట్లు గణనీయంగా ఉండడంతో, పోటీ రసవత్తరంగా మారింది. ఉజియార్‌పూపర్ స్థానంలో బిజెపి సిట్టింగ్ ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్, ఆర్‌జెడి అభ్యర్థి, ఎంఎల్‌ఎ అలోక్ మెహతాతో తలపడుతున్నారు. ఓబిసి వర్గానికి చెందిన అలోక్ మెహతా మాజీ మంత్రిగా ఉన్నారు. ఆయన ఆర్‌జెడి వ్యవస్థాపక సభ్యులుగా ఉండడమే కాకుండా, ఆర్‌జెడి యువ నేత , మాజీ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ ను ప్రోత్సహించిన వారిలో ఒకరు.

## అక్కడ ‘నోటా’కు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్

మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇందోర్ నియోకజవర్గంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ‘నోటా’కు ఓటెయ్యాలని ప్రచారం చేస్తుంది. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించిన అక్షయ్ కాంతిబామ్, చివరి క్షణంలో బిజెపికి మద్దతగా నామినేషన్ ఉపసంహరించుకున్నారు. అలాగే కాంగ్రెస్ తరుపున ప్రత్యామ్నాయ అభ్యర్థిగా మోతీసింగ్ పటేల్ వేసిన నామినేషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇందోర్ స్థానంలో ‘నోటా’ బటన్‌పై నొక్కి నిరసన తెలపాలని ఓటర్లను కోరుతూ నియోజకవర్గంలో రోజుకొక ర్యాలీని నిర్వహిస్తోంది. వీర్‌సావర్కర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు మాజీ మంత్రి సజ్జన్ సింగ్ వర్మ నేతృత్వంలో ‘నోటా’కు మద్దతుగా కాంగ్రెస్ భారీ ర్యాలీ నిర్వహించింది. ఇదే తరహాలో ఇప్పటికే పలు ప్రాంతాలలో ప్రదర్శనలు జరిపారు. ‘ఓటకు ఓటెయ్యండి... ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి..’ అంటూ ఇందోర్ నియోజకవర్గమంతటా కాంగ్రెస్ కార్యకర్తలు కరపత్రాలు పంచుతున్నారు. ఈ నెల 13న ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి.

## ఓటేస్తే సగం రేటుకే సినిమా టికెట్




ఓట్ల శాతాన్ని పెంచేందుకు ఎన్నికల అధికారుల రకరకాల స్కీములు తీసుకువస్తున్నారు. ఆ మధ్య మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్‌లో ఓటింగ్‌లో పాల్గొంటే వజ్రపు ఉంగరాలను ఇస్తామని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తాజాగా బిహార్ రాష్ట్ర రాజధానిలోని పట్నా సాహిబ్ లోక్‌సభ నియోజకవర్గంలో ఓటేస్తే సగం రేటుకే నగరంలో ఏ థియెటర్‌లోనైనా సినిమా చూడొచ్చని జిల్లా యంత్రాంగం ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు సినిమా థియేటర్‌ల యాజమాన్యాలతో ఇటీవల సమావేశమై జిల్లా కలెక్టర్ శిసత్ కపిల్ అశోక్ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. పట్నా సాహిబ్‌లో గత ఎన్నికల్లో కేవలం 45 శాతం ఓట్లే నమోదయ్యాయి.

## గుజరాత్‌లో అమిత్ షాకు షాక్
## సహకార ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఓటమి



గుజరాత్ రాష్ట్రంలో ఇఫ్కో డైరెకర్ ఎన్నికల్లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సన్నిహితుడి ఓటమి ద్వారా అంతర్గత కుమ్ములాటలు బైటపడ్డాయి. ఈ స్థానం నుండి షా సన్నిహితుడు, బిజెపి సహకార సెల్ కోఆర్డినేఒటర్ బిపిన్ పటేల్‌ను బిజెపి పోటీ పెట్టింది. ఆయనకు వ్యతిరేకంగా అదే పార్టీకి చెందిన మాజీ మంత్రి జయేశ్ రాడాదియా కూడా బరిలో నిలిచారు. అమిత్ షా స్వయంగా జయేశ్ ఇంటికి వెళ్ళి నామినేషన్ ఉపసంహరించుకోవాలని కోరినప్పటికీ వెనక్కి తగ్గలేదు. ఎన్నికల్లో బిపిన్ పటేల్‌ను జయేశ్ రాడాడియా 49 ఓట్ల తేడాతో గెలుపొందారు.

## పెద్దపల్లి పార్లమెంట్‌లో హస్తం హవా...

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో హస్తం హవా కొనసాగుతోంది. గత కొద్ది రోజుల వరకు స్థబ్దంగా ఉన్నప్పటికి ఈ నెల 13న ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ వైపు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లోని ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో త్రిముఖ పోటీ నెలకొన్నా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు ఖాయమనే ధీమా కాంగ్రెస్ శ్రేణు లు వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మూడు దశాబ్దాలుగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవలు అందించడంలో కాకా ఫ్యామిలీ కేరాఫ్‌గా నిలుస్తోంది. దళిత సామాజిక వర్గాన్ని చెందిన వారైన కాకా కుటుంబం నాటి నుంచి నేటి వరకు అదే ఆశయంతో ముందుకు సాగుతున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఆనాడు గడ్డం వెంకటస్వామి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించారు. అటు తర్వాత వరుసగా ఐదు సార్లు ఎంపీగా విజయం సాధించడంతో పాటు కేంద్ర మంత్రి గా బాధ్యతలు నిర్వర్తించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతంతో పాటు ఈ ప్రాంతంలో ఎంపీగా, కేంద్రమంత్రిగా అనేక సేవలు అందించిన గడ్డం వెంకటస్వామి వారసుడిగా గడ్డం వివేక్ ను ప్రకటించిన నేపథ్యంలో పార్టీ అధిష్టానం మళ్లీ ఆ ఫ్యామిలీకే ఎంపి టికెట్ కేటాయించింది. ఈ క్రమంలో వివేక్ ఎంపిగా రెండుసార్లు విజయం సాధించారు. కాకా తరహాలోనే వివేక్ సైతం ప్రజా సేవకు అంకితమయ్యారు. అటు తర్వాత జరిగిన పరిమాణాలతో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత గడ్డం వివేక్ పార్టీ మారినా తిరిగి ఇటీవలి కాలంలో సొంత గూటికి చేరి చెన్నూర్ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ కాకా కుటుంబానికి ఉన్న ప్రాధాన్యత, ఆ ఫ్యామిలీ చేసిన ప్రజాసేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గా కాకా వారసుడు గడ్డం వంశీకృష్ణకు కేటాయించింది. అయితే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ కు కంచుకోటగా ఉండటంతో పాటు కాకా సెగ్మెంట్‌గా పేరు తెచ్చుకుంది. అయితే ప్రత్యే క రాష్ట్ర ఏర్పాటు తర్వాత రెండు సార్లు ఎంపీ స్థానాన్ని బిఆర్‌ఎస్ కైవసం చేసుకున్నప్పటికి తాజా జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పాగా వేయకతప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్‌లో త్రిముఖ పోటీ ఉన్నా గడ్డం వంశీకృష్ణకే గెలుపు అవకాశాలు కన్పిస్తున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో జరిగే ఎన్నికల్లో త్రిముఖ పోరు ఉన్నా ప్రజల మొగ్గు మాత్రం గడ్డం వంశీకే ఉంటుందని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలతో పాటు మంత్రి శ్రీధర్‌బాబు సారథ్యం వహిస్తూ ఎంపి అభ్యర్థి వంశీ కృష్ణ గెలుపుకు బాటలు వేస్తున్నారు.

ఇదిలా ఉండగా పార్లమెంట్ పరిధిలో త్రిముఖ పోటీ నెలకొనగా అందులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు పార్టీ అంతర్గ పోరు తలనొప్పిగా మారింది. బిజెపి పార్టీలో సరైన నాయకత్వం లేకపోవడం మూలంగా నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏడు నియోజకవర్గా ల్లో గోమాస శ్రీనివాస్ విస్తృత ప్రచారం, పర్యటనలు చేపడుతున్నా ఫలితం కన్పించడం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రచారం హోరుగా ఉన్నా పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో బిజెపి డీలా పడినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే రీతిలో బీఆర్‌ఎస్ పార్టీ సైతం వెనుకంజలో పడిపోయింది. ఇటీవలి కాలంలో మంథని,పెద్దపల్లి నియోజకవర్గాల్లోని బిఆర్‌ఎస్ క్యాడర్ పెద్ద ఎత్తున పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ప్రచారం కాస్త చప్పగా సాగుతున్నట్లు తెలుస్తుంది. జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం చేస్తూ తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నా రు. బిఆర్‌ఎస్ పార్టీ క్యాడర్ కాంగ్రెస్‌లో చేరుతుండటంతో ఆపార్టీ శ్రేణుల్లో కొంత నిరుత్సాహం కన్పిస్తోందని పలువురు వాపోతున్నారు. మంథని ఎమ్మెల్యే, మంత్రి శ్రీధర్‌బాబు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం సరికొత్త వ్యూహాలతో అడుగులు ముందుకు వేయడం వంశీకృష్ణ గెలుపు ఖాయమనే ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికలకు మద్యం, డబ్బు బానిసలా?

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** ఎన్నికలప్పుడు ఒకవైపున జోరుగా ప్రచారాలు చేస్తూనే, మరోవైపు డబ్బు, మద్యంతో ప్రజలను ప్రలోభపెట్టేందుకు నేతలు ప్రయత్నిస్తుంటారు. గ్రామాలు, పట్టణాలలో ఓటర్లను ఎక్కువగా ప్రలోభాలకు గురిచేస్తుంటారు రాజకీయనాయకులు. ఎన్నికల సమయంలో మద్యం ఎన్నికలకు బానిసవుతుందా? అనే ప్రశ్నకి నూటికి నూరుశాతం అవుననే అంటున్నారు ప్రజలు.

జగిత్యాల నియోజకవర్గంలో ప్రధాన పార్టీ నాయకులు ఓటరు మహాశయులను ఆకర్షించుకునేందుకు మద్యం డబ్బులతో ఓటర్లను దగ్గర చేసుకుంటున్నారు అని సమాచారం. పార్లమెంట్ ఎన్నికలు చివరి అంకాని కి చేరుకుంటున్న నేపథ్యంలో ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి జగిత్యాల నియోజకవర్గం పరిధిలో ఆయా పార్టీ అభ్యర్థులు ప్రత్యేక వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్య పార్టీల అభ్యర్థులు పంపకాల పర్వానికి తెరలేపారని పార్టీల వర్గాల్లో గుసగుసలు నడుస్తున్నాయని తెలిసింది. ప్రలోభాలే ఓటు బలంగా భావిస్తూ మద్యం, డబ్బు ఎన్నికలకు బానిసవుతుంది అనే సూత్రా న్ని అమలులోకి తీసుకువస్తున్నారని, ఓటు బలాన్ని మద్యం, డబ్బు బలహీనతతో ఓట్లు కాజేసేందుకు సిద్ధమయ్యారని, ఈ నెల 13 సోమవారం రోజున పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటింగ్ ప్రక్రియ మొదలు కాకముందే అభ్యర్థుల దృష్టి అంతా ఓటర్ల వద్దకు మద్యం, డబ్బు చేర్చడమే లక్ష్యంగా, ముందస్తుగానే మద్యం, డబ్బు ఆయా గ్రామాలు, పట్టణాలకు చేర్చారని జగిత్యాల నియోజకవర్గంలోని పలు పార్టీల ముఖ్య నాయకులు చర్చికుంటున్నారని, ఇప్పటికే జగిత్యాల నియోజకవర్గంలోని కొందరు నాయకులు కొన్ని ప్రాంతాల్లో దర్జాగా ఈ పనిని మొదలు పెట్టారని ప్రజ లు అంటున్నారు. జగిత్యాల నియోజకవర్గం ప్రధా న పార్టీల అభ్యర్థులకు ఓటుకు ఎంత ఇస్తారంటూ బహిరంగంగానే కొందరు నాయకులు ప్రశ్నిస్తున్నారని, కనీసం



ఓటుకు రూ.వెయ్యి నుంచి రూ.2 వేలు ఇవ్వాలనే చర్చ జోరుగా నడుస్తుంది అని పలువురు నాయకులు మాట్లాడుకుంటున్నారు. ఈ విధంగా మద్య ం, డబ్బు ఎన్నికలకు బానిసలవుతాయనే జగిత్యాల నియోజకవర్గంలోని గ్రామాలు, పట్టణాల ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి దొరికిన మద్యం, డబ్బులపై ఆరాతీసి కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామాలు, పట్టణాలలో మద్యం నిల్వల హవా :** జగిత్యాల నియోజకవర్గంలో ఎన్నికల్లో ఓటర్లను వశం చేసుకోవడానికి రాజకీయ నేతలు కొత్త ఎత్తుగడ లు వేస్తున్నారు. ఒక్కో మద్యం దుకాణంలో కొన్ని లక్షల వరకు డబ్బులు ఇచ్చి పెట్టినట్టు తెలుస్తోంది. ఒకవైపు మద్యం అమ్మకాలు, తరలింపుపై భారీస్థాయిలో నిఘా కొనసాగుతున్నా ఓటర్లకు మాత్రం మద్యం చేర్చుతున్నా రు. జగిత్యాల నియోజకవర్గంలో కొందరు నాయకులు నేరుగా ఇంటింటికి తిరిగి మద్యం బాటిళ్లు అందించడానికి సిద్ధంగా ఉన్నారని, దీంట్లో యువత కీలకపాత్ర పోషిస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్యాంగులుగా ఏర్పడి ఆయా గ్రామాలలో పొలాల వెళ్లే రోడ్డు, అడ్డ రోడ్డుల వెంబడి ద్విచక్రవాహనాల సహాయంతో మద్యం తరలిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చీప్ లిక్కర్ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. కేవలం కూలీలు, రైతు లు, మధ్యతరగతి వారికి చీప్ లిక్కర్ క్వార్టర్స్, బీర్ బాటిల్స్, కొంచెం డబ్బు ఉన్న వ్యక్తులకు బ్రాండెడ్ బాటిళ్లు ముట్టజెప్పుతున్నారు. ఇక గ్రామాలు, పట్టణాల ఓటర్లకు ఇవ్వడానికి రూ.500, 200 నోట్లు భారీస్థాయిలో సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఎన్నిక ల్లో పోటీచేసే అభ్యర్థులు ఓటర్లను దైవంగా భావించడం మామూలే, ఎవరి మనస్సులో ఏముందో..అదే మనకు బలంగా మారుతుందో అంటూ అందరినీ ప్రసన్నం చేసుకోవడం సహజమేనని ప్రజలు చెప్తున్నారు. ఇకనైనా అధికారయంత్రాగం శ్రద్ధ చూపి గ్రామాలు, పట్టణాలలో సోదాలు నిర్వహించాలని చదువుకున్న యువత జిల్లా అధికారులను కోరుతున్నారు .

## కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
### భారీ జనప్రదర్శన, బైక్ ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజు పార్లమెంటు అభ్యర్థి రాజేందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్ ముఖ్యనేతలతో కరీంనగర్ ఇందిరా సర్కిల్ వద్ద భారీ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. వేలాదిగా మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు. గీతాభవన్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ నగరంలో ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగింది. డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో కరీంనగర్ పట్టణం మూడు రంగుల జెండామయం అయ్యింది. ఈ సందర్భంగా తెలంగాణ చౌక్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావులు మాట్లాడుతూ పదేళ్లలో దేశంలో నియంత నరేంద్ర మోదీ అయితే రాష్ట్రంలో కెసిఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కాంగ్రెస్ అధికారం చేపట్టడం ఖాయమని తెలియజేశారు. తెలంగాణలో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి, రాజ్యాంగాన్ని




రక్షించుకోవడానికి, నియంతృత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరముందన్నారు. మతం పేరుతో గెలవాలనుకునే వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నా రు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్ది ఇరిగేషన్, అగ్రికల్చర్, ఉపాధి అవకాశాలు, విద్యాసంస్థలు నెలకొల్పుతామన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో చేయిగుర్తుకు ఓటువేసి వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్‌కు మద్దతుగా యువకులు బైక్ ర్యాలీ పెద్దసంఖ్యలో పాల్గొన్నారు .

## ములుగులో మెజారిటీ ఏ పార్టీని వరించేనో?

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** ములుగు జిల్లాలో మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. కానీ ములుగు జిల్లాలో నాడు కాంగ్రెస్ పార్టీలో సభ్యులందరూ ఖాళీ అయ్యారు. నేడు బిఆర్‌ఎస్ పార్టీలో నుండి ములుగు జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి రావడంతో ఆ పార్టీ ఖాళీ అవుతున్నట్లు సమాచారం. బిఆర్‌ఎస్ పార్టీ నుండి ఎన్నికల సమయంలో బూత్ కమిటీ మెంబర్ దొరకడం లేదని తెలుస్తుంది. ఇలా అయితే బిఆర్‌ఎస్ జిల్లాలో ఖాళీ అవుతున్నట్లు తెలుస్తుంది. తెలంగాణలో ఏ ప్రభుత్వం ఉంటే ఆ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఉన్న నాయకులందరూ పార్టీలు మారుతున్నారని అందరికి తెలిసిన విషయమే కానీ ఎన్నికల సమయంలో పార్టీ నాయకులు ప్రజలను మోసంచేస్తూ ఇష్టం వచ్చిన పార్టీలకు మారడం వాళ్ళ ఇష్టమేనా ప్రజల బాగోగులు చూడరా వారి అభివృద్ధి వారికి కావాలా ప్రజల అభివృద్ధి అవసరం లేదని ప్రజలు అనుకుంటున్నారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కుటుంబ పాలన చేయడం జరిగింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో బిఆర్‌ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి చాలా మంది ఎంఎల్‌ఏలు, ఎంపిలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు అందరూ ఆ పార్టీకి మారుతున్నారు. ఇలా అయితే రాష్ట్రం బాగుపడుతుందా అలాగే ములుగు జిల్లాలో ఉండే ప్రజలు అభివృద్ధి చేస్తారా వారి స్వరూపాలకే పాటు పడతారా అన్న ప్రశ్న ప్రజలకు వచ్చింది. అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేయాలని ప్రజల మనసులో తట్టుకుపోయింది. అలాగే ములుగు జిల్లాలో బిజెపి పార్టీ అంతంత మాత్రమే అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి అభ్యర్తిని ఏర్పాటు చేసి అభ్యర్థికి ఎంఎల్‌ఏ టికెట్ ఇచ్చారు కానీ అతను చిత్తు చిత్తుగా ఓడిపోయాడు. మరల బిజెపి పార్టీలో చేరి ఎంపి టికెట్ తీసుకున్నాడు. ఇది ప్రజలు చూస్తునే ఉన్నారు. అని ప్రజలందరూ అనుకుంటున్నారు. కానీ అభివృద్ధి చేసే నాయకుడికి ఓటేయాలని జిల్లా ప్రజలు అంటున్నారు.

పార్టీలో ఖచ్చితంగా అభివృద్ధి చేసే నాయకులు జిల్లా ములుగు ప్రజల అభిప్రాయం.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడ ం జరిగింది. ఎన్నికలకు ముందు ఒప్పుకున్న గ్యారంటీలను ఇవ్వడం జరిగింది. ఇంకా రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేస్తారా లేక బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్యమంత్రి లాగే పరిపాలన జరుగుతుందా అని ప్రజలు అనుకుంటున్నారు.

ఏది ఏమైనా అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేయాలని ములుగు జిల్లా ప్రజలు భావిస్తున్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలు 13వ తేదీన సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరుగుతాయి. ఎన్నికలలో అభివృద్ధి చేసే నాయకుడికి ఓటు వేస్తున్నామని ములుగు జిల్లా ప్రజల మనసులో మాట.

## సోనియా, రాహుల్‌గాంధీ రుణం తీర్చుకునే సమయం అసన్నమైంది : మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రజాపక్షం/వీపనగండ్లః** దశాబ్దాల కాలం నాటి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వీపనగండ్ల మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల ప్రచారసభలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నష్ట పోతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సోనియాగాంధీ, రాహుల్ గాంధీ రుణంను తీర్చు కోవాల్సిన సమయం అసన్నమైనదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినందు వల్లే ఇవాళ 24 గంటల కరెంట్ , సాగునీరు, తాగునీరు, రైతు భరోసా వస్తుందనే విషయాన్ని గ్రహించాలని సూచిచందరు. ఆగస్టు 15 నాటికి రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీఇ ఓటు వేసి మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, వనపర్తి జిల్లా ఎంపిటిసిలో ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



బాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు వల్లభాపురం నారాయణ రెడ్డి, ఎత్తం కృష్ణయ్య, పాన్‌గల్ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రైతు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, నాయకులు బస్వరాజ్ గౌడ్,రవీందర్ రెడ్డి, వెంకటయ్య, గోపి, మహేష్ నాయుడు, భరత్ రెడ్డి, కల్వరాల నర్సింహ, సిపిఎం నాయకులు ఆశన్న, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కూటమి గెలిస్తేనే ప్రజాపాలన

### బిజెపి గెలిస్తే రిజర్వేషన్లు గల్లంతు
### ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించాలి
### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
### సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు



**ప్రజాపక్షం/(మునుగోడు) నల్లగొండ :** గత పదేళ్లుగా దేశంలో మోదీ, రాష్ట్రంలో కెసిఆర్ ప్రజల సొమ్ము దోచు కున్నారని ఈ పార్లమెంటు ఎన్నికల్లో వారికి ఓట్లతోనే తగిన బుద్ధి చెప్పాలని మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలు అన్నారు. సిపిఐ బలపర్చిన భువనగిరి పార్ల మెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహిం చారు. పట్టణంలో టీ కొట్టు వద్దకు వెళ్లి ఛాయ్ చేస్తూ.. పండ్ల బండి వద్దకు వెళ్లి పండ్లు అమ్ముతూ ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్‌కు ఓట్లు వేయాలని వినూత్నంగా ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోదీ సర్కార్ 400 సీట్లతో అధికారంలోకి వస్తామని ప్రచారం చేసుకోవడం కాదు అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ హయాంలో దేశ సంప దను కూడబెడితే బిజెపి హయాంలో సంపదనంతా ఆదాని అంబానీలకు దోచిపెట్టారని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే అద్భుతమైన ఫలితాలతో పాటు భారీ మెజార్టీతో గెలు పొంది రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింద న్నారు. ప్రజాపాలం౦న, పేదల సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను పార్ల మెంటుకు పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. దేశంలో మతోన్మాద రాజకీయాలు చేస్తున్న బిజె పిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించు కోవాలని కోరారు. అందులో భాగంగా భువనగిరి పార్ల మెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డికి ఈ నియోజ కవర్గ ప్రజలంతా అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాసరెడ్డి, నారబోయిన రవి ముదిరాజ్, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మునుగోడు ఎంపిపి కర్నాటి స్వామి, గోవర్ధన్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, జితేందర్ రెడ్డి, లింగస్వామి, ఎండి అన్వర్, భాస్కర్, సంపత్, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ గెలిస్తే దేశానికి ప్రమాదం



**ప్రజాపక్షం / మిర్యాలగూడ :** ఇప్పటికే దేశాన్ని అప్పులపాలు చేసి ప్రజల జీవితాలను అయోమయం చేసిన మోదిని మరోసారి గెలిపిస్తే దేశానికి ప్రమాదం అని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు హెచ్చరించారు ఇండియా కూటమి ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ శని వారం పట్టణ ప్రధాన వీదుల్లో బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సంపద ప్రజలకు చెందకుండా కొంతమంది బడా వ్యాపార వర్గాలకు అప్పజెప్పి మతోన్మాద ముసుగులో దేశ ప్రజలను మోస గిస్తూ మోది రాజకీయ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య మత విభేదాలు సృష్టించడంతోపాటు ప్రజలపై మోయలేని ధరల భారాను మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్ష ణకు లౌకిక పార్టీలు ఏకమై పోరాడుతున్నాయన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కెతావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, పొదిల శ్రీనివాస్, తమ్మడ బోయిన అర్జున్, చిలుకూరు బాలు, సీపీఎం నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు ఎండి.సయ్యద్, ధీరావత్ లింగానా యక్, జిల్లా యాదగిరి, వల్లపట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం :** సిపిఐ బలపర్చిన నల్లగొండ పారమెంట్ ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్య ధిక మెజార్టీతో గెలిపించడానికి కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తీవ్రంగా కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి కోరారు.శనివారం మండల కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ సభ్యుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం నాయక త్వంలోని బిజెపి పార్టీ తన అధికారాన్ని నిలబెట్టికోవడానికి కేవలం మతంపై ఆధారపడి రాజకీయాలు చేస్తోందన్నారు. ఈ విధానం దేశానికి చాలా ప్రమాదకరమని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న పది సంవత్సరాల కాలంలో దేశ సంపదను పెంచకపోగా పేదలను మరింత పేదలుగా మార్చిం దని ఆయన అన్నారు. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు ప్రైవేట్ సంస్థలన్నింటిని ప్రభుత్వపరం చేసి దేశాన్ని ఆర్థికంగా లాభాలతో నడిస్తే బిజెపి ప్రభుత్వం ఆ సంస్థలన్నింటిని మళ్లీ ప్రైవేటీకరణ చేస్తూ తనకు అను కూలమైన పెట్టుబడిదారులకు అంబానీ, ఆదానీ వంటి వారికి తక్కువ ధరకు ధారాదత్తం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆయన అన్నారు.దేశ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడాలంటే ఇండియా కూటమిని అధికా రంలోకి తీసుకరావాల్సినబాధ్యత ప్రతి పౌరుడిపై ఉన్నదన్నారు.అనంతరం ఉపాధిహామీ కూలీల వద్దకు వెళ్లి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కూలీలను కోరారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతిరాల రవి, గ్రామ శాఖ కార్యదర్శి దొంగల అంకరాజు, సిపిఐ నాయకులు చిత్తలూరి వీర బాబు,షేక్ జియాలుద్దీన్,గంధం మంగయ్య,గొంగరెడ్డి వెంకటరెడ్డి,చింతల కృష్ణ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్లే

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** సిపిఐ బలపరిచిన కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం శనివారం సిపిఐ, కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం నిర్వహించారు. కరీంనగర్‌లోని 10వ డివిజన్‌లోని హనుమాన్ నగర్, కోతిరాంపూర్ ,తిరుమలనగర్‌లో ఇంటింటికీ ప్రచారం చేసి చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు, కాంగ్రెస్ నగర ఉపా ధ్యక్షులు బత్తిని చంద్రయ్యగౌడ్‌లు మాట్లాడుతూ మతతత్వ శక్తులు దానికి పరోక్షంగా సహకరించే వ్యక్తులు కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేవన్నారు. దేశ ప్రజలను మోసం చేసిన మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పదేళ్ల మోదీ పాలన ప్రభుత్వ రంగ స్థలను కార్పో రేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడంతోనే సాగిందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. మత తత్వ కార్పోరేట్ పార్టీలను తెలంగాణలో అడుగుపెట్టనీయబోమని పేర్కొ న్నారు. భారత రాజ్యాంగం ప్రజల ఆయుధమని, అలాంటి ఆయుధాన్ని ముట్టుకుంటే బిజెపి మాడిమసైపోతుందన్నారు. పేద వర్గాలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. రైతు కార్మిక వ్యతిరేక చట్టాలను పార్లమెంటు సాక్షిగా బిజెపి ప్రభుత్వం తెస్తుంటే పరోక్షంగా సహ కరించిన టిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని, ప్రజలు అప్రమత్తంగా ఈ దేశ ప్రయోజనాల కోసం అభివృద్ధి కోసం పాటుపడే ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో సిపిఐ, కాంగ్రెస్ నాయకులు పోచయ్య, మంజుల, మమత, శ్రీనివాస్ రెడ్డి, హరి, కవిత, రజిత, జ్యోతి, శారద, సావిత్రి, పద్మ, లత తది తరులున్నారు.

## మందడపు నాగయ్యకు నేతల నివాళి



**ప్రజాపక్షం/ మధిర :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సీనియర్ సభ్యులు మందడపు నాగయ్యకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సహా పలు వురు నివాళులర్పించారు. మల్లవరం గ్రామంలో నాగయ్య దశ దిన కర్మ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సుదీర్ఘ కాలం కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా పనిచేసి మల్లవరం గ్రామంలో బలమైన పార్టీ నిర్మాణానికి, నాయకత్వానికి నాగయ్య దన్నుగా నిలిచార న్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు మందడపు రాణి, తోట రామాంజనే యులు, ఏపూరి రవీంద్రబాబు, జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లికా ర్జున్, కూచిపూడి రవి, తూము రోషన్‌కుమార్, ఊట్ల కొండలరావు, ఏఐఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, నాయకులు పెరుమాళ్లపల్లి ప్రకాష్ రావు, చావా మురళికృష్ణ, చెరుకూరి వెంకటేశ్వరరావు, మంగళగిరి రామాం జనేయులు, సత్యనారాయణ, మచ్చా వెంకటేశ్వరరావు, అశోక్ తదితరులు ఉన్నారు.

## మావోయిస్టుల మృతదేహాలకు పంచనామా పూర్తి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం చోటు చేసుకునన ఎన్ కౌంటర్‌లో మృతి చెందిన 12 మంది మావోయిస్టుల మృత దేహాలకు ఆ రాష్ట్ర పోలీసు అధికారులు పంచనామా పూర్తి చేశారు. వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం విధితమే. మావయిస్టులు పలానార్, ముత్వేడి పోలీస్ క్యాంపులపై దాడి చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయం తెలుసుకున్న బలగాలు మావోయిస్టు దళాన్ని చుట్టుముట్టారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య గంటలకొలది ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయి స్టులు హతమయ్యారు. ఘటనా స్థలం నుండి బీజిఎల్ లాంచర్, 12 బోర్ తుపాకి, కంట్రీ మేడ్ రైఫిల్‌తో పాటు భారీ ఎత్తున పోలుడు పదార్థాలు స్వాదీనం చేసుకున్నారు. ఇదిలా ఉండగా ఛత్తీస్‌ఘఢ్ అడవుల్లో శుక్రవారం వేర్వేరు చోట్ల 9 సార్లు ఎన్‌కౌంటర్‌లు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.

## భారీ మెజారిటీ వచ్చేలా పని చేయాలి

### మాజీ మంత్రి
### రాంరెడ్డి దామోదర్ రెడ్డి



**ప్రజా పక్షం/సూర్యాపేట :** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజార్టీ తీసుకవచ్చేలా పని చేయాలని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పెన్‌పహాడ్ మండ లంలోని ధర్మాపురం, దూపహాడ్, లింగాల గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఆయ పార్టీలకు రాజీనామా చేసి మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, గార్లపాటి వెంకట్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామో దర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, ప్రవేశ పెడుతున్న పథకాలను చూసే వివిధ పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నారని చెప్పారు. రానున్న రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు గార్లపాటి స్వర్ణలత, మాజీ వార్డు సభ్యులు వరలక్ష్మీ , నాగరాజు, యల్లమ్మ, నాయకులు సోమయ్య, లక్ష్మ య్య, భాగ్యమ్మతో పాటు 500 నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్, చింతమళ్ళ రమేష్, ధరావత్ వీరన్న నాయక్, శనగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి సంపద కోసమే నరమేధం

### సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రకృతి సంపద కోసమే ఛత్తీస్‌గ ఢ్‌లో బిజెపి సర్కార్ నర మేధం సృష్టిస్తుందని అపారమైన ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగమే ప్రభుత్వ హత్యలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో జరుగు తున్న నర మేధం పై భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా పక్షాన శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దండకారుణ్యంలో అపారమైన ఖనిజ సంపద దాగి ఉందని ఆ సంపదను ఇప్పటికే కొన్ని కార్పొరేట్ శక్తులకు లీజుల పేరుతో దారాదత్తం చేశారని దానికి అడ్డుగా నిలుస్తున్న వారందరిని మావోయిస్టుల పేరుతో హతమారుస్తున్నారని ప్రసాద్ తెలిపారు. సైద్దాంతిక వైరు ధ్యాలు ఉన్న మావోయిస్టు పార్టీ పంథా వేరైనా ప్రభుత్వం ఇలా నర మేధానికి పాల్పడడం సరైంది కాదన్నారు. చర్చలు జరిపే అవకాశం ఉన్నా బంధించి విచారణ జరిపే అవకాశం ఉన్నప్పటికీ అవేవి తమకు పట్టవన్న ట్లుగా కనపడితే కాల్చివేత పద్ధతిని అమలు చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. బిజెపి ధోరణి ఇలాగే కొనసాగితే ప్రకృతి సంపదను కాపాడే వారి పైనా, ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న వారిపైనా సామాజిక, రాజకీయ కార్యకర్తల పైనా ఇదే రీతి అవలంభిస్తారని ప్రసాద్ తెలి పారు. కార్పొరేట్ల కోసమే వేలాది మంది మిలటరిలను దించి ప్రాణాలను బలిగొంటున్నారని ఇందులో పార్టీ కార్యకర్తల కంటే అమాయక గిరిజన యువకులే ఎక్కు వగా ఉన్నారని మహిళలను సైతం వదిలి పెట్టడం లేదని పోటు ప్రసాద్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో జరుగుతున్న నర మేధంపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని పోలీస్ ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రులే మృతుల గురించి ప్రకటనలు చేయడం పలు అనుమానాలకు తావి స్తుందని ప్రసాద్ తెలిపారు. నరమేధం ఆపివేయాలని దండకారుణ్యంలో ప్రకృతి సంపదకు సంబంధించిన అన్ని లీజులను రద్దు చేయాలని ఏదాది కాలంగా జరుగు తున్న పాశావిక ప్రభుత్వ హత్యాకాండపై విచారణ జరి పించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని ప్రసాద్ తెలిపారు.

## ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేస్తుంది

### రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్
### పటేల్ రమేష్ రెడ్డి



**ప్రజా పక్షం/సూర్యాపేట :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తుందని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పోరే షన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని 19వ వార్డులో రఘువీర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించిన అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 పార్ల మెంట్ స్థానాల్లో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో సిఎం రేవంత్ రెడ్డి ఐదింటిని అమలు చేశారని, ఆగస్టు 15నాటికి మరో గ్యారంటీ అయిన రైతు రుణమాఫిని అమలు చేయనున్నట్లు ప్రకటించారని చెప్పారు. ఎన్నికల అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, పింఛన్లు, మహిళలకు రూ. 2500 ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ రాంమూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్ నిమ్మల వెంకన్న, జ్యోతి కరుణాకర్, ధారోజు జానకిరాములు, వాసవి శెట్టి వెంకన్న, తండా రమేష్, బోపాని శ్రీకాంత్, ఉపేందర్, మహహ్మద ఎర్ర పృధ్వి రెడ్డి, రాజేష్, జమీల్ తదితరులు పాల్గొ న్నారు.

## బిఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం..

### కార్యకర్తలను పట్టించుకోని నాయకులు
### అధికారం కోల్పోయాక బిఆర్ఎస్ శ్రేణుల నిరుత్సాహం

**ప్రజాపక్షం/ హాలియా :** అధికారం కోల్పోయి ఆరు నెలలైనా కాకముందే బిఆర్ఎస్ శ్రేణుల్లో నైరాశ్యం నిండుకుంది. ఆరు నెలల క్రితం వరకు ఎక్కడ చూసినా టిఆర్ఎస్ జెండాలే రెపరెపలా డాయి. ఒక ఓటమితో బిఆర్ఎస్ ఉనికే ప్రశ్నార్థక మైంది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్ని కల్లో ఆ పార్టీ జెండా మోసేందుకు కార్యకర్తలు ఆసక్తి చూపట్లేదు. పార్టీ కార్యకర్తలను పట్టించు కోని నాయకులు లేకపోవడంతో వారి రాజకీయ జీవితం ప్రశ్నార్థకమైంది. తాము నమ్ముకొని ఎన్ని కల్లో గెలిపించిన నాయకులు ఒక్క ఓటమి రాగానే తమను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరు వారి ఆవేదనకు కారణం అవుతుంది. నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణారెడ్డి నియోజకవర్గంలో ఒకటి రెండు కార్నర్ మీటింగ్ మినహా ఎక్కడ ప్రచారం చేపట్టిన దాఖలాలు లేవు. ఇక్కడ ఉన్న మాజీ ఎమ్మెల్యే కూడా కార్యకర్తలను పట్టించుకోవడంలేదని దీనివలన తమను చేరదీసే నాయకుడు ఎవరు అంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యకర్తలను సమన్వ యపరచాల్సిన నాయకులే పట్టనట్లుగా వ్యవహరి స్తుండడం నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఉని కికే ప్రమాదం ఏర్పడింది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంగా ఉన్నప్పటికీ వారిని సమన్వయం చేసి పార్టీని మరింత పటిష్ఠ పరచాల్సిన నాయకులే పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని కార్యకర్తలు బహి రంగంగా ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కొంత మంది బిఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకులు పార్టీని వీడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి కార్యకర్తలను సమన్వయం చేసి పార్టీని క్షేత్రస్థాయి నుంచి పటిష్ఠ పరచాలని ఆ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

## యువతకు ఉపాధే లక్ష్యం

### రైతులకు సాగునీటి కల్పన ధ్యేయం
### చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అభివృద్ధి నినాదం గా, యువత కు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకెళ్తానని భువన గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రైతులకు సాగునీటి కల్పన కొరకు పెండింగ్లో ఉన్న ప్రాజె క్టులు,కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేసేలా ధ్యేయంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.భువనగిరి లోని న్యూ దీప్తి హోటల్ లో శనివారం ఎన్నికల ప్రచారం ముగింపు సమయం లో విలేఖరుల సమావే శంలో మాట్లాడారు.గత రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ లలో పని చేసి ప్రజల మన్ననలు పొంది ప్రజాసేవ చేయడానికి పార్లమెంటు సభ్యులు గా పోటీలో ఉన్నానని చెప్పారు. భువనగిరి పార్ల మెంటు ప్రజలు తనను ఆశీర్వదించుతారనే సంకల్పం తో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు, 968 గ్రామ పంచాయతీ లు,16 మున్సిపాలిటీ లు,46 మండలాలలో ప్రజలను కలిసి విస్తృత ప్రచారం నిర్వహించానని వివరించారు. ఎంపి గా ఉన్నప్పుడు బూర నర్సయ్య భువనగిరికి ఏమి చేసాడో ప్రజలకు తెలుసని ఎయిమ్స్ విభజన హామీల ప్రకారం కేటాయిస్తే తాను తెచ్చా నని చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వంతో కుమ్మక్కు అయి అమాయకుల భుములను లాక్కున్నట్లు ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్నా యని చెప్పారు. అదేవిధంగా ఉద్యమ పార్టీ అని చెప్పుకునే తిరిగే కేసిఆర్ కారు ఇక కనుమరుగు కాక తప్పదని అన్నారు.అధికారం కోల్పోయిన తర్వాత కేసిఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి 100 రోజులలో కరువు వచ్చిందంటే గత ప్రభుత్వ10 ఏండ్ల చిత్తశుద్ధి లేని పాలనకు నిదర్శనం అని అన్నారు..ఏది ఏమైనా భువనగిరి పార్లమెంటు పరిధిలో పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు పూర్తి చేస్తామని చెప్పారు. పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణం పై యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి చెంతన స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసారు. అంతేకాకుండా జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణం చేస్తామని త్రిబుల్ ఆర్ తో ఇండస్ట్రియల్ జోన్ చేసి ఉపాధి అవ కాశాలు పెంచుతామని వివరించారు. ఇప్పటికే పలు కులసం ఘాలను ప్రోత్సహించేందుకు 17 కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గౌరవించారని చెప్పారు.అదే విధంగా ఈ ప్రాంతంలో అధికంగా ఉన్న పద్మశాలి సమస్య లను పార్లమెంటు లో ప్రశ్నించి చేనేత పై జిఎస్టి ఎత్తివేసేలా చూస్తానని ,యార్న్ సబ్సిడీ,ఇతర లబ్ది విషయాలు పరిష్కరిస్తా నని హామీ ఇచ్చారు.ఇలాంటి సమస్యల సాధన పై తనకు మద్దతు ఇస్తూ ఈ నెల 13 న జరిగే పోలింగ్ లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## అభివృద్ధికే ప్రజలు పట్టం

### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి
### బోయినపల్లి వినోద్ కుమార్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మళ్లీ గులాబీ జెండాకు పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. రెండు నెలల పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన వచ్చిందని, కరీంనగర్ గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగురబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఇతర పార్టీ ముఖ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులంతా 7 నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ సారి కరీంనగర్ ప్రజలు తనను ఎంపీగా ఆశీర్వదించబోతున్నారన్నారు. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ విధ్వంసం అయ్యిందని, ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాల్లో జూన్ 4న గులాబీ జెండానే మళ్లీ ఎగురుతుందన్నారు. ఎంపిగా తాను భారీ మెజార్టీతో గెలుస్తున్నానని వినోద్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ కేబుల్ బ్రిడ్జిపైన లైట్లు కూడా వెలగని పరిస్థితి ఉందని, మానేరు రివర్ ఫ్రంట్‌ను పట్టించుకోకుండా గాలికొదిలేశారని, ప్రజలకు అభివృద్ధి కావాలో.. విధ్వంసం కావాలో తేల్చుకోవాలన్నారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌కు జూన్ 2తో సమయం అయిపోతుందని, ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టిడిపి కూటమి గెలిస్తే చంద్రబాబు నాయకుడు, రేవంత్ రెడ్డి కలిసి హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కుట్రలు చేసి ఆగం చేస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని , హైదరాబాద్‌ను కాపాడుకోవాలంటే కరీంనగర్‌లో ఎంపిగా ప్రజలు ఆశీర్వదించి తనను పార్లమెంటుకు పంపాలన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వమున్నా నిధులు తెచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. రాన్నున పార్లమెంటు ఎన్నికల్లో బండికి ఓటమి తప్పదని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు, మేయర్ సునీల్‌రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి. రామకృష్ణారావు, మాజీ సివిల్ సప్లైస్ సంస్థ చైర్మన్ రవీందర్‌సింగ్, మాజీ టూరిజం కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పి చైర్మన్ తుల ఉమ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, అక్బర్ హుస్సేన్, రూప్‌సింగ్ తదితరులున్నారు.

## రాజకీయాలకు అతీతంగా ఆదరించండి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఖమ్మం జిల్లా అభివృద్ధి కోసం ప్రజల గొంతుకనై పని చేస్తానని ఖమ్మం పార్ల మెంటు బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు తెలి పారు. రాజకీయాలకు అతీతంగా జిల్లా ప్రజలు స్థానికుడినైన తనను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన కోరారు. శనివారం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేవిధంగా పని చేస్తానని, రైతుబి డ్డగా అందరి సమస్యలు తెలిసిన వాడిగా తనను పార్లమెంటు సభ్యునిగా ఎన్నుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచార సందర్భంగా ఎక్కడ చూసినా సానుకూల స్పందన కనపడిందని కార్యక ర్తలు తన గెలుపు కోసం కష్ట పడుతున్నారని పార్టీ లకు అతీతంగా తనకు మద్దతు లభిస్తుందని వారం దరి రుణం తీర్చుకోవడానికి చివరి వరకు కష్టపడతా నన్నారు. జిల్లా ప్రజల వాణిని పార్లమెంటులో బలంగా వినిపిస్తానని పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవాభా వంతో పనిచేసే తనకు అవ కాశం కల్పించాలన్నారు.

**ప్రజల మనస్సులో నామ : ఎంపి వద్దిరాజు**

ఖమ్మం జిల్లా ప్రజల మనస్సులో నామ నాగేశ్వర రావు ఉన్నారని ఆయనకే తప్పక ఓటేసి పార్లమెంటు సభ్యునిగా గెలిపిస్తారని రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర తెలిపారు. పార్లమెంటుకు నామను పంపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని కాంగ్రెస్‌కు ఓటేస్తే నిష్ఫలమేనన్నారు. మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్, మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు,జెడ్పి ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, డిసిసిబి మాజీ ఛైర్మన్ కూరా కుల నాగభూషణం, పార్టీ నగర అధ్యక్షులు పగ డాల నాగరాజు, నాయకులు వీరునాయక్, తాజు ద్దీన్, తిరుమలరావు, రామ్మూర్తి తదితరులు పాల్గొ న్నారు.

## రిజర్వేషన్లను రద్దుకు బిజెపి కుట్ర

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రజాపక్షం/గంగాధర :** దేశంలో జరుగు తున్న పార్లమెంటు ఎన్నికలు కాంగ్రెస్, బిజె పికి మధ్య జరుగుతున్న ఎన్నికలు కాదని, ఈ ఎన్నికలు బిజెపికి దేశ ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగా ధర మండలం మధురానగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. భారతదేశ భవిష్యత్తును నిర్ణయించడానికి జరు గుతున్న ఎన్నికలన్నారు. బిజెపి పార్టీ అబ్ కీ బార్ 400 సీట్ల నినాదంతో ప్రచారం చేస్తూ దేశంలో అధికారంలోకి రావడా నికి ప్రయత్నం చేస్తుందని, బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే రిజర్వేషన్లను రద్దు చేయడానికి కుట్ర పన్నుతోంద న్నారు. బిజెపిని ఓడించడానికి దళితులు, బడుగు బలహీన వర్గాల ప్రజలు ముందుకు రావాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ గల్లీలో లేదు.. అటు ఢిల్లీలో లేదంటూ బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్లేనన్నారు. స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. జడ్పిటిసి పుల్కం అనురాధ నర్సయ్య, కురిక్యాల సింగల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రోమాల రమేస బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు తోట సంధ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షు రాలు మంత్రి లత, కర్ర విద్యాసాగర్‌రెడ్డి, సత్తు కనకయ్య, గునుకొండ బాబు, అట్ల శేఖర్ రెడ్డి, ముద్ద నగేష తోట మల్లా రెడ్డి, తిరుపతిరెడ్డి, వేముల భాస్కర్, సుదర్శన్ దోర్నాల శ్రీని వాస్ రెడ్డిలున్నారు.

## మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సమక్షంలో శనివారం మండలంలోని ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులకు ఆకర్షితులై అల్లాదుర్గం వార్డ్ మెంబర్ సలీం, మందాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామ్ రెడ్డి, నరసింహారెడ్డి పాటు 20 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి మంత్రి దామోదర్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బలరాం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కురుమ మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సారెడ్డి, భాస్కర్, శ్రీశైలం, జైపాల్, తుకారం, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పని వద్ద ప్రచారం



**ప్రజాపక్షం/కౌడిపల్లి** :మండ ల పరిధిలో వెల్మకన్న గ్రామ ఉపాధి హామీ కూలీల వద్ద పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు గెలిపించాలని, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉపాధి హామీ పథ కం 100 రోజుల పని కల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి హామీ రోజువారికి 200 నుండి400రూపాయలు పెంచుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ సున్నం సతీష్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుముల నర్సింహారెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, నాయకులు చంద్రం, దుర్గా గౌడ్, కౌడ శ్రీనివాస్ గుప్తా, శివాంజనేయులు, వెలుమా కన్నా మాజీ ఉపసర్పంచ్ కైత లక్ష్మణ్, పాల్గొన్నారు.

## ఎన్నికల విధులకు హాజరుకాని 35 మంది ఉద్యోగుల సస్పెన్షన్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికలు 2024 సందర్భముగా వివిధ శాఖలకు చెందిన 35 మంది ఉద్యోగులు ఎన్నికల శిక్షణ కార్యక్రమానికి ఇతర ఎన్నికల విధులకు హాజరు కాలేదని, వారికి నోటీసులు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ క్రాంతి తెలిపారు. 2024 పార్లమెంటు ఎన్నికలకు పిఓలు, ఓపిఓల ఎన్నికల శిక్షణ కు హాజరు కావాలని తాఖీదులు అందజేసినా అయినను ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వ హించిన నీటిపారుదల శాఖ ,బీసీ సంక్షేమాభివృద్ధి శాఖ, అల్ప సంఖ్యా వర్గాల శాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజనాభివృద్ధి శాఖ,శిశు సంక్షేమ శాఖ విద్యాశాఖల సిబ్బంది 35 మంది సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు జిల్లాఎన్నికలఅధికారి క్రాంతి వల్లూరు తెలిపారు.

## కాంగ్రెస్ గెలుపు ఖాయం

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాం గ్రెస్ ఎంపి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరని, అలాగే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం మండలంలోని గోపాల్‌నగర్, బచ్చన్నపేట, చిన్న రాంచర్ల గ్రామాలలో ప్ర చారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం చాలా అవసరమన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదల అభివృద్ధికి బాటలు వేశామని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఘనత కాంగ్రెస్‌కే ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణను అవమానించడమే కాకుండా రాష్ట్ర ఏర్పాటు చెల్లదన్న బీజేపిని తరిమికొట్టాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మాసపేట రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీలు మాసూద్, నల్లబోని పుష్పబాలకిషన్, అల్వాల రాధ ఎల్లయ్య, మండల మహిళ అధ్యక్షురాలు భాగ్య, పట్టణ అధ్యక్షుడు మహాత్మచారి, నాయకులు, సీనియర్ నాయకులు జంగిటి విద్యానాథ్, దిడిగె రమేష్, దాచేపల్లి నర్సింగరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలరాం గెలుపునకు కదం తొక్కిన కార్యకర్తలు



**ప్రజాపక్షం/కేసముద్రం:** మీనాపురం గ్రామంలో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుకై ప్రచారం కార్యక్రమంలో భాగంగా డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే మురళి నాయక్ పర్యటనలో భాగంగా అమీనాపురం గ్రామం నుండి ప్రజలు కార్యకర్తలు నాయకులు మహిళా మణులు బ్రహ్మరథం పట్టారు అలాగే వారి యొక్క రాకకై ఘన స్వాగతాలు పలికారు. ఈ యొక్క ప్రచార కార్యక్రమానికి 800 మంది కార్యకర్తలు నాయకులు కదిలి జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి తో కధం తొక్కారు. ఇంతటి అపూర్వమైన ఘన స్వాగతం పలికి తట్టి ఆదరణ చూపిస్తున్న అమీనాపురం గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన 200 మంది కార్యకర్తలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తకి అక్కున చేర్చుకునే గుండెల్లో పెట్టిచూసుకుంటామన్నారు. అలాగే బలరాం నాయక్ ని భారీ మెజార్టీతో గెలిపించి అలాగే రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేసిన అలాగే కోవర్టు రాజకీయాలు చేసిన గ్రూపులు కట్టిన వారి పైన కఠిన చర్యలు తప్పవని జన్నారెడ్డి, భరత్ చందర్ రెడ్డి, వారికి హెచ్చరించారు. పార్టీ క్రమశిక్షణతో మెలగాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ నాయకత్వాన్ని ఇంకా మరింత బలపరిచినందుకు పార్టీలో చేరిన కార్యకర్తలకు నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు మండల నాయకులు, గ్రామ నాయకులు, వివిధ విభాగాల నాయకులు, యూత్ నాయకులు, మహిళ మణులు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్, ఆర్ఓ ప్రావీణ్య



**ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి :** ఈ నెల 13న జరుగునున్న వరంగల్ లోక్ సభ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్, లోక్‌సభ ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య తెలిపారు. వరంగల్ కలెక్టరేట్‌లో శనివారం వరంగల్ పోలీసు కమీషనర్ అంబర్‌కిషోర్ ఝాతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి పి. ప్రావీణ్య మాట్లాడుతూ స్వేచ్ఛాయుత, ప్రశాంత పారదర్శక వాతావర ణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. జిల్లాల్లోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల లో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ స్థానానికి 1900 పోలింగ్ కేంద్రాలకు ప్రతి పోలింగ్ కేంద్రానికి మూడు ఈవిఎంల చొప్పున ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 2024 ఏప్రిల్ 26 తుధి ఓట ర్ల జాభితా ప్రకారం వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో 18,24,466 ఓటర్లు 1026 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని తెలిపారు. పార్లమెంట్ నియోజక వర్గంలో 1900 పోలింగ్ కేం ద్రాలలో దివ్యాంగులు సరైనవిధంగా ఓటు వేసేలా అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. 13న జరుగు వరంగల్ ఎస్సీ పార్లమెంట్ నియోజక వర్గ పోలింగ్‌లో సుమారు 86 85మంది పోలింగ్ సిబ్బందిని కేటాయించి మొదటి శిక్షణ, ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, చివరి ర్యాండమైజేషన్ పూర్తిచేసి నియోజకవర్గాల స్థాయిలో రెండవ దపా శిక్షణ నిర్వహించి మూడవ దశ పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బందిని కేటాయించామన్నారు. వరంగల్ లోక్‌సభ పరిధిలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను పకడ్బందీ గా అమలు చేస్తూ అన్ని నియోజకవర్గాలలో తనిఖీలు నిర్వహించి అక్రమంగా రషీదులు లేకుండ తరలిస్తున్న నగదు, బంగారం, లిక్కర్,ఇతర వస్తువులను పట్టుకున్నామని తెలిపారు. ఎన్నిలక నియామలిని ఉల్లంఘించిన 452 మందిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. సహాయ ఎన్నికల అధికారి, డిఆర్ఓ శ్రీనివాస్, జిల్లా పౌరసంబధాల అధికారి ఆయూబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ప్రధాన ఎన్నకల అధికారి వికాస్ రాజ్




**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి** :పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూ చించారు. ఈ నెల 13న జరగనున్న పోలింగ్ కో సం చేపట్టాల్సిన ఏర్పాట్లు ,పోస్టల్ బ్యాలెట్ ఓ టరు సమాచార స్లిప్పుల పంపిణి ,డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్త లు ఈవీఎం యంత్రాల తరలింపు కౌంటింగ్ ఏ ర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబందిత అధికారులతో మాట్లాడుతూ ఈసీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు,యువత ,దివ్యాంగులను పోలింగ్‌లో భాగస్వామ్యం చేసేలా ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసే సదుపాయాలను సరిచూసుకోవాలన్నారు. సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబందనలు , పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబందిత అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్ మాధురి ,డిఆర్ఓ పద్మాజా రాణి సంబందిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటెయండి

### మాజీ మంత్రి ఎర్రబెల్లి



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** గత ఆరు నెలలుగా కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు కష్టాలు పాలు అవుతున్నారని మాజీ మంత్రి, పాలకుర్తి నియోజక వర్గ మాజీ ఎంఎల్‌ఎ ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని సోమారం, గుర్తూరు, కంటాయపాలెం, మడిపల్లి గ్రామాలలోని చెరువుల వద్దకు వెళ్ళి అక్కడ పనిచేస్తున్న ఉపాధి హామి కూలీలతో పనిచేస్తూ బిఆర్ఎస్‌కే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో గత బిఆర్ఎస్ హయాంలో చెరువులు నిండి మత్తడి దూకేదని, ఇప్పుడా పరిస్థితి లేదని, పంటలు ఎండిపోయాయని, తాగునీటికి సమస్య వచ్చిందని అంతే కాకుండా కరంటు కోతలు మొదలయ్యాయన్నారు. ఆరు నెలల్లోనే ఎంతో మార్పు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటీసీ మంగలపల్లి శ్రీనివాస్, ఎంపిపి తూర్పాటి చిన్న అంజయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఆయా గ్రామాల నాయకులు, పార్టీ శ్రేణులు, పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాసమస్యలు పరిష్కారం



**ప్రజాపక్షం/గజ్వేల్ :**కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కాగా, సిఎం రేవంత్ రెడ్డి చక్కదిద్ది గాడిలో పెడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా పార్టీ నేతలతో కలిసి ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాలుగు నెలల వ్యవదిలోనే రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ సర్కార్ ను విమర్శించడమే లక్ష్యంగా మోడీ, కేసీఆర్ ముందుకెళ్తున్నట్లు తెలిపారు. అయితే రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోని వీరిద్దరూ కేవలం అధికారకాంక్షతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నిజాలు బయటకు రాకుండా చేస్తున్నట్లు విమర్శించారు. కేంద్రంలోని ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ విక్రయించి ఆదాని, అంబానీలకు దోచిపెట్టగా, ఇక్కడి కెసిఆర్ తన కుటుంబానికి పేద ప్రజల సొమ్మును ధారాదత్తం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే లిక్కర్ కుంభకోణంలో కవిత జైలు జీవితం అనుభవిస్తున్నప్పటికీ కెసిఆర్ లో ఎలాంటి మార్పు రాలేదని, ఇంకా రేవంత్ సర్కార్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. అయితే ఎన్నికల అనంతరం కాళేశ్వరం అక్రమాలు, ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ తదితర కుంభకోణాల నివేదికలు బహిర్గతమై కేసీఆర్ తో పాటు సహచర మాజీ మంత్రులు సైతం జైలు ఊచలు లెక్కించనున్నట్లు చెప్పారు. అమరుల త్యాగాల పునాదులపై గద్దెనెక్కిన కేసీఆర్ పదేళ్ల పాటు ఇక్కడి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేయగా, నిలదీసిన ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసినట్లు ఆరోపించారు. అయితే ఇందుకు ఆయన తగిన మూల్యం చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తుండగా, ఆగస్టు 15వ తేదీలోగా రూ రెండు లక్షల పంట రుణమాఫీ వర్తింపజేసి రైతుల ఆదరాభిమానాలు చూరగొనున్నట్లు పేర్కొన్నారు. మంచి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని, కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వివరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, మాజీ కోఆప్షన్ సభ్యులు షరీఫ్, నాయకులు కన్నా యాదవ్, ప్రేమానందం, శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీను, మొనగారి రాజు, నక్క రేగొండ గౌడ్, రాములు గౌడ్, నేత నాగరాజు, ప్రేం కుమార్, జగ్గయ్యగారి శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు అడిగే హక్కులేదు





**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఇండియా నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఎంపిగా పోటీ చేస్తున్న కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్ కోరారు. కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ.. హన్మకొండలోని హనుమాన్ నగర్‌లో ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలలో పోలింగ్ ఈవిఎంలలో సీరియల్ నెంబర్ 2పై నొక్కి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సిరబోయిన పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు. ఐనవోలు మండలంలో సిపిఐ ప్రచారం జిల్లాలోని ఐనవోలు మండలం వనమాల కనపర్తిలో, వెంకటాపూర్‌లో కడియం కావ్య గెలుపు కోరుతూ సిపిఐ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టంలోని హామీలను నెరవేర్చని బీజేపికి తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు. వామపక్ష పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, రాసమల్ల దీనా,బండ్లోజు రాజమణి,కొట్టె వెంకటేష్,ధర్మసాగర్ మండల కార్యదర్శి రాసమల్ల కుమార్, రజిత, రాజు పాల్గొన్నారు.

**దామెర మండలంలో సీపీఐ ప్రచారం :** ఇండియా నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా వరంగల్ ఎంపీగా పోటీ చేస్తున్న కడియం కావ్యను భారీ మెజారిటితో గెలిపించాలని కోరుతూ దామెర మండలంలో శనివారం సీపీఐ ప్రచారం నిర్వహించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. సీపీఐ మండల కార్యదర్శి అంబి సాంబయ్య,సహాయ కార్యదర్శి ఎడ్ల మంజుల, నా యకులు గుడికందుల శివకుమార్,కృష్ణ యాదవ్, చంద్రయ్య, రమేష్, సరోజన,స్వరూప, కోమల తదితరులు పాల్గొన్నారు.

### ఎంఎల్‌ఎ యశస్వినీ రెడ్డి

**తొర్రూరు రూరల్ :**వరంగల్ కాంగ్రెస్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్వినీరెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గంలోని తొర్రూరు మండలంలోని వెలికట్టె, టక్యా తండా, బొజ్యా తండా, పెద్ద మంగ్యా తండాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ప్ర జలకు చేసింది ఏమీలేదని, ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలంటే ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్‌కు అత్యధిక మెజార్టీ వచ్చే విధం గా మనమందరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మండల, వివిద గ్రామాల నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, పాల్గొన్నారు.

## మతోన్మాద బిజెపిని ఓడించాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** మతోన్మాద బిజెపిని ఓడించి ఇండియా కూటమి అయిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని సిపిఎం పట్టణ కమిటి ఆధ్వర్యంలో శనివారం మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ ఈ పది సంవత్సరాల కాలంఓల ప్రజల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. నిరుద్యోగం దేశంలో విపరీతంగా పెరిగిందనిన్నారు. విద్యా, వైద్యం, సామాన్య ప్రజలకు అందుబాటులో లేదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలలు విపరీతంగా పెం చిందన్నారు. పెట్రోల్, డిజిల్ రేట్లు రోజు రోజుకు పెరుగుతున్నాయన్నా రు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను కుట్రలతో కుయుక్తుల తో బిజెపి పార్టీ కూల్చివేస్తుందన్నారు. కార్మికుల హక్కులను కాలరాసిన నా లుగు లేబర్ కోట్లుగా కుదించి యాజమాన్యాలకు మేలు చేసే విధంగా చేసిందన్నారు. ప్రశ్నించే వారిని కేసుల్లో ఇరికించి జైళ్లలో కుక్కుతున్నారన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్లతోటి అవినీతిని చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించి భారతీయ జనతాపార్టీ అవినీతిలో కూరకపోయిందన్నారు. ఈసారి 400 సీట్లు ఇ స్తే భారత రాజ్యాంగాన్ని మార్చేస్తామని బహిరంగంగా మాట్లాడుతున్నారన్నా రు. సిపిఎం నాయకులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, హ న్మకొండ శ్రీధర్, గడ్డమీద బాలకృష్ణ, కందికొండ రాజు, మండల అశోక్, హ న్మకొండ సంజీవ, బుర్రి ఆంజనేయులు, సతీష్, రమేష్, ఫరీదా, విజయ, అని ల్, జగన్నాధం, కార్తీక్, నాగమణి, స్వప్న, గోపి, లక్ష్మీ నారాయణ, లక్ష్మీ , రజిత, వెంకన్న, విలియం, కేరీ, శివ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవుళ్ల పేరుతో బిజెపి పబ్బం



**ప్రజాపక్షం/మొగుళ్ళపల్లి :** కుల మతాలు దేవుళ్ళ పే రుతో ప్రజలను మరోసారి మోసం చేయడం కోసం బి జెపి ప్రజలపై కపట ప్రేమ చూపుతోందని, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పులియల గాంధీ ప్రజలను కోరారు. శనివారం మొగుళ్లపల్లి మండలంలోని గ్రామాలలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటేసి గెలిపిస్తే తప్పక గెలిపించాలని అన్నారు. పదేళ్ల మోదీ పాలనలో ధరలు పెంచి బడుగు బలహీన పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టినట్లు గాంధీ చెప్పారు. దేవుడి పేరుతో మతాల మధ్య చిచ్చు పెడుతూ, పబ్బం గడిపే బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపికి గుణపాఠం తప్పదు

**ప్రజాపక్షం/ జనగామ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13న జరిగే పోలింగ్ లో భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డికి అత్యధిక ఓట్లు వేసి జనగామ నుండి భారీ మెజార్టీలో గెలిపించాలని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివా రం జిల్లా పార్టీ కార్యాలయం నుండి జనగామ చౌ రస్తా వరకు భారీ వాహన ర్యాలీ నిర్వయించారు. అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పరాభవం తప్పదన్నారు. ప్రధాని మోదీ దేశ సంపదను అపర కుబేరులకు దోచిపెట్టారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేకపోగా రైతులు, కార్మికులు, కర్షకులకు వ్యతిరేక చట్టాలు చేసి వారిని రోడ్డున పడేశారన్నారు. దేశంలో ఎన్నడు లేనంతగా ధరలు పెరిగాయని, ప్రభుత్వ రంగ సంస్థల్ని పూర్తిగా దివాల తీయించి అదాని, అంబానీలకు కట్టబెట్టారన్నారు. ఇప్పటి వరకు జరిగి పోలింగ్ సరళి చూ స్తే ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమైందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హ రీష్‌రావు సైతం జైలుకు వెళ్లడం ఖాయమని, వారి బండారం కూడా బయట పడుతుందన్నారు. ఎ న్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి పూర్తి స్థా యిలో అమలు చేయడం జరుగుతుందని, రైతు బంధు సహాయం పూర్తిగా అందిందన్నారు. పదేండ్లు దోచుకున్నది చాలదన్నట్లు బిడ్డ జైల్లో ఉన్న దుఃఖం కూడా లేకుండా ప్రజల్ని రెచ్చగొట్టేందుకు తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.

### దొంగ ఓట్లు నిరూపిస్తా.. రాజీనామ చేస్తావా...

దొంగ ఓట్లు లేవని చెబుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డికి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సవాల్ విసిరారు. దొం గ ఓట్లు నిరూపిస్తా పదవికి రాజీనామా చేస్తావో తేల్చుకోమన్నారు. దొంగ ఓట్లు నిరూపిస్తే పల్లా రాజీనామ చేయాలి..నిరూపించకుంటే తాను శా శ్వతంగా రాజకీయాల నుండి తప్పుకుంటాన్నారు. ఇక తానే 25 కోట్ల రూపాయల నిధులు తెచ్చానని చెబుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఒక్కసారి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి చూసుకోవాలని ఎప్పుడు జీవో ఇచ్చింది..డబ్బులు ఎప్పుడు రిలీజ్ అయ్యాయన్నది తెలుస్తుందన్నారు. ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాధంతోనే తాను అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. ఆయన అత్త, అక్కడ ఆస్తుల్ని గుంజుకోలేదని, పేదల ప్లాట్లు అక్రమించలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, బిడికె ఇందిర, బనుక శివరాజ్ యాదవ్, మేడ శ్రీనివాస్, పజ్జూరి జయహరి, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీలపై దూసుకెళ్లిన లారీ

### అక్కడికక్కడే ఇద్దరు మృతి

### ఇద్దరికి తీవ్రగాయాలు ఆసుపత్రికి తరలింపు





**ప్రజాపక్షం / జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి పరకాల 353 జాతీయ రహదారిపై మంజూర్ నగర్ ఏరియా ఆసుపత్రి ముందు ఉన్న బస్టాండ్ వద్ద బస్సుకోసం వేచియున్న వలస కూలీలపై టిఎస్ 25 టి 1314 గల లారీదూసుకెళ్లి ఇద్దరు మృతి చెందగా మరో ఇద్దకి తీవ్రగాయాలు జరిగిన సంఘటన ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓటు వేయడానికి తమ స్వంత గ్రామాలకు వెల్లాడానికి ఓపెన్ కాస్ట్‌లో ఎస్‌విఎస్ కంపెనిలో పనిచేసే కూలీలు బస్సు కోసం వేచియున్నారు. అంతలోనే విధి వింతనాటకం ఆడింది. వలస కూలీలపై ఇసుక లోడుతో భూపాలపల్లి పరకాల వైపు వెళ్లుతున్న టిప్పర్ లారీ అధుపు తప్పి వారిపైకి దూసుకెల్లింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు సతీష్,ఊరు తెలియదు సాయి నిడగల్లు మరో ఇద్దరు కాళ్లు విరిగి తీవ్రగాయాలు కాగా హస్పత్రికి తరలించారు. ఈ ఘటన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెల్లితే భూపాలపల్లి ఏరియలోని కెటికె ఓ సి3లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వలసకూలీలు 13న జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వారి స్వగ్రామాలకు బయ లుదేరారు. మంజూ ర్ నగర్‌లో ఉన్న బస్టాఫ్ వద్ద వారు బస్సుకోసం వేచి చూస్తున్న క్రమంలో అధుపు తప్పి లారీ అక్కడ వలసకూలీలపై దూసుకెల్లింది. వెంటనే విషయం తెలుసుకున్న పోలీసులు లారీ కింద చక్రాల మద్యలో ఇరుక్కున్న ఆ ద్దరిని సహాయక చర్యలు చేపట్టి బయటికి తీశారు. అప్పటికె వారు అయి చనిపోయారు. తీవ్రగాయాలు అయిన వారిని 108 సహాయంతో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100 పడకల హస్పటల్‌కు తరలించారు.ఈ ఘోరప్రమాదాన్ని చూసి స్థానికులు అందరు బయా భ్రాంతులకు గురైయ్యారు.కొన్ని నిమిశాల క్రితం తమతో ఉన్న వ్యక్తులు చనిపోవంతో వారితో ఉన్న సహచరు లు తీవ్ర మనోవేదనకు గురైనారు. మేము అందరం కలిసి బస్టాప్‌లో బస్సుకోసం చూస్తున్న తరుణంలో లారీ వచ్చి వారిపై దూసుకపోవడంతో మావాళ్లు చనిపోయారని మేము తప్పించుకోని బయటపడ్డామని విలపిస్తు తెలిపారు.

## ఇందిరమ్మ పాలనలోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** మెదక్ జిల్లాలో గిరిజనులు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందిరంటే అది కేవలం ఇందిరమ్మ పాలన జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలోని వ్యాపారస్తుల ఉపాధి హామీ కూలీలు ఐకెపి సెంటర్లు వద్ద కు వెళ్లి నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల కాలంలో బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కేంద్రం రాష్ట్రంలో అభివృద్ధిలో శూన్యం అని చేసింది ఏమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. మెదక్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరు నీలం మధు ముదిరాజ్ కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్, అశోక్ గౌడ్, శివ ప్రసాద్ గౌడ్, మహేష్ గౌడ్, మాణిక్యం గౌడ్, నాగభూషణం గౌడ్, రవి గౌడ్, నవీన్, యాదగిరి, ఆంజనేయులు, పుండరీకం, యాద గౌడ్, రాజు గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, కృష్ణ గౌడ్, చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌ను అభివృద్ధిలో నిలుపుతాం



**ప్రజా పక్షం / ఇచ్చోడ :** పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా ఇంఛార్జీ మంత్రి సీతక్క అన్నారు. ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతామని స్పష్టం చేశారు. శనివారం ఇచ్చోడ మండలం లోని బోరిగామ గ్రామంలో ఆదిలాబాద్ ఎంపీ ఆత్రం సుగుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. జిల్లాలో నల్లరేగడి భూములకు సాగు నీరు లేక బీడుగా ఉన్నాయని, గత బీఆర్ఎస్ పాలనలో అదిలా బాద్ జిల్లాకు పూర్తిగా అన్యాయం జరిగిందని మండిపడ్డారు. బోథ్ నియోజక వర్గంలోని కుప్టి ప్రాజెక్టును నిర్మించి రైతులకు సాగు నీరం దిస్తామని, ప్రతి నియోజక వర్గానికి మూడు వేలన్నర ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఇంఛార్జీ ఆడె గజెందర్, ఏఐసీసీ సభ్యులు నరేశ్ జాధవ్, నారాయణ రెడ్డి, మైమూద్ ఖాన్, కుంట ప్రవీణ్ రెడ్డి, రమణ రెడ్డి అసిఫ్ ఖాన్, మాదవ్‌రావ్, దౌలత్‌రావ్,ఆడె సునీల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుతోనే దేశ భవిత



**ప్రజాపక్షం/కాసిపేట :** ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని దేశ పాలకులను ఎన్నుకోవాలని బెల్లంపల్లి ఎసిపి రవి కుమార్ అన్నారు. శనివారం కాసిపేట మండలంలో పోలీస్, కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రజల్లో భద్రత భావం కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. విలువైన ఓటు హక్కును ప్రలోభాలకు లోబడి దుర్వినియోగం చేస్తే భవిష్యత్ తరాల యువతకు భవితవ్యం కరువు అవుతుందని అన్నారు. మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి, కాసిపేటలో పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

## రక్షణతో కూడిన ఉత్పత్తే సింగరేణి లక్ష్యం



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం అన్నారు. శనివారం మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఏరియా జనరల్ మేనేజర్ బి. సంజీవరెడ్డి లు శ్రీరాంపూర్ ఉపరితల గనిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపరితల గని క్వారీ, వ్యూ పాయింట్, పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. గని అధికారులు, సిఆర్ఆర్, జివిఆర్ ఓబి కాంట్రాక్టు కంపెనీ ప్రతినిధులతో చైర్మన్ ఓబి తొలగింపు, బొగ్గు ఉత్పత్తుల కోసం చర్చించారు. ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్‌కు 2024/25 ఆర్థిక సంవత్సరం నిర్దేశించిన ఓబి, బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలను సాధించాలని, ఉపరితల గనులలో ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారు తమ రోజువారి ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ఉపరితల గని విస్తీర్ణం కొరకు 162.45 హెక్టార్ల అటవీ భూమిని స్వాధీన ప్రక్రియను వేగవంతం చేసివిస్తరించాలని సూచించారు. ఎస్ఓటు జిఎం పురుషోత్తమ రెడ్డి, శ్రీరాంపూర్ గని ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, గని ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్, సర్వే అధికారి సంపత్ పాల్గొన్నారు.

## జెఎన్‌టియులో ముగిసిన పరీక్షలు



**ప్రజాపక్షం/ రామగిరి :** మంథని జేఎన్టీయూలో గత ఐదు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్రఇంజనీరింగ్ అగ్రికల్చర్, ఫార్మసీ, (ఈ ఏపీ సెట్ )ప్రవేశపరీక్షలు శనివారంతో ప్రశాంతంగా ముగిశాయి. జెఎన్టియులో శనివారం పరీక్షల్లో 95మంది విద్యార్థులకు గాను94 మంది విద్యార్థులు హాజరైనారని,గత మూడు రోజుల పాటు జరిగిన ఇంజనీరింగ్‌లో విభాగంలో 540 మంది విద్యార్థులకు గాను 89% శాతంతో483 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు కళాశాల ప్రిన్సిపల్ చెరుకు శ్రీధర్ రెడ్డి తెలిపారు. అలాగే రెండు రోజులుగా జరిగిన అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో 285 మంది గాను 98 శాతంతో 275 మంది విద్యార్థులుహాజరైనారు. ఐదు రోజులపాటు పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా రామగిరి ఎస్సై సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం



**ప్రజాపక్షం/దిల్వార్పూర్:** అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా వరి ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని శనివారం రోజు జిల్లా కలెక్టర్ అశీష్ సంగ్వాన్ అన్నారు. మండలంలో దిలావర్పూర్,గుండంపల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూకం వేసిన వరి ధాన్యన్ని వెంటనే రైస్ మిల్లకు పంపలన్నారు.అలాగే ఎన్నికల ఏర్పాట్లను పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

## చందుర్తిలో ఫ్లాగ్ మార్చ్



**ప్రజాపక్షం/చందుర్తి:** ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వేములవాడ డి.ఎస్.పి నాగేంద్రచారి అన్నారు. కేంద్ర సాయుధ బలగాలతో శనివారం చందుర్తి మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. ఓటర్లు ఎలాంటి ప్రభావాలకు లోనవ్వకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై శ్రీకాంత్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కళాకారులచే అవగాహన



**ప్రజాపక్షం / ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద శనివారం కళాకారుల బృందం ఓటు హక్కుపై అవగాహన నిర్వహించారు. జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి భీం కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులచే ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. బిఎల్‌వో బేర మరియా, గంగ జమున, రాజేశ్వరీ, కళాకారులు పలిగిరి రాజేందర్, మహిపాల్, మల్లిక్ తేజ, ప్రవీణ్, అశోక్, రమేష్, ప్రకాష్, పోచయ్య, రాజ్ కుమార్, రాజేశ్వరీ, రమ్య పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి జీవన్‌రెడ్డి



**ప్రజాపక్షం / జగిత్యాల రూరల్ :** అభివృద్ధి అయినా సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్‌రెడ్డి శనివారం అన్నారు. అంతర్గాం వడ్డెర కాలనీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మహిళలు, యువకులు, వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఓటువేయాలని జీవన్‌రెడ్డి అభ్యర్థించారు. స్థానికులతో జీవన్‌రెడ్డీ మాట్లాడుతూ కరీంనగర్లో పోటీ చేయాలనీ పార్టీ ఆదేశించినా రాజకీయ జన్మనిచ్చిన జగిత్యాల ప్రజలకు సేవ చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ నుండి పోటీ చేస్తున్నానని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది.అభివృద్ధిచేయాలనే సంకల్పం ఉందని న్నారు. దసరాలోగా అంతర్గాం హనుమాన్ ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు మంజూరు చేయిస్తా అని హామీ ఇచ్చారు. ఒడ్డేర కాలనీలోని సీతారాముల ఆలయానికి 50 లక్షలు మంజూరు చేసిన, సీతారాముల ఆలయానికి 20లక్షలతో సీసీ రోడ్డు వేయించిన, ఇల్లు లేని వారికి ఇళ్లు కట్టించే బాధ్యత నాది అని జీవన్‌రెడ్డి భరోసా నిచ్చారు. బై పాస్ రోడ్డు వేసి, అంతర్గాం అభివృద్ధికి కృషి చేసిన అని గుర్తు చేశారు. జితేందర్‌రావు అంతర్గాంలో సబ్‌స్టేషన్ కావాలంటే ఏర్పాటు చేసినం, గీతా కార్మికులకు ఉపాధి కల్పించేందుకు ఈత వనం పెట్టించిన ఘనత జితేందర్‌రావుది అన్నారు. జగిత్యాల మండల కాంగ్రెస్ నాయకులు, అంతర్గాం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజా సేవకుడు..జీవన్‌రెడ్డి'



**ప్రజాపక్షం / కోరుట్ల :** నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి మద్దతుగా కోరుట్ల పట్టణం సిపిఐ ఆధ్వర్యంలో జీవన్ రెడ్డిని గెలిపించాలని సిపిఐ జిల్లా నాయకులు చెన్న విశ్వనాథం ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. గాంధీ రోడ్ నుండి కూరగాయల మార్కెట్ వరకు ప్రచారం నిర్వహించారు. జీవన్ రెడ్డి ప్రజా సేవకుడు అని, స్వార్థం లేని నాయకుడు అని, ఆయనను గెలిపించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సుతారి రాములు, ఎన్నం రాధా, అందె రామయ్య, గణేష్, కొక్కుల గంగాధర్, ఎం.డి. రహీం, ఎండి మౌలానా తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు వేస్తే బిజెపికి వేసినట్టే



ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్

**ప్రజాపక్షం/ జైనూర్:** మతోన్మాదాన్ని ప్రోత్సహించే బిజెపిని ఓడించాలని, బిఆర్ఎస్‌కు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. శనివారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణకు హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ, కెసిఆర్ ఒక్కేటనని, పొరపాటున బిఆర్ఎస్‌కి ఓటు వేసిన అది బిజెపికే వెళ్తుందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో బిజెపి సాగిస్తున్న ఎన్నికల ప్రచారం బాహాటంగానే మతం ప్రాతిపదికన ఓట్లు అడుగుతోందని, బిజెపి నిసిగ్గుగా ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. రాముడి ఆలయ అంశాన్ని ఎన్నికల అంశంగా మార్చి ఓట్లు అడగటం అప్రజాస్వామికమని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని వారు అన్నారు. బిజెపి పార్టీ ఓట్లను సంపాదించడం కోసం కుల, మత భావాలను రెచ్చగొట్టరాదన్నారు. మసీదులు, చర్చీలు, ఆలయాలు, ఇతర ఆరాధన స్థలాలను ఎన్నికల ప్రచారాలకు వేదికలుగా ఉపయోగించరాదన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి ఇండియా కూటమి అభ్యర్థి ఆత్రం సుగుణక్కను అధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

## పెద్దపల్లి జిల్లాలో 840 పోలింగ్ కేంద్రాలు

రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా,అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, జి.వి. శ్యామ్‌ప్రసాద్‌లాల్ లతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లో 260 పోలింగ్ కేంద్రాలకు 306పోలింగ్ బృందాలు,మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లో 290 పోలింగ్ కేంద్రాలకు 339 పోలింగ్ బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్ బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు .రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక సమస్యాత్మక లోకేషన్ కు ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 47 సమస్యాత్మక లోకేషన్ లకు 57 మంది మైక్రో అబ్జర్వర్లను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 16 సమస్యాత్మక లోకేషన్ లకు 20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామన్నారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్కు జగిత్యాలకలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్లైన్లో ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్త ఆధ్వర్యంలో కేటాయించారు.రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డి.ఈ.ఓ. మాధవి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్,డి.టి. ప్రవీణ్,ఈ.డి.ఎం.కవిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతం నమోదు తప్పనిసరి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** ఈ నెల 13వ తేదీన లోక్ సభ ఎన్నికల ఓటింగ్ శాతాన్ని ఎప్పటికప్పుడు పకడ్బందీగా నమోదు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల, వేములవాడ, ఏఆర్ఓలు, ఎన్నికల నోడల్ ఆఫీసర్స్, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఓటింగ్ శాతం నమోదు పై శనివారం వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడారు. టెక్నాలజీని వాడుకొని ఎన్నికల పోలింగ్ శాతాన్ని నిర్దేశించిన సమయం ప్రకారం నమోదు చేయాలని సూచించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఉదయం, రాత్రి వేళలో ఉండేలా చూసుకోవాలని, ఇంటర్నెట్, ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఇక్కడ అదనపు కలెక్టర్లు పూజారి గౌతమి, ఖీమ్యా నాయక్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, నోడల్ ఆఫీసర్ రఫీ, సీపీఓ శ్రీనివాసాచారి, ఏఓ రాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి'

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** పార్లమెంట్ ఎన్నికల విదులను నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొనబోయే నిర్మల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని అధికారులకు అవగహన సమావేశం నిర్వహించారు.అధికారులకు ఎన్నికల్లో పాటించవలసిన నియమ నిబందనల పై అవగహన కల్పించారు.పోలింగ్ కు ఒకరోజు ముందు ఉదయం సకాలంలో ఈవీఎం పంపిణీ కేంద్రానికి వచ్చి అన్ని రకాల ప్రక్రియలు పూర్తిచేసి మద్యాహ్న సమయానికల్లా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరాలని ఆదేశించారు.పోలింగ్ జరిగే సమయంలో నిర్ధేశించిన డేటా ఎంట్రీ యాప్‌లో సమయానికి పోలింగ్ శాతానికి సంబందించిన వివరాలను పంపవల్సిందిగా ఆదేశించారు. పోలింగ్ జరుగుతున్న సమయంలో ఈవీఎం యంత్రాలలో ఏవైనా సంకేతిక సమస్యలు తలెత్తి పోలింగ్ నిలచిపోతే పోలింగ్‌ను తిరిగి త్వరితగతిన ప్రారంభించేందుకు అన్ని చర్యలు చేపటాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా నిర్వహించే అన్ని రకాల రిజిస్టర్లు,ఫారాలు నింపుటపై అవగహన కల్పించారు.రిజిస్టర్లు,ఫారలు నింపే క్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు.పోలింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి గానీ,ఓటర్లకు గానీ అనారోగ్య సమస్యలు ఏర్పడితే అత్యవసర వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల సమీపంలో రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆహార పదార్థాలు,త్రాగునీరు,మజ్జిగ వంటివి పంపిణీ చేయకుండా చూడాలని ఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటును పర్యవేకించాలని తెలిపారు.అనంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం మాస్టర్ ట్రైనర్లు ఎన్నికలపై సిబ్బందికి ఎన్నికల విధులపై అవగహన కల్పించారు.ఈ సమావేశంలో ఆర్డీవో రత్న కళ్యాణి,మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్,సెక్టార్ అధికారులు,రూట్ అధికారులు, ఎంపీడీవోలు, రెవెన్యూ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి



పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**ప్రజాపక్షం/పెద్దపల్లిప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధుల నిర్వహించాలని పోలీసు కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ మే 13న జరగనున్న పోలింగ్‌నకు సర్వం సిద్ధమైందన్నారు. ఈవీఎం ల తరలింపు, పోలింగ్ కేంద్రాల వద, తిరిగి ఈవీఎం లు స్ట్రాంగ్ రూమ్ కి చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశనం చేశారు.పెద్దపల్లి పట్టణం రంగంపల్లిలోని పద్మ గార్డెన్ హాలులో సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, విధులు, మొబైల్ పార్టీలు, పోలింగ్ సమయం, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల విధులలో అలసత్వం చూపరాదని, ఎన్నికల నిర్వహణ ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని సూచించారు. ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రూట్ మొబైలు అధికారులు టి ఆర్ సి సెంటర్ నుండి ఈవీఎం లు తీసుకున్న నుండి పోలింగ్ స్టేషన్ కు వెళ్ళే వరకు, పోలింగ్ అనంతరం తిరిగి డి ఆర్ సిసెంటర్ కు చేరేవరకు ఎట్టి పరిస్తితులల్లోనూ ఈవీఎం లను వదిలి వెళ్లరాదన్నారు.పోలింగ్ స్టేషన్ల వద్ద 100 మీటర్ల పరిధిలో గూమి కూడకుండా చూడాలన్నారు. ప్రజలు క్రమబద్ధీకరణతో క్యూలైన్లను పాటిస్తూ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చూడాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది వద్ద తాము నిర్వహించే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చే ఉన్నతాధికారుల మొబైల్ నెంబర్లను ముందుగానే తీసుకోవాలని సూచించారు. రూట్ మొబైల్స్ నందు సిబ్బంది రిసెప్షన్ సెంటర్ కు వచ్చేంతవరకు అప్రమత్తంగా ఉంటూ తమ విధులను పూర్తిగా నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు చుట్టూ ఉన్న పరిసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ఏదైనా సమస్య ఉందని సమాచారం వచ్చిన వెంటనే దగ్గర లో ఉన్న రూట్ మొబైల్ సిబ్బంది స్పందించి సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలి.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేయాలని తెలియజేశారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని తెలిపారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు. ఈ సమావేశంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి జాడి నరసింహులు, సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.


**Format C-1**

(For Candidate to publish in news Papers, TV)

**DECLARATION ABOUT CRIMINAL CASES**

(As per the Judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of the Candidate : **MOUTAM SAMPATH**
**S/o Ramulu**, Age: 34 Years,
Resident of H.No: 8-133,
Kamalapur Village and Mandal of
Hanamkonda District (Warangal Urban District)T.S

Name of the Political Party : **INDEPENDENT**

Name of the Election : **HOUSE OF PEOPLE (LOK SABHA)**

Name of the Constituency : **7-MALKAJIGIRI LOK SABHA CONSTITUENCY**

I, **MOUTAM SAMPATH** , a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No | Name of court | Case No. and Dated | Status of cases | Section(s) of Acts concerned and brief Description of offence |
|---|---|---|---|---|
| 1 | 2nd Addl.J.M.FC at Huzurabad | CC No: 407/2021 2nd Addl.JMFC Huzurabad In Cr.No: 2/2021 P.S.Veenavanka | Trail | U/s290,323,505,324,427 r/w 34 IPC Illegally trespassed into victims and beat him and threatened him with dire consequence |

**(B) Details about the cases of conviction for criminal offences**

| Sl.No: | Name of Court &date(s) of order(s) | Description of offence(s) and Punishment Imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | No Applicable |

## హిందుత్వ ఎజెండాతో
# లౌకికవాదానికి తూట్లు

### దేశానికి ప్రమాదకారి బిజెపి

### సిపిఐ రాష్ట్రకార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం (పాల్వంచ) :** సిపిఐ, సిపిఎం, టిజేఎస్ బలపరిచిన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు ప్రజలను కోరారు. మిత్రపక్షాల అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పాల్వంచ పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో కూనంనేని మాట్లాడుతూ హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతున్న మోదీ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దేశసంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రజలను నయవంచనకు గురిచేశారన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, తద్వారా ప్రజలకు మంచిపాలన అందుతుందన్నారు. పదేళ్ల పాటు కెసిఆర్ ప్రజలకు పిట్ట కథలు చెప్పి కాలం వెల్లదీశారని, ఆయన పాలనపై విసుగు చెందిన ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారన్నారు. వేల కోట్లు దోచుకుని దాచుకున్నారని, వాటి ద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో కెసిఆర్ ఇప్పుడు రోడ్లు పట్టుకుని తిరుగుతున్నాడని, మంత్రులకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వని ఆయన ఇప్పుడు వీధుల్లో ఫొటోలు దిగేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ఎద్దేవా చేశారు. మోదీ, కెసిఆర్ ఒక్కటే అని ఆ పార్టీలకు ఓట్లు వేయడం ద్వారా మన ముందు తరాల భవిష్యత్‌ను మనమే కాలరాసినట్లు అవుతుందని చెప్పారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, టిజెఎస్ నాయకులతో పాటు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బిజెపి ఓటమితోనే దేశానికి రక్ష

### సిపిఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ఇండియా కూటమి బలపరిచిన వరంగల్ ఎంపిఅభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను గెలిపించి పార్లమెంటుకు పంపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓటమితోనే దేశానికి రక్షణన్నారు. దేశంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర జరుగుతుందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వరంగసంస్థలను ఆదాని, అంబానీలకు దోచిపెడుతున్నాడని మండిపడ్డారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే ప్రభుత్వరంగ సంస్థలను మళ్లీ పునర్నిర్మించుకునే అవకాశం ఉంటుందన్నారు. మతతత్వ విధానాలతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ మత రాజకీయాలు చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ఓటుతో గద్దె దించాలన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియం కావ్యకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని రాజ్‌కుమార్ ప్రజలను కోరారు.

### మండే ఎండల్లో కదలిన ఎర్రసైన్యం

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎర్రటి ఎండలో సైతం ఎర్రజెండాలతో సిపిఐ దండు కదిలింది. ఎర్ర చెరువులో వేసుకున్న గుడిసె వాసులు సుమారు 1500 మంది ఎర్రజెండాలతో భారీ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్‌కు తరలివచ్చారు. ర్యాలీతో పట్టణమంతా ఎరుపు రంగుతో నిండిపోయింది. ర్యాలీలో సిపిఐ కార్యకర్తలు ఎర్రజెండాలతోప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు కొరిమి సుగుణ, గురుజపల్లి సుధాకర్ రెడ్డి, క్యాథరాజు సతీష్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసెఫ్ తో పాటు రెండు వేల మంది ర్యాలీగా తరలి వెళ్లారు.

# ఇండియా కూటమితోనే రాజ్యాంగ పరిరక్షణ

### సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణకు పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం జిల్లాకేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో ఎస్‌కెఎం జిల్లా కన్వీనర్లు దొడ్డ వెంకటయ్య, మందారి డేవిడ్‌కుమార్, దండా వెంకట్‌రెడ్డి, ఎస్‌కె సయ్యద్‌ల అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పశ్య పద్మ పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ బిజెపి పాలనలో దేశంలో అసమానతలు పెరిగాయన్నారు. ఒక్క శాతం ఉన్న కోటీశ్వరుల చేతుల్లో దేశసంపద 40.5 శాతం పేరుకుపోయిందని, 50శాతం ఉన్న పేద ప్రజల వద్ద కేవలం 3శాతం సంపద ఉందన్నారు. ఎన్‌డిఎ పాలనలో నిరుద్యోగుల సమస్య, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతు కార్మిక, మహిళ, పేద ప్రజల వ్యతిరేక ఆర్థిక విధానాలను బిజెపి ప్రభుత్వం అవలంభిస్తుందన్నారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టి ప్రజలను నయవంచనకు గురిచేశారని, హిందుత్వ ఎజెండాతో ముందుకు సాగుతున్న మోదీ విధానాలు దేశానికి ప్రమాదమన్నారు. నరేంద్రమోదీ దేశానికి మరోసారి ప్రధాని అయితే మత కుమ్ములాటలు జరుగుతాయన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని, తద్వారా ప్రజలకు మంచిపాలన అందుతుందన్నారు. మతోన్మాద బిజెపి అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రైతులు పండించే పంటలకు మద్దతు ధర గ్యారంటీ చట్టం తేస్తామని, రైతు రుణమాఫీ చేస్తామన్న హామీలు రైతులకు ఉత్తేజాన్ని ఇచ్చాయన్నారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో రైతు సంఘం కౌలు రైతుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మూరగుండ్ల లక్ష్మయ్య, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్, ఎఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు కోటయ్య, సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు ఎర్ర అఖిల్‌కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, నాయకులు బచ్చలకూర రామచరణ్, కూనుకుంట్ల సైదులు, వెల్పుల వెంకన్న, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# 'కారు' పాత ఇనుప కొట్టుకే

### కాంగ్రెస్‌పై గోబెల్స్ ప్రచారం
### బిజెపి, బిఆర్ఎస్ వేరు కాదు
### మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/ఖమ్మం :** ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ మిగలదని, కారు ఇక పాత ఇనుప కొట్టుకేనని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బిఆర్ఎస్‌కు ఖమ్మం సహా ఎక్కడ డిపాజిట్లు రావని డిపాజిట్లు రాని పార్టీ కేంద్రంలో మంత్రి అవుతారంటూ ప్రచారం చేయ డం ద్వారా ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. శనివారం ఖమ్మం కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ పదేళ్ల పాటు రాష్ట్రాన్ని బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ కుటుంబం దోచుకుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై కోట్లాది రూపాయలు దోచుకున్న కెసిఆర్ మిషన్ భగీరథకు రూ.39వేల కోట్లు ఖర్చు చేశారని ఇందులో కూడా దోపిడీ ఉందన్నారు. సాగునీటి ప్రాజెక్టులలో నీటిని నిల్వ చేయకుండా వర్షాకాలం తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కరువుకు కారణమని ప్రచారం చేస్తున్నారని మిషన్ భగీరథ లోపభూయిష్ట కారణంగా తాగునీరు అందకపోతే అందుకు కాంగ్రెస్‌పై నిందలు వేస్తున్నారని తాగు, సాగునీరు కరువు అంటూ బిఆర్ఎస్ గోబెల్స్ ప్రచారానికి దిగిందని ఆరోపించారు. కమిషన్ల కక్కుర్తే రాష్ట్రంలో ఈ పరిస్థితికి కారణమైందన్నారు. ప్రజల పైన ప్రేమ కెసిఆర్‌కు లేదని రైతుల పట్ల చిత్తశుద్ధి లేదని ప్రాజెక్టుల సందర్శనకు రమ్మంటే రాలేదని శాసనసభకు రమ్మని ముఖ్యమంత్రి పిలిస్తే తొంటి విరిగిందని చెప్పిన కెసిఆర్ నల్గొండకు ఎలా వెళ్లారని పొంగులేటి ప్రశ్నించారు. మేడిగడ్డను చూసే సాహసం కెసిఆర్ చేయకపోవడం వెనక అపరాధభావం ఉందన్నారు. 12ఎంపి స్థానాలు ఇస్తే రాష్ట్రప్రభుత్వాన్ని కూల్చుతారా అని పొంగులేటి ప్రశ్నించారు. కెసిఆర్ సంగతి తెలంగాణ ప్రజలకు తెలుసునని మంత్రి అన్నారు. ఇండియా కూటమిలో అవకాశం లేదని దీంతో బిఆర్ఎస్, బిజెపిల పొత్తు బహిరంగమైందన్నారు. కేసులు, జైళ్ల నుంచి తప్పించుకునే యత్నంతో పాటు కాళేశ్వరం విద్యుత్ కొనుగోళ్ల విచారణ నుండి తప్పించుకునేందుకు బిజెపి ముందు మోకారిల్లాడన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు ఓట్లు వేయాలని, ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారెంటీలను అమలు చేశామని కోడ్ ముగియగానే 4.5లక్షల ఇండ్లు నిర్మించి తీరుతామని పేద వారికి ఇండ్లు, ఇంటిస్థలం, ఆసరా పెన్షన్ అందించడంతో పాటు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని పొంగులేటి తెలిపారు. విద్యా, వైద్యానికి పెద్ద పీట వేస్తామని తాగు నీరు, విద్యుత్ కొరత లేకుండా చూస్తామన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. సమావేశంలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి, వైరా ఎంఎల్ఎ రాందాస్ నాయక్, మాజీ మంత్రి చంద్రశేఖర్, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మినారాయణ, పోట్ల నాగేశ్వరరావు, రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఐ నాయకులు ఎస్‌కె జానిమియా, సిపిఐఎం నాయకులు యర్రా శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకురాలు స్వర్ణకుమారి పాల్గొన్నారు.

# విద్వేషాల బిజెపి మనకొద్దు

### కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి:మంత్రిపొన్నం



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** విద్వేషాల బిజెపి మనకొద్దని, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం కాపాడుకోవడానికి ఓటు విలువైన ఆయుధమని, బిజెపి, బిఆర్ఎస్ అనుసరించే నియంతృత్వ ధోరణికి చరమగీతం పాడాలన్నారు. శనివారం డిసిసి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యావత్తు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 5 నెలల క్రితం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. ఎన్నికల కోడ్ ముగియగానే రేషన్ కార్డులు, నూతన పెన్షన్లు రూ.4 వేలకు పెంచుతామన్నారు. ఆగస్టు నెలలో 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెలిపారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తామన్నారు. భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అనే మాటకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మతపరమైన లబ్దిపొందాలని, విద్వేషాల ద్వారా గెలవాలని బిజెపి చూస్తుందన్నారు. ప్రజాప్రతినిధులంటే ప్రజాసమస్యలపై అందుబాటులో ఉండాలే తప్ప అవన్నీ వదిలి మతపరమైన అంశాలను ప్రేరేపించడం ద్వారా గెలవాలని చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఆలస్యంగా టికెట్ వచ్చినప్పటికీ నియోజకవర్గ కార్యక్రమాలు, మండల స్థాయిలో ఉధృతంగా కార్యక్రమాలు చేపట్టామన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు తోడుగా పార్లమెంటు సభ్యుడిని గెలిపించాలని కోరారు. బండి సంజయ్, వినోద్ కుమార్‌లు ఈ నియోజకవర్గానికి ఏం చేశారో 5 పనులు చెప్పాలన్నారు. పైకి జై శ్రీరాం లోలోపల రిజర్వేషన్లకు రాంరాం అని బిజెపి అంటోందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ద్వారా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ తేవాల్సిన అవసరముందని, విభజన హామీలు అమలు చేయాల్సిన అవసరముందన్నారు. నిరుద్యోగుల సమస్యలు, విద్యా, వైద్యం, రవాణాలో అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గ్రాఫ్ పడిపోయిందన్నారు. దేశంలో శాంతి లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్ని మతాలు, వర్గాలకు స్వేచ్ఛ ఉందన్నారు. అద్వానీ కట్టిన మెట్లపై వచ్చి పీఠం ఎక్కిన వ్యక్తి మోదీ అన్నారు. వేములవాడ దేవాలయానికి ప్రసాద్ స్కీమ్ ఎందుకియ్యలేదని ప్రశ్నించారు. కరీంనగర్‌కు బిజెపి గాడిద గుడ్డు ఇచ్చిందా? అన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి వెలిచాల రాజేందర్‌రావును గెలిపించాలని కోరారు. డిసిసి అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యేలు కోడూరి సత్యనారాయణ, ఆరెపల్లి మోహన్, హుస్నాబాద్ కాంగ్రెస్ నేత బొమ్మ శ్రీరాం చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ విధానాలు దేశానికి ప్రమాదకరం

### సిపిఐ నేత బాగం



**ప్రజాపక్షం/బోనకల్ :** కాషాయ విధానాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో దేశంలోని అధికార వ్యవస్థలు బిజెపి అనుకూల రాజకీయ వ్యవస్థలుగా మారిపోయాయన్నారు. కోటాను కోట్ల ప్రజాసంపద మోడీ అనుచరులైన అంబానీ, అదానీలతో పాటు కార్పొరేట్ శక్తుల వైపు వెళ్తుంటే పేదలకు మాత్రం అక్షింతలు, అప్పులు మిగులుతున్నాయని తెలిపారు. మతం పేర, కులం పేర సమాజంలో విభజన రేఖ తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి తాను చేసిన తప్పిదాలను, అప్పులను మరిపించాలని బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. బిజెపిని నమ్మి ఓటు వేస్తే ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు. బిజెపికి బిఆర్ఎస్ పిల్ల పార్టీ అని ఈ రెండింటిలో దేనికి ఓటేసినా ఒకటేనని ఆయన తెలిపారు. బిజెపి 400 సీట్లు అడగడం వెనక అతి పెద్ద కుట్ర దాగి ఉందని 400 సీట్లు వస్తే ఎవరి మద్దతు ఉన్నా లేకున్నా రాజ్యాంగాన్ని మార్చివేయవచ్చునని, రిజర్వేషన్లను రద్దు చేయవచ్చునని బిజెపి భావిస్తుందన్నారు. అందుకే బిజెపి దానికి మద్దతుగా నిలిచే బిఆర్ఎస్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా కౌన్సిల్ సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల నాయకులు ఆకెన పవన్, పారుపల్లి నర్సింహారావు, జక్కుల రామారావు తదితరులు పాల్గొన్నారు.



### సిపిఐలో బిఆర్ఎస్ నాయకుల చేరిక

**చింతకాని :** బిఆర్ఎస్ నాయకులు రాచకొండ అంజయ్య తన అనుచరులతో కలిసి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సమక్షంలో అంజయ్య పార్టీలో చేరారు. బాగం హేమంతరావు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జునరావు, కూచిపూడి రవి, సిపిఐ నాయకులు రాంచందర్‌రావు, తుపాకుల సైదులు, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద బిజెపిని సాగనంపాలి

### తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికలలో మతోన్మాద బిజెపిని ఓడించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ప్రజలను కోరారు. శనివారం హన్మకొండ 31వ డివిజన్ న్యూ శాయంపేటలో సీపీఐ నాయకులు వేల్పుల సారంగపాణి ఆధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్య గెలుపునకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చి మనుషులను మనుషుల వలే బతుకనీయడన్నారు. మోదీ బడా పారిశ్రామిక వేత్తలకు మేలు చేసే విధంగా వ్యవహరిస్తున్నాడన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా సంపన్న వర్గాలకు ఉపయోగపడే పనులు చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేశారని, కేవలం దేశంలోని బడాపారిశ్రామికవేత్తల ఎదుగుదలకు దేశ సంపదను దోచి పెట్టారన్నారు. మరోమారు మోదీ గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చడం ఖాయమన్నారు. మోదీని గద్దె దింపాలన్నారు. తెలంగాణ అభివృద్ధి పట్టని బిజెపిని పార్లమెంట్ ఎన్నికలలో ఓడించాలని, గడిచిన పదేళ్ల లో తెలంగాణకు నిధులు ఇవ్వకుండా వివక్షత చూపిన కేంద్రంలోని మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. విభజన హామీలు నెరవేర్చని బిజెపికి తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేద న్నారు. వామపక్ష పార్టీలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటి తో గెలిపించాలని తక్కళ్లపల్లి ప్రజలను కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు ఏశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, బాషబోయిన సంతోష్, వేల్పుల చరణ్, దామె సుదర్శన్, అనురాధ, ప్రభాకర్, బి.సంధ్య, అనూషా, చందన, హనుమంతు, రాజు, సురేష్, రాజేష్, కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రాజుగౌడ్, వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మతం పేరుతో మారణహోమం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టిస్తుందని, కుల రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తుందని ఓ వర్గం రాజ్యాంగాన్ని రక్షించాలనుకుంటుంటే , మరో వర్గం రాజ్యాంగం అవసరం లేదని రద్దు చేస్తామని చెపుతుందని విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారనే విద్య, ఉద్యోగాలు, ఓటు హక్కు, ఇలా అన్ని రాజ్యాగం ద్వారానే సంక్రమించాయని ,అలాంటి రాజ్యాంగంతో పాటు రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. శనివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరులో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును బల పరుస్తూ కార్నర్ మీటింగ్ , రోడ్డు షోకు హాజరై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ గత కాంగ్రెస్ హయాంలో ఇందిరా గాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడే పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతం ప్రతిష్టాత్మక పరిశ్రమల ఏర్పాటుతో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏలాంటి అభివృద్ధి జరిగిందో మళ్లీ అదే స్థాయిలో ప్రగతిని పరుగులు పెట్టిస్తామన్నారు.

వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఔటర్ రింగ్ రోడ్డు , రాజీవ్ గాంధీ ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు ,హైదరాబాద్ ఐఐటి, తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పదేళ్లలో తెలంగాణకు ఏమి ఇచ్చాడని, ప్రధాని మోడీ నగరానికి వచ్చినప్పుడు మెట్రో రైలు విస్తరణ ,మూసి అభివృద్ధి గురించి అడిగామని ఏ ఒకటి ఇవ్వలేదన్నారు. బీజేపి ఎందుకు ఓటేయాలని ఆయన ప్రశ్నించారు. హిందూ ,ముస్లీంల మధ్య కోట్లాటలు పెట్టడం తప్పా, బీజేపి చేసిందేమి లేదన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నప్పుడే పరిశ్రమలు,పెట్టుబడులు వస్తాయన్నారు. పటాన్‌చెరు ఒక మిని ఇండియా అని దేశంలో ఎన్ని భాషలున్నాయో అన్ని భాషలవారు పారిశ్రామిక వాడలో నివసిస్తున్నారని, వారందరిని కడుపులో పెట్టుకొని సాకుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు, పరిశ్రమలు రావాలంటే అధిక సంఖ్యలో కాంగ్రెస్ ఎం.పి అభ్యర్థు లను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్తి వెంకట్రామిరెడ్డి మల్లన్న సాగర్ ప్రాజెక్టులో రైతులను నిండా ముంచిన దుర్మార్గుడని ,కేసీఆర్,హరీష్‌రావుకు వందల కోట్ల రూపాయలు దోచి పెట్టాడని, అలాంటి దుర్మార్గుడిని చిత్తుగా ఓడించాలన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్సీగా పదవిలో ఉంటూ ఎం.పీ కోసం ఆయనకే సీటు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలకు అండగా ఉండే కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు చెందిన అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండసురేఖ, కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి,డీసీసీ అధ్యక్షురాలు, నిర్మళా జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకే

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. దేశానికి దేశ ప్రజలకు పదేళ్ల పాలనలో చేసింది. చెప్పుకునేది లేకనే రామజపం వల్లిస్తుందని, అనాదిగా దేశ ప్రజలకు రాముడిపై ఉన్న భక్తికి కొదువలేదని అన్నారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య, లౌకిక పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఇండియా కూటమి పాలన ప్రస్తుత పరిస్థితిలో దేశాన్ని అవసరమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు తథ్యమని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీపడుతున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఇవి చివరి గడియలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను వెతుక్కునే పరిస్థితి ఈ పార్టీదని, రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరతామని అన్నారు. రఘురాంరెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్, చాంద్, పల్లపోతు సాయి, రావి రాంబాబు, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం వ్యాఖ్యలు అర్థరహితం

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ఘాటించారు. ప్రాంతీయ పార్టీలకు తమ వాణిని వినిపించవచ్చని, బిఆర్ఎస్‌కు కూడా ఆ అధికారం ఉందే తప్ప బిజెపితో పోల్చుకోవాలనుకోవడం హాస్యాస్పదమని అమిత్ షా పేర్కొన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ నిర్దోషి అని కోర్టు తీర్పు ఇవ్వలేదని, కేవలం ఎన్నికల ప్రచారం కోసమే సమయం ఇచ్చిందని అమిత్ షా తెలిపారు. బెయిల్ రావడమే క్లీన్ చిట్ అనుకుంటే అంతకన్నా అమాయకత్వం మరోకటి ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు కావడంలేదని, మహిళలకు నెలకు రూ.2,500,రైతు భరోసా రూ.15 వేలు, కౌలు రైతులకు రూ.12 వేల ఆర్థిక సాయం, విద్యార్థులకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. అవినీతి, అక్రమాలు, కుటుంబ రాజకీయాలతో తెలంగాణ రాజకీయాలు భ్రష్టుపట్టాయని విమర్శించారు.

**రాహుల్ బాబాకు దేశాన్ని అప్పగిస్తే అధోగతి పాలే...** కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ బాబాకు దేశాన్ని అప్పగిస్తే అధోగతి పాలు చేస్తారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. శనివారం వనపర్తిలో బిజెపి నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రేవంత్‌రెడ్డి జూటాకోర్ మాటలు చెప్పారని, ఆ తర్వాత హామీలను అపహాస్యం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాటు అధికారంలో ఉండి 12లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడగా దేశ ప్రధాని నరేంద్రమోడీ నీతివంత పాలన సాగిస్తూ అవినీతి లేని నాయకుడిగా దేశం, ప్రపంచం గౌరవిస్తోందన్నారు. అనునిత్యం ఉగ్రదాడులతో అట్టుడికిన జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుతో ఉగ్రవాదులు, టెర్రరిస్టులను అంతం చేసిందన్నారు. త్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళల గౌరవాన్ని పెంపొందిస్తే కాంగ్రెస్ మాత్రం అధికారంలోకి వస్తే ట్రిపుల్ తలాఖ్ మళ్లీ తీసుకొస్తుందని హామీనిచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపి పి.రాములు, ఎంపి. అభ్యర్థి పోతుగంటి భరత్‌ప్రసాద్, తల్లోజుఆచారి, కట్ట సుధాకర్ పాల్గొన్నారు.

**ఎంఐఎంను తరిమే శక్తి బిజెపికే ఉంది...** వికారాబాద్ జిల్లా కేంద్రంలో జనసభ పేరుతో శ్రీఅనంతపద్మనాభ కళాశాల గ్రౌండ్‌లో సభ నిర్వహించారు. సభలో అమిత్‌షా మాట్లాడుతూ కాంగ్రెస్, ఎంఐఎంను తరిమే శక్తి బిజెపికే ఉందన్నారు. మజ్లిస్ ఓటుబ్యాంకుకు రేవంత్‌రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డా మారిందని ఫైర్ అయ్యారు. సర్జికల్ స్ట్రేక్ గురించి రేవంత్‌రెడ్డి తమాషాగా మాట్లాడుతూన్నారని అమిత్‌షా మండిపడ్డారు. కార్యక్రమంలో ఎంపిఅభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేరత్నం, జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి, శివరాజ్, వడ్లనందు, విశ్వజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM - 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి :** సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, ఎఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, సిపిఐ కౌన్సిల్ సభ్యులు కె.చందు యాదవ్ కోరారు. శనివారం వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ శ్రేణులు సానుభూతిపరులు. ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు కాశి, ఎస్.కొండలయ్య, ఎం.వెంకటేష్, బాలు, దాసు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంఎల్‌ఎ భీష్వ కిష్టయ్య



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ భీష్వ కిష్టయ్య, మాజీ జడ్పిటిసిలు వన్నాడ ప్రకాష్ గౌడ్, సాయికృష్ణ కాంగ్రెస్‌లో చేరారు. గురువారం రాత్రి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షాద్‌నగర్‌కు వచ్చిన నేపథ్యంలో ఆయన సమక్షంలో బిఆర్‌ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి సిఎం రేవంత్‌రెడ్డి పార్టీ కండువా సాధరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషిచేస్తామని తెలిపారు.

## పోలింగ్ సిబ్బంది మూడో విడత రాండమైజేషన్ పూర్తి

### పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ టీమ్‌ల కేటాయింపు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శనివారం పోలింగ్ సిబ్బంది మూడో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పూర్తి చేశారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ నేతృత్వంలో ఆయన ఛాంబర్‌లో ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరిస్తూ థర్డ్ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. హైదరాబాద్, సికింద్రాబాద్ సాధారణ పరిశీలకులు పి.ఐ.శ్రీవిద్య, డాక్టర్ సరోజ్ కుమార్‌ల సమక్షంలో ర్యాండమైజేషన్‌ను నిర్వహించారు. జిల్లాలోని హైదరాబాద్, సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గాలు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పి.ఓలతో కూడిన బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే పలు విడతలుగా మాస్టర్ ట్రైనర్స్‌చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించినట్లుడిఈఓ పరిశీలకులకు తెలిపారు. జిల్లాలోని 15 అసెంబ్లీ సెగ్మెంట్‌ల పరిధిలో మొత్తం 3986 పోలింగ్ కేంద్రాలకు టీమ్‌లను కేటాయించారు. ఈసందర్భంగా మైక్రో అబ్జర్వర్‌లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అదనపు కలెక్టర్ సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి, సిఈఓ మధుకర్ నాయక్, మ్యాన్ పవర్ నోడల్ అధికారి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు

### రిటర్నింగ్ అధికారి శశాంక

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు : డిసిపి శ్రీనివాస్

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి/నార్సింగి:** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి 13 న జరుగనున్న పోలింగ్‌లో ప్రతి ఓటరు పాలుపంచుకుని, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు.పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. శనివారం రాజేంద్ర నగర్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చేవెళ్ళ డిసిపి శ్రీనివాస్‌తో కలిసి కలెక్టర్ శశాంక పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్ల గురించి వివరాలను వెల్లడించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఓటరు కార్డు లేకపోయినా, ఎన్నికల సంఘం నిర్దేశించిన ఇతర 13 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకదానిని వెంట తెచ్చుకుని ఓటు వేయవచ్చని సూచించారు. ఈ నెల 13వ తేదీన ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని తెలిపారు. నిర్ణీత సమయం లోపు పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చిన వారికి సైతం ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని,ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటి చెప్పాలని సూచించారు. జిల్లాలో పోలింగ్ శాతం పెంపొందించేందుకు ఇప్పటికే అన్ని నియోజకవర్గాల పరిధిలో ప్రచార, అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకించి ఇదివరకటి ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన అర్బన్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం



జరిగిందన్నారు. ప్రలోభాలకు ఆస్కారం లేకుండా పోలింగ్‌కు 72గంటల ముందు నుండి నిఘాను ముమ్మరం చేయించామని, నిఘా బృందాల సంఖ్యను రెట్టింపు చేసి తనిఖీలు కొనసాగిస్తున్నామని తెలిపారు.

### 2,877 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో మొత్తం 2,877 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు నీడ అందించేలా టెంట్లు, టాయిలెట్, ర్యాంపు, వీల్ చైర్, తాగు నీరు, ఫ్యాన్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ద్వారా, సిసి కెమెరాల నిఘా నీడలో పోలింగ్ జరిపేలా ఏర్పాట్లు చేశామన్నారు. అంతేకాకుండా, 216 మంది సూక్ష్మ పరిశీలకులు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో సేవలందిస్తారని తెలిపారు. చేవెళ్ళ లోక్ సభ నియోజక వర్గంలో మొత్తం 29 లక్షల 38 వేల 370 మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి కూడా ఎలక్షన్ కమిషన్ 85సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యంగ ఓటర్లకు ఇంటి నుండే ఓటు వేసేందుకు వీలుగా వెసులుబాటు కల్పించిందని,ఈ మేరకు జిల్లాలో 994 మంది తమ తమ ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

## మోదీ గ్యారంటీ అంటే దేశ ప్రజలను మరోసారి మోసం చేయడమే

### టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాస్కీ గౌడ్



**ప్రజాపక్షం/వనస్థలిపురం:** మోదీ గ్యారంటీ అంటే మరోసారి ప్రజలకు మోసం చేయడం గ్యారెంటీ అని టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్ వ్యాఖ్యనించారు. శనివారం ఎల్‌బి నగర్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునిత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మధుయాస్కీ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఐదు న్యాయ గ్యారంటీలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయన్నారు. దేశంలో మోదీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేయడం, రాజ్యాంగాన్ని రద్దు చేయడం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదు కాబట్టే కేసీఆర్ ప్రభుత్వం పోయిందని.. హామీలు అమలు చేయని కేంద్రంలోను బిజెపి ప్రభుత్వం పోతుందన్నారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పటిష్టంగా పనిచేస్తుందని, ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. సునీత మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, నిద్ర జితేందర్, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, కార్పొరేటర్లు బానోతు సుజాత నాయక్, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, రఘుమారెడ్డి, రమణారెడ్డి, కేతావత్ రమేష్ నాయక్, శాలిని, దుర్గా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మేనిఫెస్టోలో బిసిల అంశాన్ని చేర్చలేదు

### కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** బిజెపి 75పేజీలు మేనిఫెస్టోలో బిసి ల అంశాన్ని చేర్చలేదని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ఆరోపించారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం సమయం పూర్తి అవుతున్న సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మెజార్టీ స్థానాల్లో గెలిచి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రధానిమోదీ, అమిత్ షా ప్రకటించడం దుర్మార్గమని,అందులో భాగంగానే బిజెపి తన మేనిఫెస్టోలో బిసి ల అంశాన్ని చేర్చలేదని రంజిత్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే, జనాభా ప్రాతిపదికన అమలు చేస్తామన్న విషయాన్ని బడుగు బలహీన వర్గాలు స్వాగతించాయన్నారు. పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏ ఒక్క హామీని అమలు చేయలేదని రంజిత్ రెడ్డి విమర్శించారు. చేవెళ్ల ప్రాంతానికి సాగునీరు అందించే ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించడంలో, పరిశ్రమల స్థాపన, ఉద్యోగాల కల్పన తీవ్ర అన్యాయం చేసిందని రంజిత్‌రెడ్డి గుర్తు చేశారు. తాను ఐదేండ్లుగా నా ప్రాంత ప్రజల పరిరక్షణే లక్ష్యంగా పనిచేశానని రంజిత్ రెడ్డి చెప్పారు. ఈ ప్రజాసేవలో ఎంతోమంది మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు సహకరించారు. వాళ్ళందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుమారు 50 రోజుల ఎన్నిక ప్రచారంలో ఎన్నో బహిరంగ సభలు, ఎన్నో ర్యాలీలు, మరెన్నో రోడ్ షోలలో పాల్గొనడం జరిగిందన్నారు. అందుకోసం, ప్రతి ఒక్క నాయకుడికి,కార్యకర్తకి, ఒక్కరికి ప్రత్యేకంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి కృతజ్ఞతలు చెప్పారు.



### కాంగ్రెస్‌తోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

**షాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ఎన్.రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాయకులకు కాంగ్రెస్ కండువా వేసి పార్టీలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా యన మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అష్మత్ పాష, శేఖర్ పాల్గొన్నారు.

**నార్సింగి:** నార్సింగి మున్సిపల్ పరిధిలోని కోకాపేట ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డ్ కౌన్సిలర్ జి.శివరెడ్డి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రంజిరెడ్డిని గెలిపించమని ఇంటింటికి తిరిగి ఓటర్లకు ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.యాదగిరి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## జీవన్‌రెడ్డి ఆరోపణలు నిరాధారం

### టిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం ఖండన

### నిబంధనలమేరకే బకాయిలు వసూలు చేస్తామని ప్రకటన

**ప్రజాపక్షం /హైదరాబాద్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ ఆర్‌టిసి బస్ స్టేషన్ సమీపంలోని షాపింగ్ మాల్ అద్దెల విషయంలో బిఆర్‌ఎస్ మాజీ ఎంఎల్‌ఎ ఆశన్నగారి జీవన్‌రెడ్డి టిఎస్‌ఆర్‌టిసిపై, సంస్థ ఉన్నతాధికారులపై చేసిన ఆరోపణలను టిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. జీవన్‌రెడ్డి చేసిన ఆరోపణలు అసత్యమైనవని, నిరాధారమైనవని, ఈ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే సంస్థ వదిలేస్తోందని పేర్కొంది. అద్దె బకాయిల విషయంలో లీజ్ ఒప్పందం, హైకోర్టు ఆదేశాల ప్రకారమే సంస్థ నడుచుకుంటోందని టిఎస్‌ఆర్‌టిసి యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ మేరకు టిఎస్‌ఆర్‌టిసి శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. షాపింగ్ మాల్ అద్దె బకాయిల విషయంలో సంస్థ ఏమాత్రం రాజీపడే సమస్యే లేదని, నిబంధనల మేరకే వాటిని వసూలు చేస్తామని ఆర్‌టిసి ప్రకటించింది. ఒప్పందం ప్రకారం డబ్బులు చెల్లించకుండా ఉద్దేశపూర్వకంగా సంస్థపై, ఉన్నతాధికారులపై వ్యక్తిగతంగా ఆరోపణలు చేయడం సరైంది కాదని సంస్థ పేర్కొంది. బకాయిలు చెల్లించాలని గత ఐదేళ్లుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేసిందని తెలిసింది. తమకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని ఆరోపించడంలో ఏమాత్రం నిజం లేదని, జిఎస్‌టి కేంద్రానికి చెల్లించడం లేదనడం పూర్తి అర్థరహితమని, నిబంధనల ప్రకారమే క్రమం తప్పకుండా జిఎస్‌టిని కేంద్రానికి సంస్థ చెల్లిస్తోందని స్పష్టం చేసింది.

## సోషల్ మీడియాలో విశ్వేశ్వర్‌రెడ్డి పేరా తప్పుడు ప్రచారం

### రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు కొండా సంగీతరెడ్డి ఫిర్యాదు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పేరా తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని, కుట్రకు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శనివారం రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ కోరుతూ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతరెడ్డి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరలేపిందని, చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఎలాగైనా ఓడించేందుకు నీచ రాజకీయాలు మొదలు పెట్టిందని సంగీతరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇందులో భాగంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కమలం పువ్వు గుర్తు ఇవిఎంపై రెండవ స్థానంలో ఉండగా.. నాలుగో స్థానంలోని కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలంటూ ఫేక్ న్యూస్‌ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారని ఫిర్యాదులో పేర్కొనట్లు సంగీత రెడ్డి వివరించారు. చేవెళ్ల ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి తెరలేపిందని ధ్వజమెత్తారు. ఈ విషయాన్ని గమనించిన భారతీయ జనతా పార్టీ.. కాంగ్రెస్ కుట్రలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసిందన్నారు. చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీత రెడ్డి స్వయంగా బిఆర్‌కె భవన్ కి వెళ్లి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో సర్కులేట్ అవుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని, కుట్రకు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా బరిలో నిలిచిన నకిలీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అసలు ప్రచారంలో ఎక్కడ కనిపించలేదని, నిజమైన అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని దెబ్బతీయాలని కుట్రలో భాగంగానే ఈ తతంగం జరుగుతుందని ఆమె వివరించారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థికి అసలు ఎలక్షన్ కమిషన్ నాలుగవ స్థానాన్ని కూడా



కేటాయించలేదని కొండా సంగీత రెడ్డి పేర్కొన్నారు.

### బిజెపి కార్యకర్తలే నిజమైన దేశభక్తులు

భారతీయ జనతా పార్టీ కార్యకర్తలే నిజమైన దేశ భక్తులని కొండా సంగీతా రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పర్యటించిన ఆమె నార్సింగ్ లోని ప్రెస్టీజ్ హై ఫీల్డ్స్ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ గేటెడ్ కమ్యూనిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు బిజెపిలో చేరారు. వారికి కొండా సంగీతా రెడ్డి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా సంగీతారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ చతురత, సాహసోపేత నిర్ణయాలతో ఇవాళ భారతదేశంలో ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారిందన్నారు. మరోసారి ప్రజలంతా మోదీ సర్కారు ఏర్పాటుకు కృషి చేసి దేశాభివృద్ధిని కొనసాగించడంలో భాగం కావాలన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బిజెపి నాయకులు, కార్యకర్తల బలంతో విజయం సాధించబోతున్నారని, ఆయన గెలిచిన వెంటనే కార్యకర్తలకు మంచి సంక్షేమ పథకాలను అందిస్తారని సంగీతా రెడ్డి చెప్పారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజెపి ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బిజెపిని ఓడించి.. రాజ్యాంగాన్ని కాపాడండి

### ఎఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గ్యార క్రాంతి

**ప్రజాపక్షం/వనస్థలిపురం:** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి.. భారత రాజ్యాంగాన్ని కాపాడి, కాంగ్రెస్, వామపక్ష సెక్యులర్ పార్టీలను గెలుపించుకోవాలని ఎఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గ్యార క్రాంతి విద్యార్థులకు, యువజన నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం హయత్‌నగర్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జాతీయ విద్యా విధానం 2020 నూతన జాతీయ విద్యా విధానంలో రాష్ట్రాల సంబంధించిన చరిత్రను, చరిత్రకారుల యొక్క గొప్పతనాన్ని పొందుపరచడంలో స్వేచ్ఛను కోల్పోవడం జరిగిందన్నారు. ఈ విద్యా విధానంలో పేదలకు విద్యాను దూరం చేసే కుట్ర బిజెపి చేస్తుందని, అనేక మార్పులు తీసుకోరావడం ద్వారా పూర్తిగా కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న బిజెపిని గద్దె దింపే సమయం యువత చేతుల్లో ఉందన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వంశివర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షులు అరుణ్, బన్నీ, ఉపేందర్, భాను తదితరులు పాల్గొన్నారు.



## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి : ఎఐఎస్‌ఎఫ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు కాపాడుకోవాలంటే 'ఇండియా కూటమి' అభ్యర్థులను గెలిపించాలని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్‌లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. దేశంలో 10 సంవత్సరాలుగా జరిపిన అవినీతి, నియంతృత్వ పోకడలు, అక్రమాలపై ఓటు అనే ఆయుధంతో సమాధానమివ్వాలని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. ప్రైవేటీకరణ ఆగాలంటే, తెలంగాణకి రావాల్సిన విభజన హామీలు అమలు కావాలంటే, యువతకు ఉద్యోగాలు, తెలంగాణకి విద్యాసంస్థల కేటాయింపులు జరగాలంటే గత 10 ఏళ్లుగా అధికారంలో ఉన్నా బిజెపిని ఓడించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు అందనంత ఎత్తుకు పెంచి, ప్రజలపై పెను భారం మోపిందన్నారు. జిఎస్‌టి పేరుతో పేద ప్రజల నుంచి దోచుకొని కార్పొరేట్లకు దోచిపెట్టిందని విమర్శించారు. విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా విద్య ప్రైవేటీకరణ, కాషాయికరణ చేసి పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా నూతన జాతీయ విద్యావిధానాన్ని తీసుకువచ్చిందని మండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల భర్తీ అన్న మోడీ 10 సంవత్సరాలలో రెండు కోట్ల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో బిజెపి, బిఆర్‌ఎస్ అభ్యర్థులను ఓడించి, కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## మత విద్వేశాలు రెచ్చగొట్టాలని చూస్తున్న బిజెపి : ఎంఎల్‌ఎ శంకర్



**ప్రజాపక్షం/కొత్తూరు:** మత విద్వేశాలు రెచ్చగొట్టి పైశాచిక ఆనందం పొందుతున్న బిజెపిని లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ కోరారు. శనివారం కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. మాజీ శాసన సభ్యులు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం, సార్వభౌమత్వం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన గాంధీ వారసుడు, దేశ ప్రజల కష్టాలను తెలుసుకున్న రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన వినకుండా ధైర్యంగా పోలింగ్ బూత్‌లోకి వెళ్ళి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యుడు శ్యాంసుందర్‌రెడ్డి, మండల ఇంచార్జి, కేశంపేట జడ్పిటిసి సభ్యురాలు తాండ్ర విశాల శ్రావణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి శోభ లింగం నాయక్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ప్రచారం

**రంగారెడ్డి :** చేవేళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయాన్ని కాంక్షిస్తూ మీర్‌పేట జిల్లెలగూడ కార్పొరేషన్ 22వ డివిజన్‌లో కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను బిఆర్‌ఎస్ పార్టీ చేవేళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను కోరారు. బిఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, చేవేళ్ల అభివృద్ధికి కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో 41 డివిజన్ కార్పొరేటర్ రాజేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు మేకల రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, నర్సింహా, యాదగిరి, అంజిరెడ్డి, శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శ్రీరామ్, రాజు, కోటేష్, శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రఘు, లోకేష్, కుమార్, హుస్సేన్, లక్ష్మణ్, శ్రీరామ్, సంజయ్, చిన్ని తదితరులు పాల్గొన్నారు.



# బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కాసాని కృషి

### బిఆర్‌ఎస్ యువ నాయకుడు కాసాని వీరేష్



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** సబండ వర్గాల నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్‌ఎస్ యువ నాయకులు కాసాని వీరేష్ పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ప్రచార కార్యక్రమాల్లో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చేవెళ్లలో విలేకరులతో మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను, పది సంవత్సరాలు అధికారంలో ఉండి హామీలు నెరవేర్చని బిజెపిలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు కష్టాలను, కరెంటు కోతలను మిగిల్చిందని ఆయన విమర్శించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో రాష్ట్రంలో 24 గంటలు కరెంటు ఉండేదని. కానీ కాంగ్రెస్ రాగానే కరెంటు కష్టాలు ప్రారంభమయ్యాన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడం కోసం ఆరు గ్యారెంటీలు అని ప్రజలను మాయ చేసి అధికారంలోకి వచ్చారన్నారు. వచ్చిన తర్వాత ఆ గ్యారెంటీలకు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. హామీ అమలులో కాంగ్రెస్ విఫలం చెందిందన్నారు. బిఆర్‌ఎస్ అంటేనే సంక్షేమం అని,కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసుకున్నామని గుర్తు చేశారు. గత 40 సంవత్సరాలుగా బిసి ల కుల సాధన కోసం 93 కులాల మై ఏకం చేసిన బహుజన బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్‌ఎస్ శివ నాయకులు వీరేష్ కోరారు.

### జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి

### రాజేంద్రనగర్ ఎంఎల్‌ఎ ప్రకాష్‌గౌడ్



**నార్సింగి:** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 40 సంవత్సరాలుగా బిసి హక్కుల కోసం పోరాడుతున్న చేవెళ్ల బిఆర్‌ఎస్ ఎంపి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎంఎల్‌ఎ ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ మాత్రమే చేవెళ్ల లో బిసి అభ్యర్థికి టికెట్ ఇచ్చింది. బిసిలను కించపరుస్తూ కాంగ్రెస్ పార్టీకి నేత చేసిన బడుగు,బలహీన వర్గాలు సవాల్ గా తీసుకోవాలని, ఆయా వర్గాలను అభిమానించే అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు,ప్రజలు, అహంకారంతో చేసిన అట్టి నేతలకు బుద్ధి చెప్పేలా ఎంపి ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించి గుణపాఠం చెప్పాలని రాజేంద్రనగర్ ఎంఎల్‌ఎ ప్రకాష్ గౌడ్ కోరారు. నియోజకవర్గంలో బిసిల దమ్ము ఏమిటో చూపిస్తామని ప్రకాష్ గౌడ్ సవాల్ చేశారు. చేవెళ్ల ప్రజలు పార్టీల కతీతంగా కాసాని జ్ఞానేశ్వర్ కి మద్దతు తెలిపేందుకు అన్ని వర్గాలు ముందుకు వస్తున్నారని తెలిపారు.



## కాంగ్రెస్ అంటే ఇంటి పార్టీ

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ అంటేనే లంబాడా బంజారా ఆదివాసీల ఇంటి పార్టీ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జైనల్లిపూర్ తాండాలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ లంబాడా బిడ్డల కోసం ఇందిరమ్మ ప్రధానిగా ఉన్నప్పుడు రిజర్వేషన్లు ఇచ్చారని, రిజర్వేషన్లు వల్ల ఉద్యోగాలలో ఉపాధి అవకాశాలలో మేలు జరిగిందని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలకు దూరంగా ఉన్న మిమ్మల్ని చూసి చలించిన సోనియాగాంధీ ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని ఇచ్చి మీ ఆత్మగౌరవం పెంచారని, కానీ ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని అవమానించిన కెసిఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు పేరుతో ఓట్లు దండుకున్నారు. కానీ పేదల ప్రజల ఆత్మగౌరవాన్ని మరిచి పోయారని ఆయన మండిపడ్డారు. కాబట్టి మళ్లీ మన ఇంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని రేవంత్ రెడ్డి భద్రాద్రి రామయ్య సన్నిధి లో ప్రారంభించారని ఆ పథకం క్రింద ప్రతి లంబాడా బంజారా ఆదివాసీ బిడ్డలకు ఆరు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఆయన చెప్పారు. ఆ డబ్బుతో నచ్చిన విధంగా మన ఇల్లు మనం కట్టుకుందామని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలలో ఐదింటిని ఇప్పటికే అమలు అవుతున్నాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అన్ని సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ప్రతి తాండా కు బిటి రోడ్డు వేస్తామని, ఆయన హామి ఇచ్చారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ వారు 30 వేల ఉద్యోగాలు ఇస్తే, కేవలం మూడు నెలల లోపే 32 వేల ఉద్యోగాలు ఇచ్చిన మన ఇంటి మనిషి, మన బిడ్డ రేవంత్ రెడ్డి అని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసేందుకు అన్నం పెట్టే చెయ్యికి అండగా నిలవాలని , పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు నాయక్ తన అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో తులసిరాం నాయక్, శేఖర్ నాయక్, శ్రీనివాస్ యాదవ్, సీతారాం నాయక్, చంద్రియా నాయక్, వాల్యానాయక్, లక్ష్మణ్ నాయక్, రాజు నాయక్, ఛత్రపతి నాయక్, రాము నాయక్, మెగ్యా నాయక్ తదితరులు ఉన్నారు.

## పొలాల వద్ద కాంగ్రెస్ ప్రచారం



**ప్రజాపక్షం / చిన్నంబావి :** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరు అందుకుంది. నాగర్‌కర్నూల్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేసే దిశగా లక్ష్మీ పల్లి గ్రామంలో , రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేసిన హామీలు వివరిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమవంతు కృషిగా నేతలందరూ కలిసి కట్టుగా ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ఓటర్ల ఇళ్లకు వెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ నెల 13న జరగబోయే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డా. మల్లు రవికి హస్తం గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్ , సురేష్ , శేఖర్ యాదవ్ , బలాపీరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నర్సుల దినోత్సవం



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం పురస్కరించుకొని ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలువేసి కేక్‌కట్‌చేయించారు. నర్సులు వారుచేయాల్సిన విధులపట్ల బాధ్యతల గురించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిసిహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌చంద్ర, సూపరింటెండెంట్ డాక్టర్ శివరాం వైద్య సిబ్బందితోకలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నర్సింగ్ సూపరింటెండెంట్ ప్రభావతికి నర్సుల దినోత్సవం పురస్కరించుకొని శాలువాలుకప్పి సన్మానించారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం కొల్లాపూర్ పట్టణంలో మాజీ ఎంఎల్ఏ బీరంహర్షవర్ధన్‌రెడ్డితోకలిసి భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి వాటిని అమలుచేయడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ఆరు గ్యారంటీల్లో పేదలకు ఎన్ని పథకాలు లబ్ధిచేకూరాయో ప్రజలు ఆలోచించుకొని రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రైతులకు 2లక్షల రుణ మాఫీ , రైతుబంధు, కల్యాణలక్ష్మి , ఆడబిడ్డలకు తులంబంగారం ఇవ్వడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎన్నికల ఇంచార్జ్ ఆంజనేయగౌడ్, నాయకులు, జమ్ములయ్య, బ్రహ్మం పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం

### జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ఎన్నికల నిర్వహణకు వనపర్తి జిల్లాలో సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ నేడొక ప్రకటనలో తెలిపారు.శనివారం నాగర్‌కర్నూల్ ఐడీఓసీలో ఎన్నికల సాధారణ పరిశీలకులు, మూడు జిల్లాల ఎన్నికల అధికారులు, మూడు జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పోలింగ్ సిబ్బందిని మూడవ ర్యాండ్ మైజేషన్ ద్వారా పోలింగ్ నిర్వహణ విధులు కేటాయించారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర సాయుధ బలగాలను మోహరించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు , వెబ్ కెమెరాలు, అవసరమైన చోట వీడియో తీయించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారిగా వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 307 పోలింగ్ స్టేషన్లకు 32 రూట్లను సిద్ధం చేసినట్లు వెల్లడించారు.

**ప్రశాంతంగా నిర్వహించాలి**

ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తనా నియామవళి, క్రిమినల్ కోడ్ యాక్ట్ సెక్షన్ 144 ప్రకారం మే 11 శనివారం సాయంత్రం 6 గంటల నుండి రాజకీయ పార్టీల ప్రచారం పరిసమాప్తం చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ నేడు ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ రోజున బూత్ ల వద్ద 100 గజాల పరిధిలో గుమికూడటం, ప్రచారం చేయడం లాంటివి నిషేదం, నేటి సాయంత్రం నుండి 5 మందికి మించి ఒక చోట గుమికూడటం నిషేదం. పై ఉత్తర్వులు జారీ చేసిన నిషేదాజ్ఞలు ఎవరైనా ఉల్లంఘిస్తే క్రిమినల్ కోడ్ యాక్ట్ కింద చర్యలు తప్పవని హెచ్చరించారు.

# దేశసంపదను సంపన్నులకు దోచిపెట్టిన ఘనత ప్రధాని మోదీదే

### టిపిసిసి ప్రచారకమిటిచైర్మన్ మధుయాష్కిగౌడ్



**ప్రజాపక్షం/కల్వకుర్తి :** దేశసంపదను సంపన్నులకుదోచిపెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడిదేనని టిపిసిసి ప్రచారకమిటిచైర్మన్ మధుయాష్కిగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని మాజీమంత్రి చిత్తరంజన్‌దాస్ నివాసంలో ఎంఎల్ఏ కసిరెడ్డినారాయణరెడ్డి, జడ్పీవైస్‌చైర్మన్ బాలాజిసింగ్‌లతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలనుదోచుకొని సంపన్నులకు కట్టబెట్టారని విమర్శించారు. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వికసిత్ భారత్ అని ప్రచారంచేస్తూ వికటించిన భారత్‌లా మార్చారని ఆయన ఆరోపించారు. సామాన్యప్రజలకు అందుబాటులో ఉన్న నిత్యావసర ధరలు, గ్యాస్‌ధరలు ఇతరవాటిపై పన్నులను అధికంగామోపి మోడిప్రభుత్వం ప్రజలను దోచుకున్నారని అన్నారు. ప్రజారంజక పాలనను అందించేందుకు ప్రజలుమార్పు కోరుతూ ప్రజలందరూ ఇండియాకూటమివైపు ఉన్నారని అన్నారు. ప్రజలను మోసంచేయడమే మోడి గ్యారంటీలుగా పెట్టుకున్నారని విమర్శించారు. భారత్‌జోడోన్యాయయాత్ర ద్వారా దేశసంపదను సమానంగా ప్రజలందరికి పంచేందుకే రాహుల్‌గాంధీ చేపట్టారని తెలిపారు. బిజెపి పాలనపై ప్రజలందరూ విసిగిపోయి ఉన్నారని బిజెపి గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలోలేరన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరాశోభన్, మాజీసర్పంచ్ ఆనంద్‌కుమార్, వెంకటేష్, చంద్రకాంత్, సురేందర్‌రెడ్డి ఉన్నారు.



## సోనియాగాంధీ రుణం తీర్చుకుందాం

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇచ్చిందని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లురవితోపాటు కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థులను గెలిపించి తల్లి సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని ఎక్సైజ్ టూరిజంశాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని సాతాపూర్, దేవునితిర్మలాపూర్, పెద్దకొత్తపల్లి గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని మంత్రిజూపల్లి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అమలుచేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలతోపాటు మరిన్ని పథకాలు అమలుచేయాలంటే కాంగ్రెస్‌ప్రభుత్వం రావాలని, డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపిపి సూర్యప్రతాప్ గౌడ్, గోపాల్‌రావు, కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు శివరావు, కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ అభిమానులు పాల్గొన్నారు. అనంతరం శివరావు ఆధ్వర్యంలో సాతాపూర్ గ్రామంలో వందబైక్‌లతో ర్యాలీ నిర్వహించారు.

## వనపర్తి జిల్లాలో 144 సిఆర్పిసి సెక్షన్

### జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి

**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** ఈ నెల 13న తేదీన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా వనపర్తి జిల్లాలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలు చేయాలని జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఈ నెల 11 నుంచి 14 సాయంత్రం 6 గంటల వరకు జిల్లాలో 144 సిఆర్‌పిసి సెక్షన్ అమలులో ఉంటుంది. పోలీస్ అధికారులకు , సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురి చేస్తే వారిపైన , నియోజకవర్గం కానీ ప్రజలు కానీ మొదలైన వారు ఉండకూడదని అలా ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే అలా గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సివిజిల్ అప్‌లో కాని, డయల్ 100కి దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

## బిఆర్ఎస్ నాయకులపై అక్రమకేసులు

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : అధికారాన్ని అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ నాయకులపై అక్రమ పోలీసు కేసులుపెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్‌లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ మర్రిజనార్ధన్‌రెడ్డితో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, పోలీసులు అధికారపార్టీకితొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అబద్ధపుహామీలనిచ్చినమెట్లపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌వాటిని అమలుచేయడంలో విఫలమైందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేయవద్దన్నారు. కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సోషల్‌మీడియా ఇంచార్జ్ అభిలాష్‌రావు, పార్టీ నాయకులు నాగంశశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని విధాల అభివృద్ధి



**ప్రజాపక్షం / కొత్తకోట :** దేశ వ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ నేత రాచాల యుగంధర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం కొత్తకోట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీకార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీజేపీ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని, ప్రధానిగా ఓబీసీకి చెందిన మోడీ ఉన్నప్పటికి బీసీలకు న్యాయం జరగలేదన్నారు. చట్ట సభల్లో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ కులగణన, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించకుండా అన్యాయం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ నేతృత్వంలోనే బీసీల ఆకాంక్షలు నెరవేరుతాయని, అందుకోసం ఆ కూటమిని అధికారంలోకి తేవడానికి బీసీ శ్రేణులంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయేజ్ , గిన్నె శ్రీనివాస్ రెడ్డి, మహదేవన్ గౌడ్ , నారాయణ, రాంమోహన్ రెడ్డి, అంజన్నయాదవ్ , శివయాదవ్ , మహేందర్ నాయుడు, శంకర్ యాదవ్ , రాజు, కైసర్ , ఖాజా మైనోద్దీన్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు



**ప్రజాపక్షం/శ్రీరంగాపురం :** మండల వెంకటాపురం గ్రామం నుంచి ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపుగా 60 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మల్లురవి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి మల్లురవి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సముచితస్థానం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, వెంకటపురం గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన చివరిరోజు ప్రచారం

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం పెబ్బేరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం ముగియడంతో ఆయా పార్టీలు తమ రాష్ట్ర స్థాయి నాయకులతో ప్రచారం అట్టహాసంగా నిర్వహించారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పెబ్బేరు పుర వీధుల గుండా భారీ ప్రచారం నిర్వహించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించమని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అశేష జనంతో మల్లు రవిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# భారీగా మద్యం పట్టివేత..!

### గోవా టు విజయవాడకు తరలింపు...?

### రెండు కోట్ల ఏడు లక్షల 36 వేల విలువ గల మద్యం



**ప్రజాపక్షం/బాలానగర్ :** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ లో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడింది.విశ్వసనీయ సమాచారం రావడంతో ఎస్సై తిరుపాజి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించిపట్టుకోవడం జరిగిందని మహబూబ్‌నగర్ డిఎస్పి వెంకటేశ్వర్లు మీడియాకు తెలిపారు.ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు స్థానిక మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు.పార్లమెంటు ఎన్నికలు జరుతున్న నేపథ్యంలో గోవా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వజవాడకు తరలించేందుకు ఓ కంటైనర్ ద్వారా అక్రమ రవాణాకు పన్నాగం పద్దారని తెలిపారు.కంటైనర్‌ని మద్యన్ని తరలిస్తున్న విషయం అడ్డాకుల ఎస్సైకి సమాచారం రావడంతో స్థానిక పోలీసులకు అలర్ట్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి బాల్‌నగర్ ఎస్సై తిరుపాజి ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో కంటైనర్ బండి ఆపి డ్రైవర్‌ని విచారిస్తే మద్యాన్ని తరలిస్తున్న విషయాన్ని ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. ఇది మధ్యమా కాదా అనే విషయాన్ని స్పష్టత కోసం సంబంధిత ఎక్సైజ్ వారికి పంపిస్తే వారు కూడా కన్ఫామ్ చేశారని వెల్లడించారు.పంచానామా చేయగా 2000కాటన్ లు ఉన్నాయని సుమారు 18 వేల పైగా లీటర్ల లిక్కర్ ను స్వాధీన పరచుకోవడం జరిగిందని తెలిపారు. వీటి విలువ సుమారు రుండుకోట్ల ఏడు లక్షలు 36 వేల రూపాయలు ఉంటుందని ఈ వ్యవహారానికి సంబంధించి ఇద్దరు వ్యక్తులు దొరికారని తెలిపారు.గోవా నుంచి మద్యం వస్తుందని చెప్పారని గోవా నుంచి వచ్చిన డ్రైవరు బెల్గాం వద్దకు వచ్చి వెళ్ళిపోయారని వివరించారు బెల్గాం దగ్గరిప్పుడు పట్టుబడ్డ వీరికి అప్పజెప్పడంజరిగిందన్నారు. వారు రాజమండ్రి దగ్గరికి వచ్చినాక ఫోన్ చేయమన్నారు.ఇందులో రాజకీయం కోణం ఉందా మరి ఇతర కారణాలు ఉన్నాయో విచారణ పూర్తయిన తర్వాత తెలుస్తుందని తెలిపారు.త్వరలో అందరిని అరెస్టు చేస్తామని ఆ తర్వాత మీడియా ద్వారా అన్ని విషయాలు వెల్లడిస్తామని ఎడిఎస్పి వెంకటేశ్వర్లు వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్,బాలానగర్ ఎస్సై తిరుపాజి ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక పోలీసులు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆపరేషన్..!**

స్థానిక పోలీసులు ఎస్సై తిరుపాజి వారి సిబ్బంది సహకారంతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది జెయింట్ యాక్షన్ తోనే ఇంత భారీ మద్యం తరలింపును చేధించడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషనర్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ ఆర్ కిషన్ తిరుపాజితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం గోవా నుంచి ఆంధ్రప్రదేశ్ రాజమండ్రి వరకు మద్యాన్ని రవాణా చేయడం జరిగిందన్నారు. మద్యాన్ని తరలిస్తున్న వెహికల్ నెంబర్ ఇన్ఫర్మేషన్ తమకు రావడంతో బాలానగర్‌లో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని వివరించారు. 2000 మద్యం డబ్బాలు ఉన్నాయని, అందులో గ్రీన్ రాయల్, రాయల్ బ్లూ ,మద్యం బాటిళ్లు ఉన్నాయని తెలిపారు. వీటి మొత్తం వాల్యూ 18,200 మీటర్లని, రెండు కోట్ల ఏడు లక్షలు 36 వేల రూపాయలు ఉంటుందన్నారు. గోవా నుంచి ఏపీ రాజమండ్రికి వెళ్తుందని డ్రైవర్ చెప్పారన్నారు. డ్రైవర్లు లాల్ భారత్ తావ్, ఉద్ధవ్ పాండులు గోవా రాష్ట్రం కు చెందిన వారన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన పెద్ద భారీ మద్యం తరలింపు కేసును చేధించిన ఎస్సై తిరుపాజిని, ఎక్సైజ్ శాఖ సిబ్బందిని అభినందించారు.

## నర్వ పోలీసుల వాహనాల తనిఖీల్లో రూ.7 లక్షలు పట్టివేత

ప్రజాపక్షం / నర్వ : పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ చౌరస్తాలో పోలీసులు, ఎస్ఎస్‌టి టీమ్ వాహనాలు తనిఖీ నిర్వహించగా మహాలక్ష్మి వైన్స్ వారు పవన్ రెడ్డి, శంకర్ రెడ్డిల వాహనాలు తనకి నిర్వహించగా వద్ద నుండి 07 లక్షల రూపాయలను పట్టుకోని విచారించగా వారి వద్ద ఎలాంటి పత్రాలు వైన్స్ కు సంబంధిచిన డబ్బులుగా తెలిపారు. అట్టి అమౌంట్ కి ఎలాంటి రసీదు లేనందున అట్టి డబ్బులను సీజ్ చేసి గ్రీనియస్ కమీటీకి పంపించడం జరిగిందని నర్వ ఎస్ఐ కుర్మయ్య తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరైనా 50 వేల రూపాయల కంటే ఎక్కువగా డబ్బులను తీసుకువెళ్ళ రాదని ఒక వేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల అమౌంట్ సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## మల్దకల్‌కు డిప్యూటీ సిఎం భట్టి



**ప్రజాపక్షం / మల్దకల్ :** పార్లమెంటు ఎన్నికల్లో సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కి మద్దతుగా మల్దకల్ మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం వచ్చిన డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు కి కాంగ్రెస్ ఇంచార్జి సరిత తిరుపతయ్య ఆదేశాల మేరకు గజమాలతో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ బిజ్వారం సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి, పెద్దపల్లి అల్వాల్ రాజశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో 300 మంది కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. వీరి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి సత్య రెడ్డి, కొంకల గోకారన్న, వడ్డే గోపాల్, తెలుగు కృష్ణమూర్తి , డైనమిక్ లీడర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బిఆర్ఎస్‌దే గెలుపు

### మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/జడ్చర్ల:** లోక్ సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దే గెలుపు అని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నాడు జడ్చర్ల క్యాంపు కార్యాలయం ఆవరణలో ఆయన ముఖ్య కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13వ తేదిన జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి ఘనవిజయం సాధిస్తాడని తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు గుర్తు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామిలను నిలబెట్టుకోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. అదే విధంగా ఇటీవల ఎంపికైన అనేకమంది నేతలు ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను ఆదరించాలి

**ప్రజాపక్షం / మల్దకల్ :** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిచాలని కోరుతూ మల్దకల్ మండలం పరిధిలోని శేషంపల్లి గ్రామంలో శనివారం మల్దకల్ సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిఆర్ఎస్ తోనే చెందిందని, మరో అవకాశం కల్పించాలని తిమ్మారెడ్డి కోరారు. అదే విధంగా మల్దకల్ మండల పరిధిలోని అడవి రావులచెరువు గ్రామంలో సర్పంచ్ పద్మ కర్రెన్న ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని నాగర్ కర్నూల్ టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

## ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

### కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** పార్లమెంట్ ఎన్నికలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని జిల్లావ్యాప్తంగా వందశాతం పోలింగ్ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటుహక్కును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న ఉదయం 7గంటలనుంచి సాయంత్రం 6గంటలవరకు పోలింగ్ కొనసాగుతుందని వాస్తవానికి ప్రతిసారి సాయంత్రం 5గంటలవరకే పోలింగ్ గడువు ముగిసేదని ఈసారి దానిని మరోగంటపాటు పొడిగించడం జరిగిందన్నారు. నిర్ణీతసమయంలోపు పోలింగ్‌కేంద్రంవద్దకు వచ్చిన వారికి సైతం ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారని తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలని, ప్రజాస్వామ్య ప్రాధాన్యతను చాటిచెప్పాలని సూచించారు. 18నుండి 19సంవత్సరాల యువతీ, యువకులు ఓటుహక్కు వినియోగించుకునే సంఖ్య 63,328 ఈనెల 13న జరిగే పోలింగ్‌లో పాల్గొని తొలి ఓటు అనుభూతి పొందాలన్నారు.



## రెండు తరాలకు సరిపడ అభివృద్ధి

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** వనపర్తి పట్టణ కేంద్రంలోని శనివారం ప్రచారం చివరి రోజు నిరంజన్ రెడ్డి ర్యాలీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగు అడుగునా పూలుజల్లి సన్మానం చేశారు. జమ్మిచెట్టు నుంచి ప్రారంభమైన ర్యాలీ గాంధీచౌక్ , అంబేద్కర్ చౌరస్తా, సంతా బజార్ , పీర్లగుట్టా, చందాపూర్ రోడ్ , రామాలయం వరకు చేరుకొని కార్నర్ మీటింగ్ లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజుల నుండి ప్రచారంలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రచారం ముగిసింది. ప్రజలు ఒక కార్యధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ నీ గెలిపించుటకు తమ బంధువులకు తమ సెల్ ఫోన్ ద్వారా కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ , జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ , గ్రంథాలయ మాజీ చైర్మన్ బి. లక్ష్మయ్య, పట్టణ అధ్యక్షులు పి. రమేష్ గౌడ్ , గంధం బాలపీరు, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల, ఆశోక్ , పట్టణ ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, మైనార్టీ నాయకులు గులాం ఖాదర్ ఖాన్ , జోహేబ్ హుస్సెన్ , యువత అధ్యక్షులు గిరి , మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నందిమల్ల శారద, కౌన్సిలర్స్ లక్ష్మీ నారాయణ, బండారు కృష్ణ, కంచె రవి, నాగన్నయాదవ్ , ఉంగుళం అలేఖ్య తిరుమల్ , ప్రేమ్‌నాథ్‌రెడ్డి, స్టార్ రహీం, పాషా , చిట్యాల రాము పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధిచేస్తా

**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్వతంత్ర ఎంపిగా ఒక్కసారి గెలిపిస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌పరిధిలోని ప్రాంతాన్ని ఆర్థికంగా అభివృద్ధిచేస్తానని ఇండిపెండెంట్ ఎంపి అభ్యర్థి బర్రెలక్క కర్నెశిరీష ఓటర్లను ఉద్దేశించి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగాఇండిపెండెంట్ అభ్యర్థి కర్నెశిరీషను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బర్రెలక్క ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపి అభ్యర్థి కర్నెశిరీష మాట్లాడుతూ ఇండిపెండెంట్‌గా ఎంపిగా పోటిచేశానని, ఎంపిగా గెలిపిస్తే ఈప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా కృషిచేస్తానని నాణ్యమైన విద్య, వైద్యం అందించడమే నాలక్ష్యమని ఒక్కసారి అవకాశం ఇస్తే ఈప్రాంతాన్ని అభివృద్ధిచేసి ఈప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం ఖాయం

ప్రజాపక్షం/నాగారం: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు గౌరీ ఎన్‌క్లేవ్ కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి మల్కాజ్‌గిరి పార్లమెంటు అభ్యర్థి హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఐదు గ్యారంటీలను అమలు చేసిందని, పార్టీ అభ్యర్థిని గెలిపించి



రాష్ట్ర అభివృద్ధి కృషి చేయాలన్నారు. పాండునాయక్,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## బైక్ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/కూకట్ పల్లి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ఆఖరి రోజు కావడంతో శనివారం కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ లో భారీ ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఇంచార్జ్ బండి రమేష్ హాజరై ప్రారంభించారు. అనంతరం బండి రమేష్ స్వయంగా బుల్లెట్ వాహనాన్ని నడిపి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. మూసాపేట చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆంజనేయ నగర్, ఐడిఎల్ రోడ్, వివేక్ నగర్ మీదుగా తిరిగి బాలాజీ నగర్ మెయిన్ రోడ్డు వరకు కొనసాగింది. వందల మంది యువకులు ద్విచక్ర వాహనాలతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కృష్ణ, రాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి ఎవరిని వరించేను?

### ముగిసిన ఎన్నికల ప్రచారం
### చీకటి మాటున ప్రచారం
### డబ్బు, మద్యం పంపిణీలకు ఎత్తుగడలు

ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: పార్లమెంటు ఎన్నికల ప్రక్రియలో కీలకమైన ప్రచార ఘట్టం శుక్రవారం సాయంత్రం ఐదు గంటలతో ముగిసింది. వీధుల్లో మైకుల హోరు, అభ్యర్థుల వాహనాల రణగొణ ధ్వనులు, ఇంటింటి ప్రచారం, ఆత్మీయ సమ్మేళనాలు, పాటల సందడి ముగిసాయి. దేశంలోనే అత్యధిక ఓటర్లతో అతి పెద్దదైన నియోజకవర్గంగా ప్రతిష్టాత్మకమైన మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గానికి 114 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా 77 ధరఖాస్తుల తిరస్కరణతో మిగిలిన 37 మందిలో 15 మంది అభ్యర్థుల ఉపసంహరణ అనంతరం 22 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గత పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ అభ్యర్థులైన ఈటెల రాజేందర్, పట్నం సునీతా రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిల మధ్యే పోటీ నెలకొంది. గత రెండు దశాబ్దాల కాలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి, ప్రధాని నరేంద్ర మోడీ ఛరిష్మాలతో బిజెపి, నాలుగు మాసాల కాలంలో చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాల అమలు, రాష్ట్ర సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వ పని తీరుతో కాంగ్రెస్, అధికారం కోల్పోయి ఒక్కొరొక్కరే పార్టీ వీడుతున్నప్పటికీ గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి








కార్యక్రమాలతో పాటు పార్టీ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ ఛరిష్మాలతో బిఆర్ఎస్ పార్టీలు ప్రచారం హోరాహోరీగా ప్రచారం కొనసాగించారు. గత నెల 16న రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికీ సార్వత్రిక ఎన్నికలు జరుగునున్నాయన్న సూచనలతో రెండు మాసాల క్రితం నుండే ఎన్నికల వేడి ప్రారంభమైంది. ముక్కోణ పోటీగా కొనసాగుతున్న మల్కాజిగిరి స్థానానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల కంటె ముందుగానే బిజెపి అభ్యర్థిగా ఈటెల రాజేందర్‌ను గత మార్చి లోనే పార్టీ అధిష్టానవర్గం ఖరారు కావటంతో ఎన్నికల ప్రచారంగా మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మల్కాజిగిరి నుండి ఆనంద్‌బాగ్ పురవీధుల్లో ప్రధాని నరేంద్రమోడీ రోడ్‌షోలో పాల్గొనటంతో ముందస్తుగానే ఎన్నికల వేడి ప్రారంభమవటంతో ఈటెల తన ప్రచారాన్ని జోరు పెంచారు. మల్కాజిగిరి పరిధిలోని విజయం సాధించిన ఏడుగురు ఎమ్మెల్యేలతో పాటు బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ పక్షాన మాజీ సిఎం కెసిఆర్ రెండు రోజుల క్రితం దుండిగల్ ప్రాంతంలో ప్రచారంలో పాల్గొనగా వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పార్లమెంటరీ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో 31 ప్రాంతాల్లో అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఇక కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రచార బాధ్యతలు తీసుకోగా పలు చోట్ల సిఎం రేవంత్‌రెడ్డి ప్రచారం చేసారు.

### చీకటి మాటున ప్రచారం

నిబంధనల మేరకు ప్రచారఘట్టం ముగిసినప్పటికీ పోటీలో ఉన్న పార్టీలన్నీ గుట్టు చప్పుడు కాకుండా ఓటర్లను ఆకట్టుకొనేందుకు కీలకమైన శని, ఆదివారాల్లో తమ వంతు ప్రయత్నాలు కొనసాగించనున్నాయి. చీకటి మాటున పచ్చ నోట్లు, మద్యం పంపిణీ పర్వానికి తెరలేచింది. మల్కాజిగిరి స్థానాన్ని ఎలాగైనా దక్కించుకోవాలన్న లక్ష్యంతో ప్రధాన పోటీలో ఉన్న బిజెపి,బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపోటములపై డబ్బుల ప్రభావం కనపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఆయా ప్రాంతాల్లో అభ్యర్థులు ఓటుకు భారీ ఎత్తున నజరానాలు ఇచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఎన్నికల నిర్వహణాధికారులు, షాడో టీంల కళ్లు కప్పే విధంగా మూడు పార్టీలకు చెందిన అభ్యర్థులు ముందస్తు ప్రణాళిక ప్రకారం వివిధ ప్రాంతాల్లో కీలకమైన పార్టీ నేతలను నియమించుకొని వారి ద్వారా పోలింగ్ తేదీకి మిగిలిన కొద్ది గంటల్లోనే ఓటర్లను ఆకర్షించేందుకు అన్ని రకాల యత్నాలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఓటరు స్లిప్పులు అందాయా అన్న పేరిట ఓటర్లను కల్సుకోవటం, ఆయా ప్రాంతాలు, అపార్ట్‌మెంటు సంక్షేమ సంఘాలు, కుల సంఘాల ప్రతినిధుల ద్వారా నోట్ల పంపిణీ చేయనున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### బిజెపి నాయకులు

## ఎన్నికల నిబంధనలు పాటించడం లేదు

### టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్

ప్రజాపక్షం/హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా లు ఎన్నికల నిబంధనలు విచ్చలవిడిగా ఉల్లంగిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు నిరంజన్ ఆరోపించారు. వీరిద్దరు కాంగ్రెస్ పార్టీని, నాయకులను వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారన్నారు. ఇది మోడీ కండక్ట్ లా ఉందని, మొడల్ ఎలక్షన్ కండక్ట్ లా లేదని అన్నారు. నిబంధనలు పాటించని నిబంధనలు ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించకపోతే కమిషన్ ఎందుకు..అని కూడా ప్రశ్నించారు. మోడీని అదుపు చేస్తారా.. లేదా. లేక నిబంధనలు రద్దు చేసుకోండని ఆగ్రహం వ్యక్తపర్చారు. మోడీ పిల్లలతో ప్రచారం చేసుకుంటున్నారు..పాకిస్తాన్ కు కాంగ్రెస్ కు సంబంధం ఉందని మోడీ అంటున్నారు ఇది ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లు కాదా అని పేర్కొన్నారు. గతంలో నవాజ్ షరీఫ్ పుట్టిన రోజు నాడు మోడీ అకస్మాత్తుగా వెళ్లి కలిసి వచ్చారు. పాక్‌పై ఎవరికి ప్రేమ ఉందో తెలుస్తునే ఉందన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా ప్రచారం

### ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



ప్రజాపక్షం/దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్‌లో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మద్దతుగా ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ కూడా కారుగుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ పిఎసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వీరేష్, అక్రమ్, గణేష్, ప్రభు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో ప్రచార హోరు

ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఎన్నికల ప్రచారానికి చివరి రోజైన శుక్రవారం ప్రధాన పార్టీలైన బిఆర్ఎస్,కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల పక్షాన ఆయా పార్టీలకు చెందిన కార్పొరేటర్లు, స్థానిక నాయకులు కార్యకర్తలు, మహిళా నేతలతో కల్సి వాడవాడలా ప్రచారాన్ని ఉధృతం చేసారు.బిఆర్ఎస్‌కు చెందిన మల్కాజిగిరి కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్ ఆధ్వర్యంలో గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఐఎన్ నగర్, ఉత్తమ్‌నగర్, ఏకలవ్యనగర్ ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలంటూ కోరారు. బిజెపికి చెందిన మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్ యాదవ్ నేతృత్వంలో పార్టీకి చెందిన మహిపాల్ రెడ్డి, మాణిక్యరెడ్డి, చంద్రశేఖర్ యాదవ్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు సాయిబాబు, జగదీష్ యాదవ్, భరత్, లింగారావ్, వెంకటేష్, శివ, భానుప్రకాష్ తదితరులతో కల్సి బూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించి సమీప ప్రాంతాల్లో ఓటర్లను కల్సుకొంటూ బిజెపి అభ్యర్థి ఈటెలను గెలిపించటం ద్వారా ప్రగతికి దోహదపడుదామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో చంద్రశేఖర్, సిఎల్ యాదగిరి, డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, సత్యమూర్తి, బికె శ్రీనివాస్, బాబు, సత్యనారాయణ, మోయిన్, గద్వాల్ జ్యోతి, పద్మ, జలేందర్‌రెడ్డి, వెంకు, బ్రహ్మచారి, నయీం ఖాన్ తదితరులతో కల్సి కాంగ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డిని గెలిపించాలంటూ డివిజన్ పరిధిలోని దుర్గనగర్, దొడ్ల బస్తీ, ప్రశాంత్ నగర్ తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీసులు

ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి అంజయ్య నగర్ లో నివాసముంటున్న సాయి కుమార్ అనే వ్యక్తి గత కొన్ని మానసిక కారణాలతో, విసిగి చెంది ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధం అయ్యాడు. తను చని పోతున్నా అని అర్ధరాత్రి ఏలూరులో ఉంటున్న తన బావ కు ఫోన్ చేసి జాగ్రత అంటూ ఫోన్ కట్ చేశాడు. వెంటనే తన బావ అయిన అనిల్ జగత్ గిరి గుట్ట పోలీసులకు సమాచారం ఇవ్వగా,ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా సాయి కుమార్ ను అడ్రెస్స్ ట్రేస్ చేసిన పోలీసులు.హుటా హుటిన అ క్కడికి చేరకుని ఆత్మ హత్య సిద్ధం అయ్యి ఉరివేసుకుంటుండగా అతడి ప్రాణాలను కాపాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి సమయం లో సకాలంలో స్పందించి సాయి కుమార్ ను రక్షించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికి, పెట్రోల్ మొబైల్ పోలీసులు గోపాల్, వినయ్ లకు సాయి కుటుంబ సభ్యులు అనిల్ కృతజ్ఞతలు తెలిపగా. విధుల్లో చాకచక్యంగా వ్యవరించిన తమ సిబ్బంది ని సీఐ క్రాంతి అభినందించారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం ఓటర్లు 98,4068 మంది ఓటర్లు ఉన్నారు. జిల్లాలో మొత్తం 1133 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయి. పరిగిలో 305 పోలింగ్ స్టేషన్లు , వికారాబాద్‌లో 284 , తాండూర్‌లో 269 , మూడు నియోజకవర్గంలో ని స్టేషన్లు చేవెళ్ల ఎంపి పరిధిలోకి వస్తాయి అని అన్నారు. కొడంగల్ 275 మహబుబ్‌నగర్‌లోకి వస్తాయని తెలిపారు. వికారాబాద్ జిల్లాలో సోష్టల్ బ్యాలేట్ ను 7248మంది ఉపయోగించారు. ఇందులో పరిగి ,వికారాబాద్, తాండూర్ మూడు నియోజకవర్గంలో6516 ఉన్నాయి .కొడంగల్‌లోని పోస్టల్ బ్యాలేట్ 732మంది ఉపయోగించారు అన్నారు. మహబుబ్‌నాగర్ పంపించడం జరిగింది అని అన్నారు. అసెంబ్లి ఎన్నికలు ప్రశాంతంగాముగిసినట్లే ,పార్లమెంటు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి ప్రజలు నాయకుల సహకారించాలని అన్నారు

## పాలమూరు అభివృద్ధిలో నా శ్రమ ఉంది

### విలేకరుల సమావేశంలో బిజెపి ఎంపి అభ్యర్థి డికె అరుణ



ప్రజాపక్షం / కొడంగల్ : నరేంద్రమోది మరోమారు ప్రదాన మంత్రి కావాలని గ్రామగ్రామాన తెలంగాణ ప్రజలంత దేశం కోసం అభివృద్ధి కోసం ఓటు వేయాలని కంకణం కట్టుకున్నారని పాలమూర్ జిల్లా ఎంపి అభ్యర్థి డికె అరుణ అన్నారు. శనివారం కొడంగల్ మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మురళీధర్‌రెడ్డితో పాటు దాదాపు 100 మంది కార్యకర్తలు నాయకులు డికె అరుణ సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పున్నంచంద్ లహోటి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాలమూర్ జిల్లా అభివృద్ధిలో నా శ్రమ కష్టం ఉందన్నారు. కల్వకుర్తి నుంచి కొడంగల్‌కు వలస వచ్చిన రేవంత్‌రెడ్డి కొడంగల్‌ను ఏం అభివృద్ధి చేశారో నిరూపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు సర్వేష్, న్యాయవాది బస్వరాజ్, శేఖర్, రాజు, ప్రతప్ రెడ్డి, సాయిలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబద్ధాల బిజెపిని ఓడించండి

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా సీపీఐ ఆధ్వర్యంలో సునీతా మహేందర్ రెడ్డి గెలుపుకై విస్తృత ప్రచారం చేయడం జరిగింది. కుత్బుల్లాపూర్ మండలం లోని జగద్గిరిగుట్ట, గిరినగర్లో హరినాథ్, సహదేవరెడ్డిలు, బాచుపల్లి మండలంలో శ్రీనివాస్, యాదయ్యలు, దుండిగల్ మండలంలో భిక్షపతి, శ్రీనివాస్‌లు నాయకత్వం వహించి వాడ వాడలా సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల హక్కులు, రాజ్యాంగం కాపాడబడలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని, ఐక్య భారత్ కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, బిజెపి భారత్‌ను విడగొటుతుందని, బిజెపి ప్రజలదగ్గర జిఎస్టీ పేరుతో డబ్బులు వసూలు చేసి సంపన్నులు తీసుకున్న బ్యాంక్ రుణాలు లక్షల కోట్లు మాఫీ చేసి సంపన్నులకు లాభం, పేద ప్రజలకు శాపంగా మారిందన్నారు. బిజెపి కార్యకర్తలు పేద ప్రజలకు ఉచితాలు ఎందుకు అని ప్రశ్నిస్తున్నారు. కానీ సంపన్నులకు రుణ మాఫీ ఎందుకు చేస్తున్నారో అడగట్లేదని కేవలం మతం పేరుతో చూడకుండా ప్రజల వైపు నుండి ఆలోచించే పార్టీలు వామపక్షాలని కావున సిపిఐ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, మహిళా సమా ఖ్య అధ్యక్షురాలు హైమవతి, భాగ్యమ్మ, బాలమని, చంద్రమ్మ, సీపీఐ నా యకులు వెంకటేష్, శేఖర్, సుధాకర్, శ్రీనివాస్ చారి, ఇమామ్, రాజు,నర్సింహ, మహేందర్,భీమేష్, నాగయ్య,లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

### మతతత్వ పార్టీ కావాలా..

## లౌకికవాద కాంగ్రెస్ కావాలా?

### స్పీకర్ ప్రసాద్‌కుమార్

ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి : వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డితో క లిసి వికారాబాద్ జిల్లా కేంద్రంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్‌ర్యాలీలో స్పీకర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల్లో మతతత్వ పార్టీ బిజెపి కావాలా, లౌకిక వాదం సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ కావాలా ప్రజలే ఆలోచించుకోవాలని వికారాబాద్ ఎమ్మెలే స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. ఈనెల 1వ తేదీన జరగబోయే ఎన్నికల్లో మన చేవేళ్ల పార్లమెంటు అభ్యర్థి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అనంతరం విలేకరులతో సమావేశంలో ఎంపి రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ తనపై ఆరోపణలు చేయడం కాదని దమ్ముంటే నా ముందుకు వచ్చి కుజువు



చూపించి నిరూపించాలని నా మొత్తం అస్తిని రాసి ఇస్తానిని కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రంజిత్‌రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ చెయ్యి చెయ్యి కలిపి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. బిజెపి మ్యానిఫెస్టులో బిసి అంశం ఒక్కటి కూడా చెర్చలేదన్నారు. 13 న జరిగే ఓటింగ్ ప్రతి ఒక్కరూ పాల్గొని ఓటు హక్కును వనియోగించుకుని మీకు అందుబాటులో ఉన్న నన్ను గెలిపించుకోవాలని అన్నారు.

## ఓటు మన జీవితాన్ని మారుస్తుంది

### ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్



ప్రజాపక్షం/జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఓటు నమోదు చేసుకుని ఓటర్ లిస్ట్‌లో పేరు వచ్చిన యువతీ యువకులతో ఐఎన్‌టి యుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రతి భారత పౌరులకి ఓటు వేసే ప్రాథమిక హక్కు కలిగించారు. ప్రజలచే ఎన్నుకోబడిన పాలకులు 5 సంవత్సరాలు సేవ చేయవలసి ఉంటుంది 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారత పౌరుడికి ఓటు హక్కు కలిగి ఉంటుంది. ఈ ఓటును కొంతమంది స్వార్ధ రాజకీయాలకు ఉపయోగించుకొని దుర్వినియోగం చేస్తున్నారు. భారత యువత ఓటు విలువ తెలుసుకొని మన భవిష్యత్తును మార్చే ఓటు పవిత్రమైనది. ఓటును నోటుకు అమ్ముకోకుండా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ఓటు వేయాలని మన భవిష్యత్ మనం మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ, బత్తిని నాగమణి, తిరుపతమ్మ, యువ ఓటర్లు పాల్గొన్నారు. ఓటు ఎలా వేయాలని ఇవి ప్యాడ్ ద్వారా వివరించారు. ఓటు విలువ తెలుసుకో భవిష్యత్తు మార్చుకో అని యువతకు పిలుపునిచ్చారు.

## ముగిసిన ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/మల్కాజిగిరి: మల్కాజిగిరి పార్లమెంటరీ పరిధిలోని మల్కాజిగిరి అసెంబ్లీ సెగ్మెంట్‌లో శుక్రవారంతో ఎన్నికల ప్రచారం ముగిసింది. గత రెం డు నెలల నుండి హోరెత్తిన మైకులు, ఇంటింటి ప్రచారాలు, రోడ్‌షోలు, కాలనీ, కుల సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమ్మేళనాలు ముగిసాయి. మల్కాజిగిరి పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో మల్కాజిగిరి సెగ్మెంటు ఈ ఎన్నికల్లో కీలకంగా మారింది. ఎంపి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా రెడ్డి విజయానికి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి ప్రస్తుత ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిలు ప్రచార బాధ్యతలు తీసుకొని గత నెల రోజులుగా ప్రచార హోరు కొనసాగించారు. ఇక బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ పలు ప్రాంతాల్లో స్వయంగా తిరుగుతూ ప్రచారం నిర్వహించగా గత మార్చి మాసంలో ప్రధాని నరేంద్ర మోడి మల్కాజిగిరి నుండి ఆనంద్ బాగ్ వరకు రోడ్ షోలో పాల్గొన్నారు. బిఆర్ఎస్‌కు చెం దిన మల్కాజిగిరి కార్పొరేటర్ మేకల సునీతా రాముయాదవ్, బిజెపికి చెం దిన మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీతా శేఖర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్‌లు ఇం టింటికీ పలు సార్లు కార్యకర్తలతో తిరిగి కరపత్రాల పంపిణీ చేస్తూ ఆయా పా ర్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. కాం గ్రెస్ అభ్యర్థి సునీతారెడ్డి విజయానికి సిపిఐ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు.

### అవాంఛనీయ ఘటనలు జరగకుండా

## భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు



ప్రజాపక్షం/మల్కాజిగిరి: ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా సోమవారం జరిగే పార్లమెంటు ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు పటిష్టమైన భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్‌జోషి తెలిపారు. శుక్రవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆయన పోలీసు బందోబస్తు వివరాలను తెలియచేస్తూ ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల కోడ్‌ను అమలు చేస్తున్నామన్నారు. దేశంలోనే అతి పెద్దదైన రాచకొండ కమిషనరేట్ పరిధిలో 62లక్షల జనాభాతో ఐదు నియోజకవర్గాలకు సంబంధించి 34 లక్షల ఓటర్లు ఉన్నారన్నారు. కమిషనరేట్ పరిధిలోని 3396 పోలింగ్ స్టేషన్లలో 553 సమస్యాత్మక పోలింగ్ ప్రాంతాలుగా గుర్తించి అదనపు భద్రతా ఏర్పాటు చేసామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి తమ పరిధిలో ఏర్పాటు చేసిన 16 చెక్ పోస్టులల తనిఖీలు కొనసాగిస్తున్నామని, ఇప్పటి వరకు 11.9 కోట్ల రూపాయలు స్వాధీనపరచుకొన్నామన్నారు. 12242 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవటంతో పాటు 30 నార్కొటిక్ కేసులు నమోదు చేసామని, 10 లక్షల రూపాయల విలువైన గృహోపకరణ సామగ్రి సైతం సీజ్ చేసామన్నారు. 4892 మంది రౌడీ షీటర్లు, పాత నేరస్తులను బైండోవర్ చేసామని, 806 గన్స్ డిపాజిట్ చేసుకొన్నామన్నారు. పోలింగ్ స్టేషన్లతో పాటు పోలింగ్ నిర్వహన కోసం 8500 మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారన్నారు.

## జయసింహ నేతృత్వంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ



ప్రజాపక్షం/హైదరాబాద్ : బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠా జయసింహ నేతృత్వంలో ముషీరాబాద్‌లో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంఎల్ఏ ముఠా గోపాల్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి విశేష బిఆర్ఎస్‌కు విశేషంగా స్పందన లభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గత నాలుగైదు నెలలుగా చూస్తున్న ప్రజలు కెసిఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. ప్రజల్లో ఉండి వారి సమస్యలు పరిష్కరించే సత్తా బిఆర్ఎస్ పార్టీకే ఉందని, బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజకవర్గానికి ఏం చేశారో అందరికి తెలుసని అన్నారు. ఐదేళ్లు కనిపించకుండా పోయి మళ్లీ ఎన్నికలు రాగానే బస్తీల్లో ప్రత్యక్షమైన కిషన్ రెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మాటిమాటికి పార్టీలు మార్చే నాగేందర్‌కు డిపాజిట్ దక్కదన్నారు. సికింద్రాబాద్‌లో పద్మారావు విజయం ఖాయమని గోపాల్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు టి. సోమ సుందర్, ఎడ్ల హరిబాబు యాదవ్, శ్రీధర్ రెడ్డి, ఆరుణ్ కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎయిర్‌టెల్ రాజు, సి.హెచ్.భాస్కర్ నేత తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ వర్గాలను ఓటు బ్యాంకుగా చూస్తున్న కాంగ్రెస్

### మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



ప్రజాపక్షం / హైదరాబాద్: దేశంలోని ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలను కాంగ్రెస్ పార్టీ కేవలం ఓటు బ్యాంకు చూస్తున్నదే తప్ప ఆ వర్గాలకు చేసిన మేలు ఏమీ లేదని రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ విమర్శించారు. ముస్లిం వర్గాల్లో చాలామందికి బిసి, ఓబిసి కింద పేద ముస్లింలకు రిజర్వేషన్లు అందుతున్నదని, వారికి మతాల పరంగా రిజర్వేషన్లు అవసరం లేదని బిజెపి చెబుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా ఆయన మహేంద్ర హిల్స్‌లోని బిజెపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అనగారిన వర్గాలను అణచివేస్తున్నదని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఈ వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని, అయినప్పటికీ కళ్ళు ఉన్న కబోదులు లాగా కాంగ్రెస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. గరీబి హటావో అని రాహుల్ గాంధీ నానమ్మ అయిన ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్నప్పుడు చెప్పారని అవే మాటలు ఇప్పుడు రాహుల్ గాంధీ చెబుతున్నారని ఈటల రాజేందర్ అన్నారు. పేర్కొన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో గరీబి హటావో నినాదం ఎక్కడికి వెళ్లిందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయమంటే రాహుల్ ప్రధాని అయిన తర్వాత చేస్తాను అని రేవంత్ రెడ్డి అంటున్నారని కానీ ఈ మాట అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎందుకు చెప్పలేదని, ప్రజలు ఈ విషయంపై ముఖ్యమంత్రి నిలదీయాలని సూచించారు.

### ప్రధాని నరేంద్ర మోదీకి లొంగనందుకే..

## కవితను జైలుకు పంపించారు




### మతం పేరిట ఏనాడూ రాజకీయం చేయలేదు

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు

ప్రజాపక్షం/హైదరాబాద్ : తాము ప్రధాని మోదీకి లొంగనందుకే తమ చెల్లెలు కవితపై అక్రమ కేసులు పెట్టి, జైలుకు పంపారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు విమర్శించారు. కేసులకు భయపడేదిలేదని, తల తెగినా మోదీకి తలవంచమన్నారు. సికింద్రాబాద్ లోక్‌సభ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్ధతుగా ముషీరాబాద్ కశిష్ ఫంక్షన్‌హాల్లో బిఆర్ఎస్ సీనియర్ నేత ముఠా జయసింహ ఆధ్వర్యంలో మైనారిటీ కమిటీల సమావేశం జరిగింది. అలాగే జూబ్లీహిల్స్, ఖైరతాబాద్ తదితర నియోజకవర్గాలలో జరిగిన సమావేశాలలో కెటిఆర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపిని ఎదుర్కొనే శక్తి బిఆర్ఎస్‌కే ఉన్నదని పునరుద్ఘాటించారు. బిఆర్ఎస్ మతసామరస్యాన్ని కాపాడిందని, మతం పేరిట ఏనాడు రాజకీయం చేయలేదని అన్నారు. ఇచ్చిన హామీలను విస్మరించడంలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు అబద్దాలకు అంబాసిడర్‌గా నిలిచారని విమర్శించారు. రాహుల్ గాంధీకి మోదీని ఎదుర్కొనే శక్తి లేదన్నారు. రేవంత్ రెడ్డి సైతం బిజెపితో కుమ్మక్కైయ్యారని, ఎన్నికల తరువాత రేవంత్ రెడ్డి బిజెపిలో చేరుతారని బిజెపి నేతలే పేర్కొంటున్నారన్నారు. బిజెపి నాయకులు పేర్కొంటున్నట్లు దేశంలో హిందువులు ప్రమాదంలో లేరని, బిజెపి వల్లనే హిందుస్థాన్ ప్రమాదంలో ఉందన్నారు. తమకు 10 నుంచి 12 ఎంపి సీట్లను ఇస్తే కెసిఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారన్నారు. బడే బాయ్ మోడీ, చోటే బాయ్ రేవంత్ రెడ్డిలు ఇద్దరూ ఒక్కటేనని ఆరోపించారు. ఈ రెండు పార్టీలకు ఓట్లు వేస్తే అంతా వృదా అవుతాయన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి పద్మారావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి టి. పద్మారావు గౌడ్, ఎంఎల్ఏ ముఠా గోపాల్, మాజీ ఎంఎల్‌సి సలీం, మాజీ ఎంఎల్ఏ పి. విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ వి. శ్రీనివాస్ రెడ్డి, నాయకులు ఎడ్ల హరిబాబు యాదవ్, వై. శ్రీనివాస్ రావు, బింగి నవీన్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్‌కు అండర్సన్ గుడ్‌బై

### 20 ఏళ్ల కెరీర్‌కు ఫుల్‌స్టాప్!



**న్యూఢిల్లీ :** ఇంగ్లాండ్ స్టార్ పేస్ బౌలర్ జేమ్స్ అండర్సన్ అంతర్జాతీయ క్రికెట్‌కు శనివారం రిటైర్మెంట్ ప్రకటించాడు. 41 ఏళ్ల అండర్సన్ జులై 10న లార్డ్స్ మైదానం వేదికగా వెస్టిండీస్‌తో జరగనున్న టెస్టుతో తన క్రికెట్ కెరీర్ ముగియనున్నట్లు చెప్పాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన నిర్ణయాన్ని వెల్లడించాడు. 'ఈ వేసవిలో లార్డ్స్ వేదికగా ఆడనున్న తొలి టెస్ట్ నా కెరీర్‌లో ఆఖరి మ్యాచ్ కానుంది. ఈ 20ఏళ్లుగా నా దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉంది. దేశానికి ఆడడం కంటే పెద్ద కల ఇంకోటి లేదు. నా కెరీర్‌లో నాకు మద్దతుగా నిలిచిన కుటుంబ సభ్యులు, నా కోచ్‌లు, సహచర ప్లేయర్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇక క్రికెట్ నుంచి తప్పుకుని ఇతరులకు అవకాశం కల్పించేందుకు ఇదే సరైన సమయం అనుకుంటున్నాను' అని అండర్సన్ అన్నాడు. ఇక 2003లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన అండర్సన్ గత 20 ఏళ్లుగా ఇంగ్లాండుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. టెస్టుల్లో 700 వికెట్లు పడగొట్టిన తొలి ఇంగ్లాండ బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. ఇప్పటివరకు 187 టెస్టుల్లో ఏకంగా 700 వికెట్లు పడగొట్టాడు. అందులో 32సార్లు 5వికెట్లు, 23సార్లు 10వికెట్ల ప్రదర్శన చేశాడు. ఈ నేపథ్యంలో టెస్టుల్లో 700 వికెట్లు నేలకూల్చిన తొలి పేసర్‌గా కూడా రికార్డు కొట్టాడు. ఇక ఓవరాల్‌గా టెస్టుల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన మూడో బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఈ లిస్ట్‌లో శ్రీలంక దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరణ్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా, ఆస్ట్రేలియా లెజెండ్ బౌలర్ షేన్ వార్న్ 708తో రెండో స్థానంలో ఉన్నాడు. టెస్టుల్లోనే కాకుండా వన్డేల్లోనూ అండర్సన్ తన మార్క్ చూపించాడు. కెరీర్‌లో 194 వన్డే మ్యాచ్‌లు ఆడిన అండర్సన్ 269 వికెట్లు పడగొట్టి సత్తాచాటాడు. ఇక 19 టీ20 మ్యాచ్‌ల్లో 18 వికెట్లు తీశాడు. ఓవరాల్‌గా 400 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అండర్సన్ అన్ని ఫార్మాట్లలో కలిపి 987 వికెట్లు కూల్చాడు.

# చెన్నైకి ఏమైంది? సెకండ్ హాఫ్‌లో ఫ్లాప్ షో



**చెన్నై :** 2024 ఐపిఎల్ ఆరంభంలో వరుస విజయాలతో సునాయసంగా ప్లే ఆఫ్స్ చేరుతుందనుకున్న చెన్నై సూపర్‌కింగ్స్ ఇప్పుడు పోరాడుతోంది. ఈ సీజన్ సెకండ్ హాఫ్‌లో 5 మ్యాచ్‌ల్లో రెండే విజయాలు నమోదు చేసింది. ఇక ఓవరాల్‌గా ఇప్పటివరకు 12 మ్యాచ్‌లు ఆడిన చెన్నై సూపర్ కింగ్స్ 6 విజయాలతో పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో కొనసాగుతోంది. దీంతో చెన్నై ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఇకపై మిగిలిన చివరి రెండు మ్యాచ్‌ల్లో చెన్నై తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరి సీజన్ ప్రారంభంలో అదరగొట్టిన చెన్నై సెకండ హాఫ్‌లో తడబడడానికి గల కారణాలు ఏంటో తెలుసా?

**వేధిస్తున్న గాయాలు:** చెన్నై జట్టు లయను ఆటగాళ్ల గాయాలు దెబ్బతీశాయి. స్టార్ పేసర్ మతీషా పతిరణా గాయం కారణంగా కొన్ని మ్యాచ్‌లకు దూరం కావడం సీఎస్కేను దెబ్బ కొట్టింది. దీంతో పతిరణా ఐపిఎల్ నుంచి మధ్యలోనే శ్రీలంకకు వెళ్లిపోయాడు. దీపక్ చాహర్ కూడా గాయంతో బాధపడ్డాడు. సిమర్‌జీత్ సింగ్, తుషార్ దేశ్‌పాండే, శార్దూల్ ఠాకూర్, రిచర్డ్ గ్లీసన్ ఫర్వాలేదనిపిస్తున్నా సీఎస్కే బౌలింగ్ ఇంకా బలహీనంగానే కనిపిస్తోంది!

**పేలవమైన ఫామ్:** స్టార్ ప్లేయర్లు అజింక్యా రహానే, డేవన్ కాన్వే ఫామ్‌లో లేకపోవడం ప్రతికూలాంశంగా మారింది. ఆల్‌రౌండర్ మోయిన్ అలీ కూడా గుజరాత్‌తో మ్యాచ్‌లో మినహా చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఇక యంగ్ బ్యాటర్ శివమ్ దూబే తొలి ఆరు మ్యాచ్‌ల్లో 163.51 స్ట్రైక్ రేట్‌తో 242 పరుగులు చేశాడు. కానీ, తర్వాతి 6మ్యాచ్‌ల్లో ఏకంగా రెండు డకౌట్లు సహా మూడుసార్లు సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేరాడు.

**వాళ్లపైనే ఆధారపడడం:** జట్టులోని పలువురు ఆటగాళ్లపై చెన్నై ఎక్కువగా ఆధారపడుతోందని చెప్పవచ్చు. రుతురాజ్ గైక్వాడ శివమ్ దూబే, రవీంద్ర జడేజా త్రయంపై చెన్నై ఆ సీజన్‌లో ఎక్కువగా ఆధారపడింది. వరుస పరాజయాల్లో టాస్ కూడా ఓ మేరకు కీలక పాత్ర పోషించింది. ఫామ్, గాయాలకు తోడు టాస్ ఓడిపోవడం కూడా చెన్నై విజయాలకు బ్రేక్ పడినట్లైంది. ఇకనైనా పుంజుకొని మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో నెగ్గి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాలని చెన్నై ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



## అల్లు అర్జున్ భారీ క్రేజ్ విజువల్స్

ఇప్పుడు పాన్ ఇండియా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారీ చిత్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న అవైటెడ్ సినిమా పుష్ప 2 కూడా ఒకటి. మరి అల్లు అర్జున్ కి ఇప్పుడు పాన్ ఇండియా వైడ్ గా ఏ రేంజ్ క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. అయితే మన తెలుగు రాష్ట్రాల్లో కూడా అల్లు అర్జున్ క్రేజ్ కూడా ఏమాత్రం తక్కువ కాదు అటు ఆన్ లైన్ లోని ఇటు ఆఫ్ లైన్ లో కూడా సమానమైన క్రేజ్ బన్నీ సొంతం. అయితే అల్లు అర్జున్ తాజాగా నంద్యాల ప్రాంతంలో తన స్నేహితుడు శిల్ప రవీంద్ర రెడ్డి కోసం వెళ్ళాడు. ఇక్కడ తన కోసం వచ్చిన అభిమాన సందోహం చూసి సోషల్ మీడియాలో అంతా షాకవుతున్నారు. ఈ రేంజ్ తన కోసం అభిమానులు రావడంతో ఈ షాకింగ్ క్రేజ్ విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక అల్లు అర్జున్ నటిస్తున్న పుష్ప 2 షూట్ లో మళ్ళీ పాల్గొననుండగా ఈ అవైటెడ్ చిత్రం ఈ ఆగస్ట్ 15 న పాన్ ఇండియా భాషల్లో గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

## 'కృష్ణమ్మ' మొదటి రోజు వసూళ్లు ఇవే!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ కృష్ణమ్మ. ఈ చిత్రం మే 10, 2024 న వరల్ వైడ్‌గా థియేటర్లలోకి వచ్చింది. వి వి గోపాల కృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో అర్చన, కృష్ణ బురుగుల, అతిరా రాజ్, లక్ష్మ ణ్ మీసాల కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం మొదటి రోజు వరల్ వైడ్ గా సాధించిన వసూళ్ల వివరాలను మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ చిత్రం మొదటి రోజు కోటి రూపాయల గ్రాస్ వసూళ్లను రాబట్టడం జరిగింది. అయితే ఈ వీకెండ్ కి మంచి వసూళ్లు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. అరుణాచల క్రియేషన్స్ బ్యానప్ర కృష్ణ కొమ్మాలపాటి నిర్మించిన ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందించారు.







## డబుల్ ఇస్మార్ట్ లో క్రేజీ అంశం ఉందా!?

యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా దర్శకుడు మాస్ దర్శకుడు పూరి జగన్నాథ్ తెరకెక్కించిన సాలిడ్ హిట్ చిత్రం ఇస్మార్ట్ శంకర్ కోసం తెలిసిందే. మరి ఈ చిత్రంకి క్రేజీ సీక్వెల్ డబుల్ ఇస్మార్ట్ ఇప్పుడు దానికి మించి భారీ లెవెల్లో ప్లాన్ చేస్తున్నారు. అయితే ఈ అసలు ఈ చిత్రంలోనే క్రేజీ అంశం ఏదన్నా ఉంది అంటే ఒక మనిషికి మెమొరీ ట్రాన్స్ఫర్ చేసే కాన్సెప్ట్ మనిషి మెదడుకి చిప్ పెట్టడం అనేది పూరి జగన్నాథ్ సైడ్ నుంచి ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. అయితే ఇప్పుడు డబుల్ ఇస్మార్ట్‌లో రెండు చిప్‌లు పెడతారు అన్నట్టుగా క్రేజీ అంశం వినిపిస్తుంది. అంటే ఇస్మార్ట్ శంకర్ రోల్‌కే రెండు చిప్‌లు ఉంటాయని తెలుస్తుంది. అందుకే డబుల్ ఇస్మార్ట్ అంటూ టైటిల్ పెట్టారని వినిపిస్తుంది. పైగా లేటెస్ట్‌గా సోషల్ మీడియాలో గెటప్ శ్రీను ఇచ్చిన హిట్ కూడా వైరల్ గా మారుతుంది. దీనితో డబుల్ ఇస్మార్ట్‌లో ఇలాంటి ఒక ఊహించని ట్రీట్ ఉంటుందో లేదో అనేది వేచి చూడాలి.

## జాతీయ ఉద్యమంలా లోక్‌సభ ఎన్నికలు : అఖిలేష్

**లక్నో:** ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగం కోసం జరుగుతున్న 'జాతీయ ఉద్యమం' అని సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ అన్నారు. రిజర్వేషన్ల పరిరక్షణ ఉద్యమంలో చేరాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ఇది దేశ భవిష్యత్తును మార్చేస్తుందన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలు చారిత్రకమైనవని, రాజ్యాంగం, సోషలిస్టు విలువలను రక్షించేవన్నారు. ఈ మేరకు అఖిలేష్ శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. అధికారంలో ఉన్న వారిని చూసి సమాజ్‌వాదీలు ఎలాంటి భయానికి గానీ, ఒత్తిళ్లకు గానీ లొంగకూడదన్నారు. పూర్తి అంకిత భావంతో ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు పలకాలని ఎస్‌పి ఆఫీస్ బేరర్లకు అఖిలేష్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు జరిగిన విడతల కంటే ఈ నాల్గొవ విడతలో జరిగే ఎన్నికలకు అధిక సహకారం అందించాలన్నారు. ఇండియా కూటమి విజయం సోషలిస్ట్ సిద్ధాంతాల కోసం మీరు ఇప్పటివరకు చేసిన పోరాటాల విజయం అని (బిఆర్) అంబేద్కర్ జీ, (రామ్ మనోహర్) లోహియా జీ, జనేశ్వర్ మిశ్రాజీ, నేతాజీ (బిఆర్) వంటి ఇతర రాజ్యాంగ సమరయోధులకు ని జమైన నివాళి అని చెప్పారు. 'గత మూడు దశల్లో, ఇండియా కూటమిని గెలిపించే విధంగా ఓటు వేయడం, ఇతరులకు ఓటు వేయడం ద్వారా, మీరు ఒక పెద్ద విజయానికి పునాది వేశారు. అదే బలమైన పునాదిపై, ఇండాయ కూ టమి ప్రభుత్వ నిర్మాణం జరగబోతోంది. రాబోయే దశల్లో బలోపేతం అవుతుంది' ఆయన అన్నారు. 'సమాజ్‌వాదీ'లను ఉద్దేశించి, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎక్స్‌లో పోస్టు చేస్తూ దేశం, సమాజం అభ్యున్నతి కోసం, పెద్ద సంఖ్యలో వచ్చి తమ ఓట్లు వేయాలని, ఇతరులను కూడా ఓటు వేసేలా చేసేలా ప్రోత్సహించాలన్నారు. ఓటర్లను అణచివేయడానికి ప్రయత్నించే వ్యక్తులను అఖిలేష్ తీవ్రంగా హెచ్చరించారు. 'ఈ అణచివేత వ్యక్తుల పేర్లు, ఫొటోలను ఫిర్యాదుల కోసం నేరుగా ఎన్నికల కమిషన్‌కు పంపండి లేదా మీ చుట్టూ ఉన్న 'సమాజ్‌వాది' సైనికులను సంప్రదించండి' అని సూచించారు.

## కోతలు లేకుండా విద్యుత్ సరఫరా

* ఇంజినీర్లు, సిబ్బందికి అభినందనలు తెలిపిన టిఎస్‌పిఈ జెఎసి

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** ఈ వేసవిలో కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్న విద్యుత్ ఇంజినీర్లకు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నామని తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ వెల్లడించింది. ఈ మేరకు చైర్మన్ సాయిబాబా,కన్వీనర్ పి.రత్నాకర్ రావు, కో చైర్మన్ శ్రీధర్, కో కన్వీనర్ పి. బిసిరెడ్డి, నాయకులు సదానందం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలోని అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు అవసరమైన విద్యుత్తును సమకూర్చి నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత మన తెలంగాణ విద్యుత్ సంస్థలది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ,ట్రాన్స్‌కో , డిస్కమ్ యాజమాన్యాలు విద్యుత్ సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అన్ని స్థాయిల ఉద్యోగులకు తగిన సూచనలిస్తూ విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు రాకుండా చూస్తున్న తీరు హర్షణీయమన్నారు. ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని ప్రజలు మాధ్యమాల దృష్ఠికి తెస్తున్నామని, క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న కార్మికుల సంఖ్య ఉండవలసినదానికన్నా అతి తక్కువగా ఉండటం , రెట్టింపు పని భారాన్ని మోస్తూ , ఎండనక ,వాననకా, వారి శక్తికి మించి రేయింబవళ్లు పని చేస్తూ వినియోగదారులకు సేవలందిస్తున్న విషయాన్ని మరిచిపోవద్దన్నారు. అయితే ఈవిద్యుత్ అంతరాయాల కంప్లైంట్స్ కూడా సిటిజెన్ చార్టర్ లో పొందుపరచిన సమయం కంటే అత్యంత తక్కువ సమయంలోనే పూర్తిచేస్తున్నారన్నారు. ఇంత కష్టపడి పని చేస్తున్నప్పటికిని విద్యుత్ కోతల గురించి వస్తున్న అవాస్తవ వార్తలు, సాంకేతిక కారణాలవల్ల ఏర్పడే చిన్న చిన్న విద్యుత్ అంతరాయాలకు ఉద్యోగులను బాధ్యులను చేస్తూ చర్యలు తీసుకోవటం విద్యుత్ ఉద్యోగులను బాధించటమే కాకుండా వారి మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తుందన్నారు. అయినప్పటికీ విద్యుత్ ఉద్యోగులు ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందిచడంలో అనునిత్యం కష్టపడి పనిచేశారని తెలియచేస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు కోసం క్షేత్ర స్థాయిలో ఉద్యోగులు ఇంటింటి నమోదు కార్యక్రమం కోసం అదనంగా బాధ్యతలను నిర్వర్తించడం ద్వారా వారు పోషించిన పాత్ర మరువలేనిదన్నారు.

# యోగిని కూడా మోదీ వదిలిపెట్టరు

### ఆప్‌ను అణచివేసేందుకు ఏ ఒక్క అవకాశాన్ని కూడా వదల్లేదు: కేజ్రీవాల్


ఫోటో: ఎస్.ఎన్. సిన్హా, న్యూఢిల్లీ

**న్యూఢిల్లీ :** భారతీయ జనతా పార్టీ (బిజెపి) కేవలం ప్రతిపక్ష నేతలనే కాదు.. సొంత పార్టీ నేతలను కూడా జైల్లో పెడుతుందని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కుండబద్దలు కొట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ 'ఒకే దేశం, ఒకే నాయకుడు' మిషన్‌ని ప్రారంభించారని, త్వరలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ రాజకీయ జీవితాన్ని కూడా ముగించబోతున్నారని బాంబ్ పేల్చారు. మోదీ మరోసారి ప్రధాని అయితే.. యుపి సిఎంగా యోగిని తొలగించి, మరొకరిని రంగంలోకి దింపుతారని అన్నారు. మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి విడుదలయ్యాక నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'అద్వానీ, మురళీ జోషి, శివరాజ్ చౌహాన్, వసుంధరా రాజే, ఖట్టర్, రమణ్ సింగ్.. వీళ్లందరి రాజకీయ జీవితాలు ముగిశాయి. ఇప్పుడు తర్వాతి స్థానంలో యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోదీ మరోసారి గెలిస్తే.. రెండు నెలల్లోనే యుపి ముఖ్యమంత్రిని మార్చేస్తారు' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. మన భారతదేశం కొన్ని వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉందని.. ఎప్పుడైతే ఓ నియంత మొత్తం అధికారాన్ని తన అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించాడో, అతడిని ప్రజలు నిర్మూలించారని చెప్పారు. ఇప్పుడు కూడా ఓ నియంత (ప్రధాని మోదీ ఉద్దేశిస్తూ) పుట్టుకొచ్చాడని, అతను ప్రజాస్వామ్యాన్ని అంతం చేయాలని అనుకుంటున్నాడని, అందుకే ఓటేయొద్దని 140 కోట్ల భారతీయ ప్రజల్ని వేడుకోవడానికి ముందుకొచ్చానని ఆయన చెప్పుకొచ్చారు. కాగా, కేంద్రంలో ఇండియా కూటమి తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆప్ అధినేత ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో ఆప్ భాగమవుతుందని, అప్పుడు ఢిల్లీకి రాష్ట్ర హోదా వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను జైలు నుంచి విడుదలయ్యాక ఎన్నికల నిపుణులు, ప్రజలతో మాట్లాడానని వారు ఈ సారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాబోదని తనకు చెప్పారని అన్నారు. ఆప్‌ను అణిచివేసేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ఏ అవకాశాన్ని వదిలిపెట్టలేదని ఆరోపించారు. 'ఆప్ పార్టీకి హనుమంతుడి ఆశీస్సులు ఉన్నాయి. అందుకే అద్భుతం జరిగి (తనకు బెయిల్ రావడాన్ని ఉద్దేశిస్తూ) నేను మళ్లీ మీ మధ్యకు రాగలిగాను. ఆప్ చాలా చిన్న పార్టీ. కేవలం రెండు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉంది. అలాంటి మమ్మల్ని అణచివేసేందుకు ప్రధాని మోదీ ఏ ప్రయత్నాన్నీ వదల్లేదు. నలుగురు నాయకుల్ని జైలుకు పంపించారు. ఒక పార్టీ నుంచి నలుగురు అగ్ర నేతలు జైలుకెళ్తే దాని మనుగడ కొనసాగగలదా? ఆప్‌ను మట్టి కరిపించాలని ప్రధాని భావిస్తున్నారు. తమ పార్టీని సమూలంగా అణచివేయాలని మోదీ కోరుకున్నారు. ఆప్ ఒక్కటే దేశానికి అద్భుతమైన భవిష్యత్తును అందించగలదని ప్రధాని మోదీ కూడా నమ్ముతున్నారు. ఆప్ ఒక పార్టీ కాదు. సిద్ధాంతం. మీరెంత అణగదొక్కితే మేం అంత పైకి లేస్తాం' అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కోసం ప్రధాని మోదీ ఓట్లు అడుగుతున్నారు. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థి ఎవరని ప్రధాని మోదీ పదేపదే అడుగుతున్నారు. నేను బిజెపి ప్రధాని మంత్రి అభ్యర్థి ఎవరని అడుగుతున్నా. వచ్చే ఏడాది సెప్టెంబర్ 17 నాటికి ప్రధాని మోదీ 75 ఏళ్లు పూర్తవుతాయి. 75 ఏళ్ల వయసు దాటినవారు ఏ పదవిలో ఉండకూడదని బిజెపి ఓ రూల్ పెట్టుకుంది. ఆ నియమం ప్రకారమే బిజెపి అగ్రనేతలు ఎల్ కె అద్వానీ, మురళీ మనోహర్ జోషి, సుమిత్రా మహాజన్‌ను తప్పించారు. మరి అప్పుడు బిజెపి ప్రధాని అభ్యర్థి ఎవరు?' కేజ్రీవాల్ ప్రశ్నించారు.

**హనుమాన్ గుడిలో పూజలు**

అంతకుముందు తన సతీమణి సునీత, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్‌తో కలిసి హనుమాన్ ఆలయాన్ని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ దర్శించుకున్నారు. కాగా, ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో మధ్యంతర బెయిల్ రావడం వల్ల ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. మొత్తం 7లోక్ సభ స్థానాల్లో ఉన్న ఢిల్లీలో మే 25న పోలింగ్ జరగనుంది.

# రాగల మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు

### వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** రాష్ట్రంలో రాగల నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. శుక్రవారం ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మధ్యప్రదేశ్, దాని పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. శనివారం కర్ణాటక, కేరళ్ల మీదుగా మరత్వాడ నుంచి సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్లు, ఆదివారం రాత్రి 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం అధికారులు చెప్పారు. ఈ నెల 12న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందన్నారు. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశామన్నారు. కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామన్నారు. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్క ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపారు. 14న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని చెప్పారు. 14న ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, మహబూబ్ నగర్, జిల్లాలు, 15న నిజామాబాద్, జగిత్యాల, నల్లగొండ, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని వివరించారు.



## ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

### రూ.6.50 లక్షల గంజాయి స్వాధీనం-ఇద్దరి అరెస్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడుల్లో కారులో తరలిస్తున్న రూ.6.50 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. ముంబాయికి చెందిన చిరువ్యాపారి వినోద్ హైదరాబాద్‌కు చెందిన మహమ్మద్ సలీం అయూబ్ షేక్, వెంకట్ బల్లప్ప శివమోల్‌లను పరిచయం చేసుకున్నాడు. వీరి సహకారంతో ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి గంజాయిని కారులో తరలిస్తు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నాలుగు రోజుల క్రితం వినోద్ తన ఇద్దరు స్నేహితులు సలీం, వెంకట్ మరో వ్యక్తితో కలిసి జూమ్ అనే ఒక ప్రైవేట్ కంపెనీలో కారును అద్దెకు తీసుకుని ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఉన్న అటవీ ప్రాంతానికి తీసుకెళ్లారు. అక్కడ ఎవరికి అనుమానం రాకుండా కారు డోర్స్ విప్పి అందులో గంజాయి ప్యాకెట్లను పెట్టి ఎప్పటిలాగే పై నుంచి ఫైబర్ కవర్‌లను భిగించారు. తిరిగి వీరు కారు నెంబర్ టిఎస్ 12యు 0940లో గంజాయిని తీసుకుని హైదరాబాద్‌కు వస్తున్నారు. ఈ మేరకు విశ్వసనీయ సమాచారం రావడంతో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు ఘట్‌కేసర్ వద్ద కారును అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా రూ.6.50 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సలీం, వెంకట్‌లను అరెస్టు చేయగా మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. ఈ దాడిలో అదనపు ఎస్‌పి బి.భాస్కర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.నవీన్‌కుమార్, డిఎస్‌పి శ్రీనివాసరావు, ఇన్‌స్పెక్టర్ కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సృష్టికి మూలమైన తల్లి కూడా దైవమే: మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఈ విశ్వాన్ని సృష్టించిన శక్తిని దైవంగా భావిస్తే, మానవాళి సృష్టికి మూలమైన తల్లి కూడా దైవమేనని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని (మే12) పురస్కరించుకుని మంత్రి సురేఖ మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికంగా మార్చి 12న మాతృ దినోత్సవాన్ని జరుపుకుంటున్నప్పటికీ ప్రతి రోజు మాతృమూర్తుల దినోత్సవమేనని, కుటుంబాన్ని ముందుకు నడిపించడంలో తల్లి పాత్రకున్న విలువ అలాంటిదని అన్నారు. సృష్టిలో స్త్రీ పాత్ర వైవిధ్యభరితమైనదని, ఒక మహిళ తాను తల్లి అయ్యాక మరో జన్మ ఎత్తి ఈ ప్రపంచానికి కొత్తగా పరిచయమవుతుందని మంత్రి తెలిపారు. కుటుంబాన్ని తీర్చిదిద్దేందుకు ఎన్నో త్యాగాలు చేసే అమ్మ వంటి త్యాగశీలి, సహనశీలి, ప్రేమమూర్తి ఈ విశ్వంలో మరొకరు ఉండరని మంత్రి సురేఖ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాతృమూర్తుల ఆరోగ్య పరిరక్షణకు, వికాసానికి తెచ్చిన చట్టాలు, చేపట్టిన కార్యక్రమాలు వారి జీవితాల్లో గొప్ప మార్పును తెచ్చాయని అన్నారు. ఈ దిశగా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సి ఉందని అన్నారు.